నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 31 ఆగస్టు 2017 | హైదరాబాద్

సంపుటి 10 | సంచిక 300

| పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, భాద్రపద మాసం, శుక్ల, తిథి : దశమి పూర్తి, నక్షత్రం : మూల తె. 4.53, వర్జ్యం ఉ. 11.07 నుంచి 12.54 వరకు, తిరిగి తె.3.06 నుంచి 4.53 వరకు
రాహుకాలం: మ. 1.30 నుంచి 3.00 వరకు; దుర్ముహూర్తం: ఉ. 9.59 నుంచి 10.50 వరకు, తిరిగి మ.3.05 నుంచి 3.57 వరకు, సూర్యోదయం: ఉ. 6.06 గం; సూర్యాస్తమయం: సా. 6.27 గం.



కోలుకుంటున్న ముంబై


• తగ్గుముఖం పట్టిన వర్షాలు • ప్రారంభమైన విమాన సేవలు • కొన్ని ప్రాంతాల్లో మొదలైన ప్రజా రవాణా వ్యవస్థ • మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం • హెచ్చరించిన వాతావరణ శాఖ • ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన • వర్ష బీభత్సానికి ఐదుగురు మృతి • గల్లంతైన 12 మంది • అత్యవసరమైన పనులుంటే బయటకు రావాలన్న ఫడ్నవీస్

వివరాలు లోపలి పేజీల్లో

రేపు తిరుమలకు రాష్ట్రపతి రామ్‌నాథ్

• శుక్రవారం మధ్యాహ్నం తిరుమలకు చేరనున్న రామ్‌నాథ్ కోవింద్
• ఘన స్వాగతం పలకనున్న ఏపీ ప్రభుత్వం • ఏర్పాట్లు పూర్తి

తిరుమల, సూర్య ప్రధాన ప్రతినిధి : భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సెప్టెంబర్ 1న తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి శుక్రవారం మధ్యాహ్నం తిరుమల చేరుకుంటారు. శనివారం ఉదయం స్వామివారిని దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి తిరుమల పర్యటన నేపథ్యంలో టీటీడీ ఏర్పాట్లను ముమ్మరం చేసింది. అదేవిధంగా మిగతా 6లో



ప్రభుత్వ ఉద్యోగాల్లో ఓబీసీ కోటా



నోట్ల రద్దు తరువాత 99 శాతం కరెన్సీ వెనక్కి

• రూ. 15.28 లక్షల కోట్లు వెనక్కు వచ్చాయి
• బయటకు రానిది కేవలం 1.3 శాతం మాత్రమే
• నోట్ల రద్దు వెనుక అసలు ఆలోచన నల్లధనం నియంత్రణ, నగదు రహితానికి ప్రోత్సాహం
• కరెన్సీ నోట్ల ముద్రణా వ్యయం పెరిగింది
• వెల్లడించిన ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ



న్యూఢిల్లీ: పెద్ద నోట్ల రద్దు వివరాలపై ఇన్ని రోజులు నాన్చుతూ వస్తున్న రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆ నోట్ల లెక్క తేల్చింది. ఎన్ని నోట్లు తమ వద్ద డిపాజిట్ అయ్యాయో ప్రకటించింది. బుధవారం విడుదల చేసిన వార్షిక రిపోర్టులో 99 శాతం పెద్ద నోట్లు తమ వద్ద డిపాజిట్ అయినట్టు ఆర్బీఐ వెల్లడించింది. పెద్ద నోట్ల రద్దు ప్రకటన నుంచి ఇప్పటి వరకు రూ.15.28 లక్షల కోట్ల విలువైన పాత నోట్లు సెంట్రల్ బ్యాంకు వద్దకు వచ్చినట్టు పేర్కొంది. 2016 మార్చి వరకు చలామణిలో ఉన్న 632.6 కోట్ల వెయ్యి రూపాయిల నోట్లలో, ఇంకా 8.9 కోట్ల వెయ్యి రూపాయిల నోట్లు తమ వద్దకు రాలేదని వెల్లడించింది. అంటే కేవలం 1.3 శాతం వెయ్యి రూపాయిల నోట్ల మాత్రమే వెనక్కి రాలేదని తెలిపింది. తిరిగొచ్చిన పెద్ద నోట్లలో 7 లక్షల 62వేల నకిలీ నోట్లని చెప్పింది. పెద్ద నోట్ల రద్దు తర్వాత కొత్తగా మార్కెట్‌లోకి వచ్చిన రూ. 2000 నోట్లు, మొత్తం చలామణిలో ఉన్న బ్యాంకు నోట్ల విలువలో సగం శాతం ఉన్నట్టు ఆర్బీఐ రిపోర్టు బహిర్గతం చేసింది. అంతేకాక 2016-17లో కొత్త కరెన్సీ నోట్ల ప్రింటింగ్‌కు సెంట్రల్ బ్యాంకు రూ.7,965 కోట్లను వెచ్చించినట్టు కూడా వెల్లడించింది. అయితే మార్చి ముగింపు వరకు ఏడాది ఏడాదికి మొత్తంగా చలామణిలో ఉన్న కరెన్సీ వాడకం 20.2 శాతానికి తగ్గిపోయినట్టు ఆర్బీఐ తెలిపింది. తక్కువ విలువ కలిగిన బ్యాంకు నోట్లను ఎక్కువగా మార్కెట్‌లోకి తెస్తుండటంతో, బ్యాంకు నోట్ల వాల్యూమ్ మాత్రం 11.1 శాతం పెరిగినట్టు సెంట్రల్ బ్యాంకు తెలిపింది. ఈ ఏడాది వ్యాప్తంగా నాణేలకు ఏర్పడిన డిమాండ్‌లో స్థిరమైన పెరుగుదల కనిపించినట్టు ఆర్బీఐ తన రిపోర్టులో చెప్పింది. నాణేల మొత్తం మిగతా 6లో



రక్షణ రంగానికి పెద్ద పీట

• భారత సైన్యానికి మరింత వెన్నుదన్ను • బడుగుల ఉన్నతికి కృషి
• షెకాత్కార్ కమిటీ సూచనలను అమల్లోకి తేనున్న కేంద్రం
• క్యాబినెట్ కమిటీ నిర్ణయాలు వెల్లడించిన ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ

న్యూఢిల్లీ : ప్రభుత్వం సైనిక ఆధునికీకరణకు అత్యంత వేగంగా చర్యలు తీసుకుంటోంది. షెకాత్కార్ కమిటీ చేసిన పలు సూచనలను అమలులోకి తెచ్చేందుకు శరవేగంగా ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో భాగంగా రక్షణ శాఖ మంత్రి జైట్లీ ఆర్మీ ఉన్నతాధికారులతో సమావేశమై ముందు తీసుకోవాల్సిన చర్యలను నిర్ణయించారు. ఈ మేరకు వీటికి ఆమోదం తెలిపినట్లు రక్షణ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. తొలి విడతలో భాగంగా సైన్యంలో ఖాళీగా ఉన్న 57 వేల ఆఫీసర్ స్థాయి నుంచి కింది స్థాయి వరకు పోస్టుల్లో వివిధ విభాగాల్లోని మిగతా 6లో

ఆస్ట్రేలియాకు బంగ్లా షాక్

• తొలి టెస్టులో 20 పరుగుల తేడాతో విజయం • రెండు ఇన్నింగ్స్‌లో కలిపి 10 వికెట్లు తీసిన షకీబ్ అల్ హసన్

12లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

పక్కాగా భూ లెక్క

• ఏ రైతుకు కూడా హానీ జరగరాదు • పకడ్బందీగా లెక్క తేల్చాలి • ఇకపై సులభంగా, సరళంగా, పారదర్శకంగా లెక్కలు • తుది జాబితాపై రైతుల సంతకాలుండాలి • 1193 బృందాలు ఏర్పాటు • ఒక్కొక్క బృందానికి 9 గ్రామాలు కేటాయింపు • త్వరలో ఆర్డీవో, తాహశీల్దార్లతో సమావేశం • అధికారులకు సీఎం ఆదేశం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఏ రైతుకు కూడా ఎలాంటి హాని జరుగకుండా పూర్తి పారదర్శకంగా భూ రికార్డుల ప్రక్షాళనం జరగాలని, లెక్కలన్ని సవరించిన తరువాత రైతుల భూముల వివరాలకు సంబంధించిన తుది జాబితాపై గ్రామంలోని రైతులందరి సంతకాలు తీసుకొని బహిర్గతం చేయాలనీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అధికారులను ఆదేశించారు. భూమి రికార్డుల సమగ్ర ప్రక్షాళన ఆసాంతం సులభంగా, సరళంగా, పారదర్శకంగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో జరగాలనీ, ప్రక్షాళనలో భాగంగా తొలుత ఏ విధమైన చిక్కులు, సమస్యలు లేని సుమారు 95 శాతానికి సంబంధించి వివరాలు ఖరారు చేయాలనీ ముఖ్యమంత్రి అన్నారు. భూరికార్డుల సరళీకరణ, ప్రక్షాళనకు సంబంధించి సీఎం రెవిన్యూ అధికారులతో బుధవారం ఉదయం ప్రగతి భవన్ లో ఉన్నత స్థాయి సమీక్షించారు. ఈ సమీక్షలో డిప్యూటి సిఎం మహమూద్ అలీ, ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కెటి.రామారావు, మేయర్ బొంతు రామ్మోహన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్, విప్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, పోలీస్ గృహనిర్మాణ సంస్థ చైర్మన్ మిగతా 6లో

ఆధార్ అనుసంధానం గడువు డిసెంబర్ 31



న్యూఢిల్లీ: సంక్షేమ పథకాల లబ్ధిని పొందాలంటే ఆధార్ అనుసంధానం తప్పనిసరని, అయితే, ప్రజల సౌకర్యార్థం అనుసంధానానికి గడువును సెప్టెంబర్ 30 నుంచి డిసెంబర్ 31కి పొడిగిస్తున్నామని మోదీ సర్కారు నేడు సుప్రీంకోర్టుకు వెల్లడించింది. అంతకు ముందు ఆధార్ అనుసంధానంపై దాఖలైన పిటిషన్లను విచారణకు స్వీకరించిన చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ అమితవ రాయ్, జస్టిస్ ఏఎం ఖాన్ విల్కర్ లతో కూడిన ధర్మాసనం ముందు కేంద్రం తన వాదన వినిపిస్తూ, సంక్షేమానికి కేటాయిస్తున్న నిధులు పక్కదారి పట్టకుండా చూడటమే తమ ఉద్దేశమని స్పష్టం చేసింది. అనుసంధానం గడువును మూడు నెలలు పొడిగిస్తున్నట్టు చెప్పడంతో, ఈ కేసును అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదని భావించిన ధర్మాసనం, అన్ని పిటిషన్లపైనా నవంబర్ తొలి వారంలో విచారణ ప్రారంభిస్తామని చెబుతూ, కేసును వాయిదా వేసింది. పిటిషన్ల తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్ వాదనలు వినిపించారు.



12లో

బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధును సన్మానిస్తున్న కేసీఆర్



ఏం సాధించారని కేసీఆర్‌కు అవార్డు?

• మూడున్నరేళ్లలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నందుకా? • కేసీఆర్ పాలన అస్తవ్యస్తం
• కేవలం ఆయన కుటుంబ సభ్యులే లబ్ధి పొందుతున్నారు • ప్రాజెక్టులన్నీ అవినీతి మయం
• ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉంది • టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్

వివరాలు 6లో

అంతే ఇంతే!



ఆ మమకారంతోనే సార్ మన పార్టీకి ఇలా పేరు పెట్టుకున్నాం

ఉత్తర ప్రగల్భాలా? నిజంగా వస్తున్నారా?



• మంత్రులు, ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేనా? • లేకపోతే మైండ్‌గేమ్ ఆడుతున్నారా?? • సీఎం కేసీఆర్ మైండ్‌గేమ్ ఆడుతున్నారంటున్న కాంగ్రెస్‌నేతలు • తిప్పికొట్టే ప్రయత్నాన్ని భట్టి చేస్తున్నారా? • ఫిరాయింపు ఎమ్మెల్యేలకు అధికారపార్టీలో ప్రాధాన్యత కరవు • సొంత గూటి వైపు చూస్తున్న పలువురు శాసనసభ్యులు ?

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తొమ్మిది మంత్రులు, పలువురు అధికార టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌పార్టీలో చేరనున్నారా? అంటే అవుననే టీ-పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లుభట్టివిక్రమార్క అంటున్నారు. అయితే వారి పేర్లను వెల్లడించేందుకు ఆయన నిరాకరించారు. అధికారపార్టీ ఎమ్మెల్యేలు, మంత్రుల పేర్లు చెబితే, టీఆర్ఎస్ నాయకత్వం అప్రమత్తమవుతుందని భట్టివిక్రమార్క అన్నారు. అయితే విక్రమార్క చెప్పినట్లుగా నిజంగానే మంత్రులు, అధికారపార్టీ శాసనసభ్యులు కాంగ్రెస్‌లో చేరనున్నారా?, లేకపోతే అధికారపార్టీ మైండ్‌గేమ్‌ను తిప్పికొట్టేందుకు ప్రధానప్రతిపక్ష నేతలాడుతున్న మైండ్‌గేమా? అన్న చర్చ మిగతా 6లో

ఆగని బిఆర్‌డి మృత్యుఘోష 2 రోజుల్లో 42 మంది మృతి

• నెల రోజుల్లో 200 దాటిన చిన్నారుల మరణాలు • రెండు వారాల క్రితం ఆక్సిజన్ అందక 72 మంది మృతి • తీవ్రంగా పరిగణిస్తున్న యోగి సర్కారు • కన్నవారికి తీరని శోకం మిగులుస్తున్న బీఆర్‌డీ మెడికల్ కాలేజ్ • చివరి దశలోనే చేరుస్తున్నారంటున్న వైద్యులు



గోరఖ్‌పూర్ : వారం రోజుల వ్యవధిలో ఆక్సిజన్ సరఫరా లోపంతో 72 మంది చిన్నారులు మరణించిన ఉత్తర ప్రదేశ్ గోరఖ్‌పూర్‌లోని బీఆర్డీ ఆసుపత్రి మరోసారి వార్తల్లో నిలిచింది. ఆసుపత్రిలో చిన్నారుల మరణాలకు అడుకట్ట పడకపోగా, గడచిన 48 గంటల వ్యవధిలో 42 మంది కన్నుమూసి కన్నవారికి తీరని శోకాన్ని మిగిల్చారు. ఆసుపత్రిలో ప్రతి గంటకూ ఓ చిన్నారి మృత్యు వాత పడుతూ ఉండడంతో అధికారులు రంగంలోకి దిగి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. మెదడువాపు వ్యాధి కారణంగా ఏడుగురు చిన్నారులు మరణించారని స్పష్టం చేసిన వైద్యులు ఇతర వ్యాధుల వల్ల మిగతా మరణాలు సంభవించాయని, ఈ దఫా ఆక్సిజన్ లోపాలు లేవని బీఆర్డీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ పీకే సింగ్ తెలిపారు. ఆసుపత్రిలో 350 మంది చిన్నారులు వివిధ రుగ్మతలతో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ప్రాణాలను కాపాడేందుకు తమ శాయశక్తులా ప్రయత్నిస్తున్నామన్నారు. చివరి

పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు

- ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం
- నేడు మల్కాజిగిరి పార్లమెంట్ అభివృద్ధిపై సమీక్ష
- జీహెచ్ఎంసీ అభివృద్ధిపై మంత్రి కేటీఆర్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: జీహెచ్ఎంసి పరిధిలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పైన మంత్రి కెటి రామారావు ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం జీహెచ్ఎంసీ పరిధిలోకి వచ్చే పార్లమెంట్ స్థానాలు వారీగా సమీక్ష నిర్వ హించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా మొదట మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాల అమలును గురువారంనాడు బేగంపేటలోని మెట్రో రైల్ భవనంలో మధ్యాహ్నం రెండు గంటలకు సమీక్షిస్తారు. బుధవారంనాడు పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావు ని కలిసిన మల్కాజిగిరి ఎంపీ మల్లారెడ్డి, పార్లమెంటు సభ్యులతో, నియోజకవర్గాల వారీగా అభివృద్ధి కార్యక్రమాల అమలు, చేపట్టాల్సిన నూతన పనులు విషయంలో ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని కోరారు. ఈ సమీక్ష సమావేశానికి నగర పరిధిలోని రాజ్యసభ సభ్యులతో పాటు స్థానిక లోకసభ సభ్యులు, శాసనసభ, శాసన మండలి సభ్యులు సంబంధిత అధికారులు పాల్గొంటారు. ఇదేవిధంగా త్వరలోనే సికింద్రాబాద్, చేవేళ్ల, హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలను మంత్రి నిర్వహించనున్నారు.

ఎగ్జిబిషన్ సొసైటీ లీజు రద్దు దుర్మార్గం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ లీజు రద్దు దుర్మార్గమని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు అన్నారు. లీజు రద్దుతో నిర్వాహకులు, విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ లీజును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు తమ విలువైన విద్యా సంవత్సరాన్ని నష్టపోయే ప్రమాదముందన్నారు. కేసీఆర్ తెలంగాణ ప్రజలపై కాకుండా ఆంధ్రావారిపై ప్రేమ కురిపిస్తున్నారని విమర్శించారు.

దిక్కుమాలిన మైండ్ గేమ్ ఆపండి

- ఇలా అయితే 2019 లో ప్రతిపక్ష హొదా కూడా దక్కదు
- కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన మంత్రి హరీశ్
- తరువాత మళ్లీ సర్వే జరగలేదని, రికార్డులన్నీ ప్రక్షాళన



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: భూ రికార్డులను సరిచేస్తామంటే కాంగ్రెస్ నాయకులు ఎందుకు విమర్శిస్తున్నారో అర్థం కావడం లేదని నీటిపారుదలశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. బుధవారంనాడు మంత్రి ఓ పత్రికాప్రకటన జారీ చేశారు. కాంగ్రెస్‌పార్టీపై నిప్పులు చెరిగారు. నిజాం కాలంలో భూ సర్వే జరిగింది. తర్వాత మళ్లీ సర్వే జరగలేదని, రికార్డులన్నీ ప్రక్షాళన చేయలేదన్నారు. ప్రస్తుతం రికార్డులన్నీ గందరగోళంగా ఉన్నాయని, దీంతో అస్తవ్యస్థంగా రికార్డులు ఉండడం వివాదాలకు, ఘర్షణకు, అవినీతికి, అక్రమాలకు కారణమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే గ్రామ సభలు పెట్టి, రైతుల భాగస్వామ్యంతో ప్రభుత్వం రికార్డులు సరిచేయాలనుకుంటుంటే కాంగ్రెస్‌పార్టీ నేతలు మైండ్ గేమ్ ఆడుతున్నారని ఆరోపించారు. భూ వివాదాలకు శాశ్వతంగా చరమగీతం పాడాలని, రైతులకు భూమి హక్కులపై స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వం కోరుకుంటున్నదని, దీనికి కాంగ్రెస్ నాయకులు ఎందుకు అభ్యంతరం చెబుతున్నారు? రికార్డులు అస్తవ్యస్తంగా ఉంటే భూ కబ్జాలకు, అవినీతికి ఆస్కారం ఏర్పడుతుంది. అలాంటి అవకాశం పోతుందని కాంగ్రెస్ నాయకులు బాధ పడుతున్నారా? వారు చేసిన భూ దందాలు బయటకు వస్తాయని జంకుతున్నారా? బినామీ భూములు కోల్పోతామని వణుకుతున్నారా? కోర్టుకెళ్లి మరీ భూ రికార్డుల ప్రక్షాళనను అడ్డుకుంటామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించడం వారి నైరాశ్యానికి నిదర్శనమని మంత్రి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతీ పనిని కోర్టుకు పోయి అడ్డుకుంటున్నదని మేము చెప్పిన మాటలు అక్షర సత్యాలని మరోసారి రుజువైందన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తలకు ప్రభుత్వ ఖజానా నుంచి జీతాలిప్పించి ఆదర్శ రైతు వ్యవస్థను తెచ్చిందని, కానీ మేము స్వచ్ఛందంగా రైతు సంఘాలను, రైతు సమన్వయ సమితిలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. రాజకీయాలతో సంబంధం లేకుండా ఈ సంఘాల ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. రైతులకు మేలు జరుగుతుంటే కాంగ్రెస్ నాయకులకు ఇంత కండ్ల మంట ఎందుకని నిలదీశారు. కోర్టుకు పోయి భూ రికార్డుల ప్రక్షాళనను అడ్డుకుంటామని ప్రకటించడం వారి దిగజారుడుకు, ప్రగతి నిరోధక వైఖరికి నిదర్శనమని ఎండగట్టారు. రైతుకు కావాల్సినంత కరెంటు ఇస్తే ఓర్వరు.. రైతుకు రుణమాఫీ చేస్తే భరించలేరు. ఎకరానికి 8 వేల పెట్టుబడి ఇస్తామంటే వంకలు పెడతరు... ప్రాజెక్టులు కడుదామంటే అడ్డుకోవాలని చూస్తారు. చెరువులు పునరుద్ధరిస్తే గుండెలు బాదుకుంటరు. ఇదెక్కడి అన్యాయంమని కాంగ్రెస్‌నేతలపై కన్నెర్రచేశారు. కాంగ్రెస్‌పార్టీ నేతలకు ఇంత విపరీత ధోరణి ఎందుకు? అసలు రైతుకు ఏం చేసినా మీకు నచ్చదా? రైతు బాగుపడితే భరించలేరా? రైతులు టిఆర్ఎస్ ప్రభుత్వం వైపు ఉంటే మీకు రాజకీయంగా ఇబ్బంది అనే ఏకైక కారణంతో రైతుకు నష్టం చేసే పని చేస్తరా? మీ రాజకీయ స్వార్థం కోసం రైతులను బలిచేస్తారా? ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు తమ పద్ధతి మార్చుకోవాలని హితవుపలికారు. లేకుంటే రైతులే మీకు బుద్ధి చెబుతారని, మీ హయాంలో వ్యవసాయాభివృద్ధి కోసం, రైతుల సంక్షేమం కోసం పని చేయలేదన్నారు. మీలాగానే ఈ ప్రభుత్వం కూడ ఉండాలని కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఇటీఆర్ఎస్ ప్రభుత్వం మీలా రైతులకు ఏమీ చేయకుండ ఉండదని, ఉద్యమ స్ఫూర్తి ఉన్న ప్రభుత్వమన్నారు. తెలంగాణ రైతుల బాధలు తెలిసిన ప్రభుత్వం. రైతులను అప్పుల ఊబిలోంచి బయట పడేయాలని, వ్యవసాయాన్ని లాభసాటి చేయాలని కంకణం కట్టుకుని పనిచేస్తున్న ప్రభుత్వం మాదని మంత్రి హరీశ్ తెలిపారు. మీ పిచ్చి చేష్టలతో, కుట్రలతో రైతులకు మేలు చేసే మా చిత్తశుద్ధిని, ఏకాగ్రతను భగ్నం చేయలేరని కాంగ్రెస్‌నేతలను హెచ్చరించారు.

కాంగ్రెస్ పార్టీలో రిటైర్మెంట్లే తప్ప రిక్రూట్‌మెంట్లు ఉండవని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌పార్టీలో రిజైన్లే తప్ప జాయినింగులుండవని ఎగతాలిచేశారు.

ప్రతిపక్షహోదా కోల్పోయిన కాంగ్రెస్

జాతీయ స్థాయిలో ప్రధాన ప్రతిపక్ష హోదా కోల్పోయింది. 2019లో తెలంగాణలో కూడా ప్రతిపక్ష హోదా కోల్పోక తప్పదని మంత్రి జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రగతి పథంలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్టు కేసులు వేసి అడ్డుకుంటున్నా సరే, శరవేగంగా అభివృద్ధి ముందుకు పోతున్నదని, దీంతో కాంగ్రెస్ నాయకులకు భవిష్యత్ భయం పట్టుకున్నదని మంత్రి హరీశ్ పేర్కొన్నారు. మళ్లీ అధికారంలోకి రాలేమోననే బెంగ కాంగ్రెస్‌నేతలకు పట్టుకున్నదన్నారు. అధికారంలోకి రాకుంటే బతకడం ఎలా అనే మానసిక వ్యథ వారిని అబద్ధాలు చెప్పి పబ్బం గడుపుకునేలా ప్రేరేపిస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు వారు భ్రమల్లో బతుకుతూ, ప్రజలను భ్రమ పెట్టాలనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ మూడేళ్లలో అనేక ఎన్నికలు జరిగాయి. వరంగల్, మెదక్ పార్లమెంటుకు, పాలేరు, నారాయణఖేడ్ అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఘోరంగా ఓడించి, టిఆర్ఎస్ ను ప్రజలు బలపరిచారు. హైదరాబాద్, వరంగల్ కార్పొరేషన్ ఎన్నికలతో పాటు అనేక మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ నే గెలిపించారు. ఈ ఫలితాలు ప్రజాభిప్రాయానికి కొలబద్ధలు కావా? రాబోయే కాలంలో కూడా ప్రజాభిప్రాయం ఇదే విధంగా ఉంటుందని పేర్కొన్నారు. .

పొద్దున లేస్తే మీ వెంట ఎవరు ఉన్నారో, ఎవరు పోయారో అని వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన దుస్థితిలో నేతలున్నారని విమర్శించారు. ఎన్నికల నాటికి ఎందరుంటారో, ఎందరు పోతారో మీకు తెలియదని, ఇప్పుడున్న పది మందైనా చివరి వరకు ఉంటారో లేదో చూసుకోండి. మీ దిక్కు మాలిన మైండ్ గేమ్ లు చాలించండని హరీశ్‌రావు పేర్కొన్నారు.

వై.ఎస్.జగన్ గొప్ప వ్యక్తి ఆయన గురించి తెలుసుకోండి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: వైసీపీ అధినేత జగన్ గురించి ప్రజల్లో ఉన్న వ్యతిరేక అభిప్రాయాలు తప్పని, ఆ అభిప్రాయాలను ప్రజల్లో చొప్పించింది టీడీపీ అధినేత చంద్రబాబుకు సంబంధించిన ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలేనని ఎమ్మెల్యే రోజా అన్నారు. ఈ నేపథ్యంలో తన ఫేస్ బుక్ ఖాతా ద్వారా ఓ పోస్ట్ చేశారు. జగన్‌ని ఓ దుర్మార్గుడిగా, అవినీతిపరుడిగా ఆ వార్తా ఛానెల్స్ చూపించాయని, కళ్లకు ఏది కనిపించిందో, చెవులకు ఏది వినిపించిందో ప్రజలు అదే నమ్మారని అన్నారు. జగన్‌పై సానుకూల దృక్పథం కలిగేలా ఆయా వార్తా ఛానెల్స్ చూపించని కొన్ని విషయాలను మాత్రం తాను చెప్పదలచుకున్నానని రోజా అన్నారు. తన ఫేస్ బుక్ ఫాలోవర్లలో వేలాది మంది రాజకీయాలకు సంబంధంలేని వారు ఉన్నారని, వారి కోసం జగన్ గురించి కొన్ని విషయాలను విన్నవించుకుంటున్నానని అన్నారు. రోజా ప్రస్తావించిన విషయాల్లో కొన్ని ఇలా ఉన్నాయి. “జగన్ ఒక విషయాన్ని విశ్లేషించి నిర్ణయానికి వచ్చాక, ప్రాణం పోతుంది అనుకున్నా మడమ తిప్పడు, వైఎస్సార్‌ని అభిమానించే వారి కోసం సోనియాని ఎదిరించి జైలు శిక్ష అనుభవించాడు, కొన్ని నియోజకవర్గాల్లో ఓడిపోతామని తెలిసినా మాట తప్పకూడదు అనే నియమంతో అభ్యర్థులను మార్చలేదు, భారతదేశంలోనే ముందస్తు పన్ను చెల్లించిన ఏకైక వ్యక్తి జగన్.” అంటూ ఆయనకు సంబంధించిన పలు సానుకూల అంశాలను రోజా ప్రస్తావించారు

కేసీఆర్ పరిపాలన తుగ్లక్ పాలనను తలపిస్తోంది : నల్లు ఇంద్రసేనారెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కేసీఆర్ ప్రభుత్వ పరిపాలన తుగ్లక్ పాలనను తలపిస్తుందని, ప్రతి మండలానికి రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేస్తామని, తహశీల్దార్లకే బాధ్యతలు అప్పగిస్తామని సీఎం మాట్లాడటం ప్రజలను మోసం చేయడానికే నని బీజేపీ సీనియర్ నేత నల్లు ఇంద్రసేనా రెడ్డి విమర్శించారు. బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇష్టానుసారంగా 31 జిల్లాలను ఏర్పాటు చేసి, సరైన మౌళిక వసతులు కల్పించకుండా, అధికారులను నియమించకుండా పరిపాలనను అస్తవ్యస్తం చేశారని అన్నారు. నేటికీ 21 జిల్లాలలో జిల్లా రిజిస్ట్రార్‌లు లేరని, ఆదాయం వచ్చే రెవిన్యూ వ్యవస్థ పట్ల ఇలాంటి నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుంటే.. మిగతా శాఖల పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని అన్నారు. ప్రజలను మాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సాధాబైనామాల పేరుతో దరఖాస్తులను స్వీకరించి, వాటిని పరిశీలించకుండా అటకెక్కించారని, భూ సమగ్ర సర్వే చేస్తామని చేయలేదని ఆయన ఈ సందర్భంగా వివ రించారు. అలాగే జీవో నెం.39 ద్వారా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర సచివాలయానికి గత 600 రోజులుగా రాకుండా ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ఇన్ని రోజులుగా సచివాలయం ముఖం చూపెట్టని ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ దేశంలోనే మొదటి వ్యక్తిగా గిన్నీస్‌బుక్ రికార్డులోకి ఎక్కుతారని ఇంద్రసేనా రెడ్డి చెప్పారు.

పవన్ జంగ్ ఎవరిపై?

- ఒంటరి బాటేనా లేక జై కొట్టే రాజకీయాలేనా?
- నంద్యాల ఉప ఎన్నికలకు దూరం 2019 వరకు అదే పంథా అని వెల్లడి
- మరీ వచ్చే సాధారణ ఎన్నికల్లో ఆయన పయనం ఎటు?
- పవన్ వ్యాఖ్యలపై రాజకీయ వర్గాల్లో చర్చ
- టీడీపీని తప్పుపట్టని రీతిలో వ్యాఖ్యలు
- నంద్యాల ఎన్నికల సందర్భంగా పవన్ మద్దతు మాకేనని వెల్లడించిన మంత్రి అఖిల ప్రియ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: పార్టీ సంస్థాగత బలోపేతంపై దృష్టిపెడుతున్నామని నేరుగా తమ పార్టీ వచ్చే 2019 సాధారణ ఎన్నికల్లోనే పోటీకి దిగుతుందని జనసేన పార్టీ వెల్లడించింది. అంతవరకు ఏ ఉప ఎన్నిక వచ్చినా ఏ ఎన్నికలు వచ్చినా వాటికి దూరంగా ఉంటామని తెలిపింది. గత నంద్యాల ఉప ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతు ఇవ్వకుండా తటస్థంగా ఉండటం తోపాటు పవన్ మద్దతు మాకు ఉందని ఏ పార్టీ అయిన ప్రకటించుకొంటే నమ్మవద్దు అని కూడా జనసేన పార్టీ వెల్లడించింది. కానీ అంతకంటే ముందే పవన్ ఎవరికి మద్దతు పలుకుతారు అన్న చర్చ సాగి నప్పుడు మాత్రం మంత్రి భూమా అఖిల ప్రియా జనసేనాని మద్దతు మాకేనని వెల్లడించారు. పవన్‌తో మా కుటుంబానికి సన్నిహిత సంబంధాలు న్నాయని తెలిపారు. కానీ ఆ తరువాత ఈ ఉప ఎన్నికల్లో తాము తటస్థ వైఖరిని అవలంభిస్తామని చెప్పిన జనసేన పార్టీ నేరుగా మంత్రి అఖిల ప్రియ వ్యాఖ్యలను ఖండించలేదు. దీంతో జనసేనాని వచ్చే ఎన్నికల్లోనైనా ఒంటరి పోరాటం చేస్తారా లేక ఏదో ఒక పార్టీతో జతకడతారా...? జతకడితే ఆ పార్టీ ఏది అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.

వచ్చే సాధారణ ఎన్నికల్లో జనసేనాని జంగ్ ఎవరితో...? ఆయన పోరు ఎవరిపై అన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. అదే సందర్భంలో గత కొద్ది కాలంగా ట్విట్‌ల ద్వారా బహిరంగ సభల ద్వారా గర్జించిన జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఉద్దానం కిడ్నీ బాధితుల తరపున ఆందోళనకు ఆ తరువాత ఈ బాధితుల కోసం ఏపీ సర్కార్ చేపట్టిన చర్యల పట్ల సంతోషం వ్యక్తంచేశారు. ఓ సందర్భంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జనసేన పోటీచేస్తుందని ప్రకటిస్తూనే ప్రభుత్వ పథకాలు ఇంకా జనంకు సరైన రీతిలో చేరడంలేదని వ్యాఖ్యానించారు. తద్వారా టిడిపి సర్కార్ మంచి పథకాలు అమలుచేస్తోందని అది పూర్తిస్థాయిలో ప్రజలకు చేరడంలేదన్నట్లుగా పవన్ వ్యాఖ్యానించారు. దీంతో వచ్చే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ జంగ్(యుద్ధం) ఎవరితో అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యలపై పవన్ కళ్యాణ్ ఆందోళనబాట పట్టగానే ఈ కిడ్నీ బాధితుల సమస్యలపై తక్షణం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికార్లను ఆదేశించిన విషయం తెలిసిందే. ఆ తరువాత ట్విట్‌లో స్పందించిన పవన్ కళ్యాణ్ ఏపీ సర్కార్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని చెప్పారు. కిడ్నీ బాధితుల సమస్యను అన్ని పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలని కోరారు. అదే సందర్భంలో జనసేన పార్టీ సాధించిన తొలి విజయంగా పేర్కొంటూనే ఈ సమస్య విషయంలో మంత్రి అచ్చెంన్నాయుడి కంటే సీఎంకు ఎక్కువ అవగాహన ఉందని చెప్పారు. కిడ్నీ బాధితుల విషయంలో ఏపి సర్కార్ నిర్ణయాన్ని ప్రశంసిస్తూ పవన్ నాడు ట్విట్‌లో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా చర్చకు దారితీశాయి. వచ్చే సాధారణ ఎన్నికల్లో పోటీచేస్తానని జనసేనాధిపతి ఇప్పటికే వెల్లడించిన విషయయం తెలిసిందే. అయితే తాను ఏ పార్టీతో పొత్తుపెట్టుకొని పోటీకి దిగేది మాత్రం స్పష్టంచేయలేదు. అదే సందర్భంలో ఒంటరిగానే ఎన్నికలకు వెళ్తానని స్పష్టంగా ప్రకటించలేదు. నాటి పరిస్థితులను బట్టి పొత్తులుంటాయన్న సంకేతాలు జనసేనాని గతంలో నిర్వహించిన ఓ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గత సాధారణ ఎన్నికల్లో టిడిపి, బిజెపికి మద్దతు ఇచ్చిన పవన్ కళ్యాణ్ ఇటీవల కాలంలో కేంద్రంలోని మోడీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. తద్వారా బిజెపికి తాను దూరమన్నట్లుగా సంకేతాలిచ్చారు. అదే రకమైన సంకేతాలు బిజెపి నేతలు ఇచ్చారు. పవన్ కళ్యాన్‌కు రాజకీయ అవగాహన లేదని విమర్శలు చేస్తూ ఆయనకు దూరమైనట్లేనని బిజెపి నేతలు కూడా తమ విమర్శల ద్వారా స్పష్టంచేశారు. కానీ టిడిపి సర్కార్‌పై మాత్రం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చేసినా అవి సూచనలు, డిమాండ్ల తరహాలో ఉంటున్నాయో గానీ ఎక్కడా విమర్శరూపంలో రావడంలేదన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. గత కొద్దికాలం కిందట ఉద్దానం ఘటనపై ఏపీ సర్కార్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ పవన్ కళ్యాణ్ ట్విట్ చేయడంతో జనసేన రాజకీయ పయనంపై ఇప్పుడిప్పుడే స్పష్టత వస్తోందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

టిడిపికి జై కొడతారా...?

ఎన్నికల్లో విజయం కోసం ప్రజలను ఆకట్టుకోవడంతోపాటు పొత్తు వ్యూహాలు ముఖ్యమేనని రాజకీయ వర్గాల మాట. ఎందుకంటే మనదేశంలోని ప్రతి ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాలలో ఏ ప్రభుత్వాలు వచ్చినా కేవలం 35శాతం నుంచి 40శాతం ఓట్లతోనే అధికారంలోకి వస్తుంటాయి. అందుకే ఎన్నికల్లో గెలవడానికి ప్రజాద్దరణ ఉన్న పార్టీలు కొన్ని సందర్భాలలో పొత్తుపెట్టుకొని బరిలోకి దిగుతుంటాయి. కేంద్ర, రాష్ట్ర ఎన్నికలు మరో రెండున్నరేళ్లలో ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలోని టిడిపి సర్కార్ కూడా విజయం కోసం వ్యూహాలను గత ఆరు నెలల కాలం నుంచే మొదలెట్టినట్లు సమాచారం. వచ్చే సాధారణ ఎన్నికలలో బిజెపితో పొత్తు ఎంతవరకు కలిసొస్తుందన్న యోచనలో ఉన్న టీడీపీ నాయకత్వం ఇక వచ్చే సాధారణ ఎన్నికలలోనూ కమల దళంతోనే ముందుకు వెళ్లాలని నిర్ణయించింది.

ఇదిలావుంటే జనసేనపార్టీ తెరపైకి రావడం ఇతర పార్టీల కంటే టిడిపికే ప్రస్తుత తరుణంలో ఎంతో అవసరమని రాజకీయ వర్గాల విశ్లేషణ. ఈ క్రమంలోనే టిడిపి అంతర్గత ప్రోత్సహంవల్లే జనసేనపార్టీ తెరపైకి వచ్చిందని పేర్కొంటున్న ప్రతిపక్ష నేతలు ఉన్నారు. అందుకే పవన్ కళ్యాణ్ కేంద్రంపై ఘాటైనా విమర్శలు చేస్తున్నా టిడిపి సర్కార్‌పై పోరుకు దిగుతున్నా కేవలం సూచనలు, తమ డిమాండ్లను పరిష్కరించండి అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే సాధారణ ఎన్నికల్లో టిడిపికి జై కొట్టి ఆ పార్టీకి ఎన్నికల్లో సహకరిస్తారా...ఒకవేళ జనసేన పార్టీ ఎన్నికల బరిలో దిగినా తెలుగుదేశంతో సీట్ల సర్దుబాటు చేసుకొంటుందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. పవన్ కళ్యాణ్ రాజకీయాలలో ఒంటరి బాట పట్టే అవకాశాలుంటే టిడిపి సర్కార్‌పైనా ఆయన దూకుడు పెంచేవారని, టిడిపి సర్కార్ నిర్ణయాలను ఆహ్వానిస్తూ ప్రశంసించడని పేర్కొంటున్నాయి. ప్రజాసమస్యలపై పోరాడే ప్రతిపార్టీ ఆ సమస్యపై పోరాడేందుకు కలసి రావాలని కోరుతుందే గానీ మీరు ఆ సమస్యను మీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టండి అని డిమాండ్‌ను ఓ రాజకీయ పార్టీ మరో రాజకీయ పార్టీకి చేయదు. కిడ్నీ బాధితుల సమస్యల అంశాన్ని ప్రతి రాజకీయ పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టాలని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కోరారు. అంటే ఆయన అన్ని పార్టీలకు ఈ విషయంలో డిమాండ్ చేసి చివరకు ప్రభుత్వం దీనిపై బాగా స్పందించిందని పేర్కొని వాటికే మద్దతు ఇచ్చే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. వచ్చే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ జంగ్‌కు దిగే అవకాశాలకంటే టిడిపికి జై కొట్టే పరిస్థితులు ఎక్కువగా కనిపిస్తున్నాయని ప్రతిపక్షాలు పేర్కొంటున్నాయి.

పరిటాల రవి ఆశయాలు నెరవేరుస్తాం



అనంతపురం, సూర్య ప్రధాన ప్రతినిధి : పరిటాల రవి మరణించి ఎంత కాలమైనా ప్రజల గుండెల్లో ఆయన చేసిన పోరాటాలు నిలిచే ఉంటాయని ఆంధ్రప్రదేశ్ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, పరిటాల సునీత అన్నారు. అనంతపురం జిల్లా రామగిరి మండలం వెంకటాపురంలో రవి జయంతిని నిర్వహించారు. రవి ఘాట్ వద్ద కుటుంబసభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి దేవినేనితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు నివాళులర్పించి రవితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సునీత మాట్లాడుతూ రవి 60వ ఏట షష్ఠిపూర్తి చేసుకోవాల్సిన సందర్భంలో నివాళులర్పించడం బాధగా ఉందన్నారు. రవి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. మంత్రి దేవినేని మాట్లాడుతూ ప్రజల కోసం పోరాటాలు చేసిన నాయకుడిని కాంగ్రెస్ పార్టీ హయాంలో హత్య చేశారని, ఆ సంస్కృతిని ఇప్పటికైనా విడనాడాలన్నారు.

భూ సర్వేపై అఖిల పక్షం ఏర్పాటు చేయాలి

- ఏకపక్షంగా సర్వే నిర్వహిస్తామంటే సహించం
- సమగ్ర కుటుంబ సర్వే వివరాలెక్కడ?
- ఇప్పుడు భూసర్వే పేరిట హడావుడి ఎందుకు?
- విపక్షాల అభిప్రాయాల్ని పరిగణనలోకి తీసుకోవాల్సిందే



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం చేపట్టనున్న సమగ్ర భూ సర్వేపై తక్షణమే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. సమగ్రభూ సర్వే అధికార పార్టీ సొంతకార్యక్రమన్నట్లుగా వ్యవహరించడం హాస్యాస్పదంగా ఉందని విమర్శిస్తున్నారు. భూసర్వే విధివిధానాలపై అఖిలపక్షసమావేశం ఏర్పాటు చేసి చర్చించాలని విపక్ష కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఏకపక్షంగా సర్వేకి వెళ్తామంటే ఊరుకునేది లేదని ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో సమగ్ర భూ సర్వే నిర్వాహణకు రెడీ అవుతోంది. భౌగోళికంగా తెలంగాణ ఉన్న ప్రభుత్వ భూమి ఎంత? అందులో రికార్డు ప్రకారం ఉన్నదెంత? వాస్తవంలో ఉన్న భూమి ఎంతదానిపై సమగ్రభూసర్వే ద్వారా ఒక స్పష్టత వచ్చే అవకాశాలున్నాయని అధికారపార్టీ వర్గాలు చెబుతున్నాయి. భవిష్యత్ లో అభివృద్ధి అవసరాలకు వినియోగించుకునేందుకు ఉన్న ప్రభుత్వ భూమి ఎంత అన్నదానిపై ఇప్పటి వరకు సరైన స్పష్టత లేదని, భూసమగ్రసర్వే ద్వారా ప్రభుత్వ భూమి ఎంతన్నది కూడా స్పష్టత వస్తుందంటున్నారు. సమగ్ర భూసర్వేకు ముందు టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకివచ్చిన తొలినాళ్లలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన విషయం తెలిసిందే. ఈసర్వే వివరాలను ఇప్పటి వరకూ ప్రభుత్వం వెల్లడించలేదని, ముందు సమగ్ర కుటుంబసర్వే వివరాలను వెల్లడించాలని కాంగ్రెస్‌నేతలు షబ్బీర్‌అలీ, జీవన్‌రెడ్డిలు వేర్వేరుగా మీడియాతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. అయితే విపక్షాల అభ్యంతరాలెలా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ భూముల లెక్కలన్నీ తెల్చేందుకు సమగ్ర భూసర్వే నిర్వాహణకు టీఆర్ఎస్ సర్కార్ సన్నాహాలను చేస్తోంది. ఈమేరకు టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. భూసర్వే పూర్తయ్యేంతవరకూ హైదరాబాద్‌కు ఏఒక్కరు రావద్దంటూ విస్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్ మొదటి నుంచి మొదలుకుని సమగ్రభూసర్వే నిర్వాహణకోసం అన్ని చర్యలు తీసుకోనున్నారు.

భూ సర్వే కోసం ప్రత్యేక మార్గదర్శకాలు రూపకల్పన చేసే పనిలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉంది. ఇప్పటికే రూల్స్ అండ్ రెగ్యులరైజేషన్ నివేదిక ప్రతిని, ముఖ్యమంత్రి అనుమతి కోసం రెవిన్యూ అధికారులు పంపినట్లు తెలుస్తోంది. దీని పై సీఎం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే ఒకటి రెండు రోజుల్లో మార్గదర్శకాలను విడుదలచేసే అవకాశాలున్నాయని రెవిన్యూ అధికారులు చెబుతున్నారు. ప్రజల సమక్షంలోనే భూమి రికార్డులను నమోదు చేయాలనిరెవిన్యూ అధికారులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఒక్కో గ్రామంలో ఇంటింటికీ తిరిగి రైతుల వాస్తవ భూముల సమాచారం తెలుసుకొని, ఆ తరువాత రైతులతో గ్రామ సభలు నిర్వహించి, సేకరించిన సమాచారాన్ని వారి ముందు పెట్టి వారి అభిప్రాయాలు తీసుకోనున్నారు. భూ సర్వేతో అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని టీఆర్ఎస్ సర్కార్ భావిస్తోంది. చాల కాలంగా వారసత్వ భూములు, భాగాల పంపిణీలతో కమతాల ఏకీకరణ, సర్వే నంబర్లలో ఉన్న భూమిలో ఎక్కువ తక్కువలు అన్నీ సమస్యలు సద్దుసద్దుమణుగుతాయని అంటున్నారు. ప్రక్షాళన పూర్తి కాగానే అత్యంత భద్రతా ఫీచర్లతో భూ యజమాన్య హక్కుల పత్రంతో కూడిన పట్టాదార్ పాసుపుస్తకాలను రైతులందరికీ అందజేయనున్నారు. ట్యాంపరింగ్‌కు వీల్లేనివిధంగా , నీళ్లలో పడినా, చింపినా పాడుకాని విధంగా కొత్త పాసుపుస్తకాలను అందజేయాలని అధికారులు నిర్ణయించారు.

అయితే ప్రభుత్వం హడావిడిగా భూ సర్వేను చేపడుతోందని విపక్షాలు విమర్శిస్తున్నాయి. భూ సర్వేను టీఆర్ఎస్ నాయకత్వం, తమ పార్టీ వ్యవహారమన్నట్లుగా చూస్తోందని మండిపడుతున్నారు. కేవలం టిఆర్ఎస్ ఎల్పీ సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని చర్చించి నిర్ణయం తీసుకోవడం పట్ల అభ్యంతరాన్ని వ్యక్తంచేస్తున్నారు. దీని పై తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ప్రజల్లోకి వెళ్లి, రైతులతో కలిసి పోరాడుతామని హెచ్చరిస్తున్నారు.

కేసీఆర్‌కు ఉదయభాను ఆహ్వానం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును బుల్లితెర వ్యాఖ్యాత, నటి ఉదయభాను మర్యాదపూర్వకంగా కలిశారు. భర్తతో కలిసి బుధవారం సీఎం క్యాంప్ ఆఫీస్‌కు వచ్చిన ఆమె.. తమ పిల్లల పుట్టినరోజు వేడుకకు రావాల్సిందిగా సీఎంను ఆహ్వానించారు. ఉదయభాను దంపతుల విజ్ఞప్తికి సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో సెప్టెంబర్ 3న పిల్లల పుట్టిన రోజు వేడుక జరగనుంది. సీఎంతో భేటీ అనంతరం తన ఫేస్‌బుక్‌లో ఫొటోలు పోస్ట్ చేసిన ఉదయభాను.. కేసీఆర్ దేశంలోనే డైనమిక లీడర్. మా పిల్లలకు ఆయన ఆశీర్వాదాలు వెలకట్టలేనివి అని కామెంట్ పెట్టారు. ప్రేమ వివాహం చేసుకున్న ఉదయభాను గత ఏడాది కవలపిల్లలకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే.

సూర్య
హైదరాబాద్ గురువారం
31 ఆగస్టు 2017



అమరావతిలో ఐకనిక్ టవర్స్

● ముందుకొచ్చిన షాపూర్ జీ-పల్లోంజీ ● మూడు వారాల్లో సమగ్ర ఆకృతులు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రపంచంలోని 10 అగ్రశ్రేణి కట్టడాలపై సమగ్రంగా అధ్యయనం జరిపి వాటికి దీటుగా అమరావతి ఐకానిక్ టవర్స్ నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు. రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ అధికారులు ప్రముఖ నిర్మాణ సంస్థ షాపూర్జీ పల్లోంజీ ప్రతినిధులతో ముఖ్యమంత్రిని కలిసి నూతన రాజధానిలో తలపెట్టిన ట్విన్ టవర్ నిర్మాణంపై వివరించారు. దుబాయ్‌లో బుర్జ్ ఖలీఫా వంటి కట్టడాలు ఉన్నాయని, మలేసియా, సింగపూర్ వంటి దేశాలలో ఈ తరహా నిర్మాణాలను చేపట్టారని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. వాటన్నింటికీ లేని ఆకర్షణలు అమరావతిలో వున్నాయని గుర్తుచేశారు. పుష్కలంగా కనిపించే జల సంపద, మైమరపించే పచ్చదనంతో పాటు క్రియాశీలకంగా ఉండే పౌరులు మన కొత్త రాజధానికి ప్రధాన వనరులని చెప్పారు. వీటన్నింటి కారణంగా ఇక్కడ ఏర్పాటుచేసే జంట టవర్లు పర్యాటకాన్ని, వాణిజ్య రంగాన్ని బాగా ఆకర్షించగలవన్నారు. ఈ జంట కట్టడాల నిర్మాణం అమరావతి ఖ్యాతిని ద్విగుణీకృతం చేయాలని ఆకాంక్షించారు. తాము రూపొందించిన అమరావతి ఐకానిక్ ట్విన్ టవర్ ఆకృతులు, నిర్మాణ వ్యూహంపై షాపూర్జీ సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రికి ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ జంట కట్టడాలలో కార్యాలయ స్థలం 55 నుంచి 57 శాతం వరకు ఉంటుంది. షాపింగ్ ఏరియా కోసం 12 నుంచి 13 శాతం వరకు కేటాయిస్తారు. సర్వీస్ అపార్టుమెంట్స్ కోసం 8 శాతం ప్రదేశాన్ని వినియోగిస్తారు. ఈ టవర్లను వేటి కోసం, ఎలా వినియోగించుకోవాలన్న అంశంపై ముఖ్యమంత్రి కొన్ని సూచనలు చేశారు. వాణిజ్య, కార్యాలయ, అవసరాల కోసమే కాకుండా ప్రజలు నివసించేందుకు వీలుగా అందుబాటు ధరలో అపార్టుమెంట్లుగా వీటి నిర్మాణం చేపట్టాలని చెప్పారు. మరికొంత అధ్యయనం చేసి మూడు వారాల్లో సమగ్ర ఆకృతులు, నివేదికతో రావాలని ముఖ్యమంత్రి నిర్మాణ సంస్థకు సూచించారు.

సమాజాభివృద్ధికి రహదారులే కీలకం

● సీఎం కేసీఆర్ నేతృత్వంలో రహదారుల నిర్మాణం
● రూ. 15 వేల కోట్ల అంచనాలతో ప్రణాళికల ఏర్పాటు
● రహదారులపై వంతెన నిర్మాణాలకు రూ.2,782 కోట్లు
● సచివాలయంలో రోడ్డు, భవనాముల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః నవసమాజ అభివృద్ధికి, బంగారు తెలంగాణా సాధనకు రహదారులే కీలక పాత్ర అని గుర్తించిన ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్ర రహదారులు, భవనముల శాఖ ఆధ్వర్యంలో షుమారు 14,000 కి.మీ నిడివి గల రహదారుల నిర్మాణం చేపట్టినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ బృహత్తర పథకంలో భాగంగా మండల కేంద్రాలనుంచి జిల్లా కేంద్రాలకు, జిల్లా కేంద్రాలనుంచి రాష్ట్ర రాజధానికి ఇతర ముఖ్య పట్టణాలకు అనుసంధానంగా పలు రహదారులను అనుసంధానిస్తున్నట్లు తెలిపారు. ఈ రహదారులలో ప్రస్తుతం ఉన్న ఒక వరుస నుండి రెండువరుసలు గా లేదా రెండు వరుసలనుండి నాలుగు వరుసలుగా వెడల్పు చేయటం మరియు పటిష్ట పరచటం వంటి పనులను లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించినట్లు తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమానికి షుమారు రూ. 15,000 కోట్ల అంచనాలతో ప్రణాళికలు ఏర్పాటు చే సినట్లు తెలిపారు. ఈ రహదారుల నిర్మాణంలో భాగంగా 532 వంతెనలను పటిష్టపరచటం లేదా పునర్నిర్మించటం చేసున్నట్లు తెలిపారు. ఈ వంతెనల నిర్మాణ అంచనావిలువ మొత్తం రూ.2,782 కోట్లు అని తెలిపారు మంత్రి తుమ్మల. ముఖ్యమంత్రి సూచన మేరకు 532 వంతెనల నిర్మాణంలో టెక్నికల్ గా వీలుఉన్న ప్రాంతాలలో వంతెన-సేతువు (చెక్-డాం) లను కూడా పొందుపరచారని తెలిపారు. చెక్-డాంల ఆవశ్యకతను గుర్తించిన ప్రభుత్వం, వాటి డిజైన్, నిర్మాణ ప్రక్రియలో మెళకువలు అధ్యయనం చేయటానికి మహారాష్ట్ర కు ఒక ఉన్నత స్థాయి బృందాన్ని పంపామని, ఆ బృందం పలు వంతెనల నిర్మాణాలను పరిశీలించి 174 ప్రాంతాలలో చెక్-డాం ల నిర్మాణానికి అనుకూలంగా ఉన్నాయని నివేదికలు సమర్పించినట్లు చెప్పారు. నదులు, వాగుల పరివాహక ప్రాంతాలలో చెక్-డాంలను వర్షపు నీటి సంరక్షణకు ఆనకట్టల మాదిరిగా ఉపయోగించుకోవటం సాధారణమే. అయితే వంతెనల నిర్మాణంలో చెక్-డాంల ఏర్పాటు వినూత్న ప్రయోగమే అని చెప్పాలి. ముఖ్యమంత్రి సూచనల మేరకు ఈ చెక్-డాంల రూపకల్పన జరిగింది. వంతెనల నిర్మాణక్రమంలో కేవలం 12% నుంచి 15% అదనపు ఖర్చుతో ఎటువంటి అదనపు వనరుల అవసరం లేకుండా చెక్-డాం లను పొందుపరచవచ్చు. వారధుల కట్టడాలలో నదీ గర్భంలో బల్లపరుపుగా వేసే శ్లాబు నిర్మాణంపై ప్రవాహ దిశకు అడ్డంగా అంటే వంతెనకు సమాంతరంగా కేవలం రెండు లేదా మూడు వరుసల మేసనరి కట్టడం ద్వారా ఈ చెక్-డాంలను నిర్మించుకోవచ్చని మంత్రి తుమ్మల వెల్లడించారు. ఈ చెక్-డాంల నిర్మాణానంతరం పరిసర ప్రాంతాలలో భూగర్భజలాల పెరుగుదల మెరుగుపడినట్లు దాఖలాలు కనిపిస్తున్నాయని, పశుపక్ష్యాదుల తాగు నీటి కొరత ఎంతోకొంత మేర తీరుతున్నదని తెలిపారు. చెక్-డాంల నిర్మాణాలు ఒక ఉద్యమ స్ఫూర్తితో చేపడితే పచ్చదనం మెరుగుపడి ఆ ఫలాలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయి అని మంత్రి తుమ్మల చెప్పారు. మున్ముందు చెక్-డాంలతో కూడిన వంతెనలను హరిత నిర్మాణాలుగా రూపకల్పన చేసినట్లయితే గ్లోబల్ వార్మింగ్ వంటి సమస్యలు, కర్బన ఉద్గారాల తీవ్రత తగ్గి పర్యావరణానికి ముందు తరాలకు ఏంతో మేలు చేసినట్లు అవుతుందని మంత్రి చెప్పారు. ఈ చెక్-డాంలు ప్రజల అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో రహదారులు, భవనముల శాఖ అధికారులు కృషి చేస్తున్నారని మంత్రి తుమ్మల వెల్లడించారు.

'ఆ వైద్య విద్యార్థులకు న్యాయం చేస్తాం'



విజయవాడ, సూర్య బ్యూరో : సుప్రీం కోర్టు తీర్పు మేరకు ఫాతిమా వైద్య కళాశాల పూర్వ విద్యార్థులకు న్యాయం చేస్తామని ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఫాతిమా విద్యార్థులు కోల్పోయిన రెండేళ్ల విద్యా కాలాన్ని ప్రభుత్వం భర్తీ చేయలేదని, అందువల్ల ఈ విద్యా సంవత్సరం నుంచి కొత్త విద్యార్థులుగా కోర్సులో వారికి ప్రవేశం కల్పిస్తామని చెప్పారు. ఫాతిమా కళాశాల యాజమాన్యం చేసి మోసంతో నష్టపోయిన 100 మంది విద్యార్థులకు న్యాయం చేయాలని భావించే ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. సుప్రీంకోర్టు సూచించిన మేరకు సెప్టెంబర్ 21లోగా ఫాతిమా విద్యార్థులను రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సర్దుబాటు చేసేందుకు నిర్ణయించామని తెలిపారు. మొత్తం 100 మంది విద్యార్థుల్లో ఒకరు గత విద్యా సంవత్సరంలో వచ్చిన నీట్ ర్యాంక్ ఆధారంగా వైద్యవిద్య కోర్సులో చేరిపోయారని, మిగిలిన విద్యార్థులందరినీ రాష్ట్రంలోని 11 వైద్య కళాశాలల్లో చేరుస్తామని స్పష్టం చేశారు.

'చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు'



కర్నూలు, మేజర్‌న్యూస్:ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఐజయ్య మండిపడ్డారు. ఉప ఎన్నిక సందర్భంగా సీఎం సహా, మంత్రులు నంద్యాలలో తిష్టవేసి అవినీతి సొమ్మును వెదజల్లి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారని ఆయన ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే ఐజయ్య బుధవారమిక్కడ మీడియాతో మాట్లాడుతూ భూమా నాగిరెడ్డికి పీఏసీ పదవి ఇచ్చి వైసీపీ గౌరవించిందని, అయితే చంద్రబాబు భూమాకు ఆశలు కల్పించి పొట్టన పెట్టుకున్నారన్నారు. భూమా నాగిరెడ్డి ఏ పార్టీ నుంచి గెలిచాడో ఆ పార్టీకి రాజీనామా చేసుంటే పోటీ పెట్టేవాళ్లం కాదన్నారు. అలా చేయనందునే నంద్యాలలో పోటీ అనివార్యమైందని ఐజయ్య అన్నారు. అభివృద్ధికి ఓటేశారని టీడీపీ నేతలు చెప్పుకుంటున్నారని, అయితే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాకే చంద్రబాబుకు నంద్యాల గుర్తొచ్చిందని ఎద్దేవా చేశారు. ఓటుకు రూ.5వేలు ఇస్తామని చంద్రబాబే బహిరంగంగా చెప్పినా ఈసీ కేసు పెట్టలేదని ఎమ్మెల్యే ఐజయ్య ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజ్యాంగరీత్యా అది తప్పు అని, చంద్రబాబు సీఎం కాబట్టే కేసులు పెట్టలేదని అన్నారు. టీడీపీ నేతలంతా ఇంటింటికీ ప్రచారం చేస్తూ మీరు ఓటేయకపోతే పెన్షన్ ఆగిపోతుందని ఓటర్లను భయపెట్టారని, నంద్యాలలో బాబు ఓటుకు రూ.5వేలపైన అవినీతి సొమ్మును వెదజల్లాడని, చీరలు, ముక్కుపుడకలు కుమ్మరించారని ఐజయ్య తూర్పారబట్టారు.

నిరుద్యోగులతో చెలగాటమా?




● ప్రత్యేక రాష్ట్రంలో.. ఉపాధి, ఉద్యోగం కరవేనా?
● 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఎక్కడ?
● 40 వేల టీచర్ పోస్టుల భర్తీకి రాష్ట్రవ్యాప్త ఆందోళన
● ప్రభుత్వాన్ని హెచ్చరించిన నిరుద్యోగ జేఏసీ సమావేశం

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టి మూడున్నరేళ్లు గడుస్తున్నా డీయస్సీ నిర్వహించకుండా జాప్యం చేయడం పై నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఇంటికో ఉద్యోగ ం వస్తుందని ఆశలు రేకెత్తించారని, తీరా అధికారం చేపట్టాక.. ఉద్యోగ నియామకాల ప్రక్రియను కేవలం ప్రకటనలకే పరిమితం చేస్తున్నారని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారం రోజులలో టీచర్ పోస్టుల భర్తీకై నోటిఫికేషన్ జారీ చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్ లోని దిల్ సుఖ్ నగర్ లోని శిల్పి ఫంక్షన్ హాల్ లో నిరుద్యోగ జాక్ చైర్మన్ నీలం వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిదిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీయస్సీ జాప్యం జరుగుతుందనే కారణంతో సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని నిరుద్యోగ అభ్యర్థి మన్నేపు రామకృష్ణ మృతి చెందడంతో పాటు అంతకు ముందు మరో నలుగురు చనిపోయినా.. కాని ప్రభుత్వం ఏవేవో కుంటి సాకులతో ఇంకా జాప్యం చేస్తుందని, ఇప్పటికైనా వెంటనే డీయస్సీ నోటిఫికేషన్ జారీ చేసి ఆత్మహత్యలు ఆపాలని ముఖ్యమంత్రిని కోరారు. అన్ని వివరాలు సిద్దంగా ఉన్నవి టీచర్ పోస్టుల భర్తీ కి టెట్ ఫలితాలు ప్రకటించగానే నోటిఫికేషన్ జారీ చేస్తామని విద్యాశాఖ మంత్రి నెల రోజుల క్రితం ప్రకటించారని, 15 రోజుల క్రితమే టెట్ ఫలితాలు ప్రకటించినా ఇంకా టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయకుండా ఇదిగో-అదిగో అని జాప్యం చేయడం సమంజసం కాదన్నారు. తాజాగా పాత జిల్లాల ప్రకారం భర్తీ చేయాలా! కొత్త జిల్లాల ప్రకారం భర్తీ చేయాలా ! అంటూ సరికొత్త వివాదాన్ని తెరమీదకు తేవడం సరికాదని, న్యాయ పరమైన ,చట్ట పరమైన, సాంకేతికపరమైన అవరోధాలు రాకుండా చర్చించి నోటిఫికేషన్ జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

అలాగే సుప్రీమ్ కోర్టు ఈ వచ్చే సెప్టెంబర్ 12 లోగా టీచర్స్ రికట్ మెంట్ నోటిఫికేషన్ జారీ చేయా లనీ జారీ చేసిన ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం టీచర్ పోస్టుల భర్తీ వాయిదా వేయడానికి గత 3 సంవత్సరాల 4నెలలుగా 6సార్లు కుంటిసాకులు చెబుతూ కాలయాపన చేశారని వారం రోజులల్లో డీయస్సీని నిర్వహించి రాష్ట్రంలోని 40వేల ఉపా.ధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో జాతీయ బి.సి సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, కార్యదర్శి గుజ్జ రమేష్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాస్, కళ మండలి అధ్యక్షులు రామలింగం, వేల్పు బిక్షపతి, అంజి తదితరులు పాల్గొన్నారు.

బీసీ కేటగరీల్లో మెడికల్ సీట్ల భర్తీపై నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః మెడికల్ సీట్ల భర్తీపై నివేదిక ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. గురువారంతో మెడికల్ సీట్ల భర్తీకి సంబంధించిన గడువు ముగియనున్న నేపథ్యంలో సుమారు 20 రిట్ పిటిషన్లు హైకోర్టులో దాఖలయ్యాయి. ముఖ్యంగా ఎన్‌సీసీ, స్పోర్ట్స్ కోటాల్లో సీట్ల భర్తీలో అవకతవకలు జరిగాయని కొంతమంది అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. దీనిపై బుధ వారం హైకోర్టులో విచారణ జరిగింది. బీసీ కేటగిరీల్లో సీట్ల భర్తీకి సంబంధించి నివేదిక ఇవ్వాలని కాళోజీ వర్సిటీకి న్యాయస్థానం ఆదేశిస్తూ తదుపరి విచారణ నేటికి వాయిదా వేసింది.

మళ్లీ స్వైన్‌ఫ్లూ కలకలం

● ఈ ఏడాదిలో 1520 కేసులు
● గడిచిన 14 రోజుల్లోనే 42 మందిలో గుర్తింపు
● ఇప్పటికే 32 మంది మృత్యువాత
● తాజాగా గాంధీలో ఈ మహమ్మారికి మరొకరి బలి
● హైదరాబాద్‌లోనే అధికం
● చలి తీవ్రతకు మరింత విజృంభించే అవకాశం

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలంగాణలో స్వైన్‌ఫ్లూ ముప్పు మళ్లీ ముంచుకొస్తోంది. ఈ మహమ్మారి కారణంగా మరో వ్యక్తి గాంధీ సుపత్రిలో మృతి చెందాడు. ఈ ఏడాదిలో ఇప్పటికే 1,520 స్వైన్‌ఫ్లూ కేసులు నమోదవగా.. గత 14రోజుల్లోనే 42 మందిలో ఈ వైరస్ ఉన్నట్లు గుర్తించారు. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకూ 33 మంది మృత్యువాతపడ్డారు.బుధవారం ఈ వ్యాధి తీవ్రతకు గాంధీ ఆస్పత్రిలో మరోవ్యక్తి ప్రాణాలు విడిచాడు. చిలకలగూడకు చెందిన గణేశ్ (65) అనే వ్యక్తి ఈ నెల 28న స్వైన్‌ఫ్లూ లక్షణాలతో బాధపడుతూ గాంధీ ఆస్పత్రిలో చేరి తాజాగా మృతిచెందాడు. ఈ వ్యాధి లక్షణాలు మరో ఐదుగురిలో ఉన్నట్టు వైద్యులు గుర్తించారు. రాష్ట్రంలో అత్యధికంగా 716 కేసులు హైదరాబాద్‌లో నమోదవగా, అత్యధిక మరణాలు కూడా(ఆరు) ఇక్కడే చోటుచేసుకున్నాయి. తర్వాత రంగారెడ్డి జిల్లాలో 309, మేడ్చల్ జిల్లాలో 285 స్వైన్‌ఫ్లూ కేసులు నమోదయ్యాయి. మొత్తమ్మీద హైదరాబాద్ మహానగరం, పరిసరాల్లోనే హెచ్1ఎన్1 వైరస్ స్వైరవిహారం చేస్తున్నట్లు వెల్లడవుతోంది. వర్షాలతో వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులు కూడా వైరస్ విజృంభణకు కారణమవుతున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. రోజుకు కనీసం 41 నమూనాలను పరీక్షిస్తుండగా.. సగటున 13.2శాతం కేసులు నమోదవుతున్నాయి. మున్ముందు వైరస్ మరింత విజృంభించే అవకాశాలుండడంతో తెలంగాణ వైద్యఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. వైద్యఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి రాజేశ్వర్ తివారీ

అత్యవసరంగా ఉన్నతస్థాయి సమీక్ష

నిర్వహించారు. నిమ్స్ సంచాలకుడు మనోహర్‌ను స్వైన్‌ఫ్లూపై ప్రత్యేక నోడల్ అధికారిగా నియమించారు. స్వైన్‌ఫ్లూ నివారణచర్యలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ఇప్పటి వరకూ కాలిఫోర్నియా స్ట్రెయిన్‌గా వ్యాప్తిలో ఉన్న ఈ వైరస్ ఇప్పుడు(2017లో) మిషిగాన్ స్ట్రెయిన్‌గా కొత్త అవతారమెత్తడంతో దీన్ని ఎలా ఎదుర్కోవాలనే అంశంపై చర్చించారు. 2009లో మొదటిసారిగా హెచ్1ఎన్1 అనే ఇన్‌ఫ్లూయెంజా ఏ వైరస్ మొదటిసారిగా వెలుగులోకి వచ్చినప్పుడు ప్రాణనష్టం భారీగా జరిగింది. తాజాగా మిషిగాన్ స్ట్రెయిన్ రావడంతో ప్రజలపై ఎలాంటి దుష్ప్రభావాన్ని చూపుతుందనేది వైద్యవర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. చలి వాతావరణంలో




వైరస్ ఎక్కువ కాలం జీవించే అవకాశాలుండడంతో అక్టోబరు నుంచి ఫిబ్రవరి వరకు తీసుకోవాల్సిన చర్యలపై ఆరోగ్యశాఖ ఇప్పట్నుంచే సన్నద్ధమవుతోంది.

లక్షణాలు, జాగ్రత్తలు


★ దగ్గు, జలుబు, గొంతునొప్పి
★ జ్వరం 101, 102 డిగ్రీల వరకూ ఉంటుంది
★ ఒళ్లు నొప్పులు, బాగా నీరసం, నిస్సత్తువ, తలనొప్పి
★ వ్యాధి లక్షణాలున్నవారు సాధ్యమైనంత వరకూ ఇంట్లోనే ఉండాలి
★ వీరు వాడిన రుమాలు, టవల్ వంటివి ఇతరులు ఉపయోగించొద్దు
★ దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు ముఖానికి అడ్డంగా వస్త్రం పెట్టుకోవాలి
★ ఎప్పటికప్పుడు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి

అర్జున్ రెడ్డిపై వైసీపీ మహిళా నేతల ఫిర్యాదు



విజయవాడ, మేజర్‌న్యూస్ఃఅర్జున్ రెడ్డి సినిమాలో ముద్దు సీన్లు, అసభ్యకర డైలాగులు ఉన్నాయని, వాటిని వెంటనే నిషేధించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలు ఆందోళన నిర్వహించారు. బుధవారం నాడు విజయవాడలో వైసీపీ మహిళా నేతలు నిరసనకు దిగారు. ఈ సినిమాపై జాయింట్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు విరుద్ధంగా ఈ సినిమా ఉందన్నారు. అన్ని ఛానెళ్లలో అసభ్యకరంగా ఆ సినిమాకు సంబంధించిన సీన్లు, డైలాగులు యాడ్స్‌గా వస్తున్నాయన్నారు. ఆ సినిమాకు వెళ్లకపోయినా ఇంట్లోని పిల్లలు ఆ యాడ్స్ చూసి చెడిపోతున్నారని వారు ఆందోళన వ్యక్తంచేశారు. ఇటువంటి సినిమాలు సమాజానికి మంచివి కావని అన్నారు. భవిష్యత్తులోనూ ఇటువంటి చెడు సినిమాలు రాకుండా చూడాలని వారు కోరారు.

6, 7, 8 తేదిల్లో జలసిరికి హారతి



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : వచ్చే నెల 6, 7, 8 తేదీలలో జలసిరికి హారతి కార్యక్రమం చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. నదుల దగ్గర నుంచి చెరువుల వరకు రాష్ట్రంలోని అన్ని జలవనరులను ఆ మూడు రోజులు పూజించుకునేలా, ఇందులో ప్రజలు భాగస్వామ్యులు అయ్యేలా చూడాలని సూచించారు. వర్షాల కారణంగా ఈనెల మొదటి రెండు వారాల పోలవరం పనులు ఆలస్యమయ్యాయని, అయితే ఎన్నడూ లేనంతగా ఈవారం మాత్రం రికార్డు స్థాయిలో 21,226 క్యూబిక్ మీటర్ల వరకు స్పిల్‌వే, స్టిల్లింగ్ బేసిన్ కాంక్రీట్ పనులు జరిగాయని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. అయితే రోజుకు కాంక్రీట్ పనుల సరాసరి 3,050 క్యూబిక్ మీటర్ల మేర మాత్రమే చాలవని, 4 వేల నుంచి 5 వేల క్యూబిక్ మీటర్ల వరకు పనుల వేగం పెరగాల్సి వుందని ముఖ్యమంత్రి అన్నారు. స్పిల్ చానల్, లెఫ్ట్ ఫ్లాంక్‌కు సంబంధించి రెండున్నర లక్షల క్యూబిక్ మీటర్ల మేర మట్టి తవ్వకం పూర్తయ్యింది. మొత్తం రేడియల్ గేట్ల ఫ్యాబ్రికేషన్, 15 ఆర్మ్ గ్రైడర్ల ఫ్యాబ్రికేషన్ పూర్తయ్యింది. ఈనెల 24న పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సమావేశమై ప్రాజెక్టు డిజైన్లు, నిర్మాణం తీరుతెన్నులను సమీక్షించిందని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. గిరిజనులకు న్యాయం చేస్తూ, ముంపు ప్రాంతాలలో భూసేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. సెప్టెంబర్ 15 నాటికి యాగ్రిగేట్ కూలింగ్ ప్లాంట్ సిద్ధమవుతుందని అన్నారు. విశాఖ, ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు జిలాల్లో ఈ రెండజులు భారీ వర్షాలు కురుస్తాయని, సెప్టెంబర్‌లో కాస్త తగ్గుముఖం పడతాయని ముఖ్యమంత్రి దృష్టికి ఇస్రో అధికారులు తీసుకొచ్చారు. భూగర్భ జలాలు సమృద్ధిగా ఉన్నాయని అధికారులు చెప్పడంతో కొత్తగా బోర్లకు అనుమతులు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ముందుగా రాష్ట్రంలో ఏయే జిల్లాల్లో ఎన్ని బోర్లు అవసరం అనేది లెక్క తేల్చాలని చెప్పారు.

భగీరథ' వెలకట్టలేని పథకం

● మెదక్ జిల్లాలో పనులు పరిశీలించిన ఎంపీ అధికారులు
● ఇంత గొప్ప పథకం దేశంలో ఇదే
● ఎంపీ జల నిగమ్ మర్యాదిత్ చీఫ్ జనరల్ మేనేజర్ ఏకే శ్రీవాత్సవ

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ప్రజలందరికి రక్షిత మంచినీటిని అందించడంతో కలిగే ప్రయోజనాలు వెలకట్టలేనివని మధ్యప్రదేశ్ తాగునీటి శాఖ అధికారులు తెలిపారు. ఆరోగ్యకరమైన నీటితో ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని తెలిపారు. మెదక్-సింగూరు సెగ్మెంట్ మిషన్ భగీరథ పనులను బుధవారం నాడు మధ్యప్రదేశ్ అధికారులు పరిశీలించారు. ఒక ప్రభుత్వ పథకం పనులు ఇంత వేగంగా పూర్తవుడాన్ని చూడడం ఇదే తొలిసారి అన్నారు. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో అవుతున్న మిషన్ భగీరథ పనులను మధ్యప్రదేశ్ ఇంజనీర్ల బృందం పరిశీలించింది. ముందుగా మెదక్ జిల్లా పెద్దారెడ్డిపేట దగ్గర కడుతున్న ఇంటెక్ వెల్, హెడ్ వర్క్స్ పనులను మధ్యప్రదేశ్ అధికారులు పరిశీలించారు. అత్యంత్య నాణ్యతతో పనులు అవుతున్నాయని మధ్యప్రదేశ్ జల నిగమ్ మర్యాదిత్ చీఫ్ జనరల్ మేనేజర్ ఏకే శ్రీవాత్సవ ప్రశంసించారు. షెడ్యూల్డ్ సమయం కంటే ముందుగానే పనులు పూర్తిచేయడం అంత సులభం కాదని, కాని తెలంగాణ అధికారులు చేసి చూపించారన్నారు. ఆ తర్వాత సంగారెడ్డి జిల్లా బుస్సారెడ్డిపేట దగ్గర కడుతున్న ఇంటెక్ వెల్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ పనులను మధ్యప్రదేశ్ బృఎందం చూసింది. తాగునీటి కోసం ఖర్చు చేసే ఒక్క రూపాయి కూడా వృథా కాదని జనరల్ మేనేజర్ పీకే రఘువంశీ అన్నారు. రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి రక్షిత



మంచినీటిని అందించాలన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఆశయం గొప్పదని పొగడ్తలతో ముంచెత్తారు. మిషన్ భగీరథ పనులు నాణ్యతతో పాటు వేగంగా అవుతున్నాయని, త్వరలో తమ రాష్ట్రంలోనూ ఇలాంటి పథకాన్ని ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. ఆ తర్వాత సిద్దిపేట జిల్లా కోమటిబండ తో పాటు గజ్వేల్ లో పూర్తి అయిన ఇంట్రా పనులను మధ్యప్రదేశ్ అధికారుల బృందం పరిశీలించింది. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ విజయ్ ప్రకాశ్, మెదక్ ఈఈ సురేష్, సంగారెడ్డి ఈఈ రఘువీర్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

80శాతం పనులు పూర్తి

ముఖ్యమంత్రి కేసీఆర్ మానసపుత్రికల్లో ఒకటైన మిషన్‌భగీరథ ప్రాజెక్టు పనులు ఇప్పటి వరకు 80శాతం పూర్తి అయ్యాయని, సీఎం ప్రకటించిన విధంగా జనవరిలో రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని గిఫ్టుగా అందించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నామని గ్రామీణ తాగునీటి ఇంజనీర్-ఇన్-చీఫ్ బి.సురేందర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు సీఎస్ చొరవతోనే అటవీ,రైల్వే, నేషనల్ హైవేస్ అనుమతులు త్వరగా వచ్చాయని, ఫలితంగానే ప్రాజెక్టు పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. ఇటీవల సీఎం నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సలహాల ప్రకారం పనిచేసి వచ్చేసంవత్సరం జూన్ నాటికి ఇంట్రా పనులు కూడా పూర్తిచేస్తామన్నారు. దేశంలోని పలు రాష్ట్రాలు భగీరథ ప్రాజెక్టుపై ఆసక్తికనబరుస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఒరిస్సా, తమిళనాడు, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన అధికారుల బృందం ప్రాజెక్టుపై అధ్యయనం చేసినట్లు తెలిపారు. త్వరలోనే హర్యాన బృందం సైతం ప్రాజెక్టుపై అధ్యయనానికి వస్తుందని సురేందర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గనిర్దేశనం, పర్యవేక్షణతో ఈ ప్రాజెక్టు నిర్ణీతగడువుకు ముందే పూర్తి కాబోతున్నదన్నారు. కేసీఆర్ మార్గనిర్దేశనం, అధికారులు, వర్క్ ఏజెన్సీల అంకితభావంతోనే నేడు భగీరథ ప్రాజెక్టు గురించి యావత్ దేశం మాట్లాడుతోందన్నారు. గురువారం నాడు ఆసియాలోనే అతిపెద్ద ఇన్‌టేక్ వెల్ నిర్మించిన నాగర్‌కర్నూల్‌జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎల్లూరు ఇన్‌టేక్ వెల్‌ను సందర్శించబోతున్నట్లు సురేందర్‌రెడ్డి తెలిపారు.

" దేశంలో పలు టెస్ట్ మ్యాచ్‌లను టీమ్ ఇండియా ఆడనుండడంతో క్రితం సంవత్సరం దులీప్ ట్రోఫీ టోర్నమెంట్ కొత్త అవతారం దాల్చింది. ఫ్లడ్‌లైట్ల వెలుగులో గులాబీ బంతితో నిర్వహించే టోర్నమెంట్‌లో లీగ్ పద్ధతిలో ఆడేందుకు మూడు జట్లను ఈ టోర్నీ కోసం సెలక్టర్లు ఎంపిక చేశారు. గులాబీ బంతితో దులీప్ టోర్నమెంట్ విజయవంతం అయింది. ఇది క్రీడా ప్రముఖులు ప్రశంసలు చూరగొంది కూడా. భారత జట్టులో ఒకప్పుడు త్రుటిలో స్థానం కోల్పోయిన, ఎనిమిది సార్లు ముంబయి జట్టు రంజీ ట్రోఫీ విజయాల్లో పాలుపంచుకున్న ప్రముఖుడు అమోల్ ముజుందార్ ఈ పింక్ బాల్ టోర్నీపై ప్రశంసల వర్షం కురిపించారు. 'నిరుడు అది విజయవంతం అయిందనే భావిస్తున్నాను. పింక్ బాల్ టోర్నమెంట్ చక్కగా ఉపయోగపడింది. ఆ టోర్నీ ద్వారా భారత జట్టుకు ఒక టెస్ట్ క్రీడాకారుడు – కుల్‌దీప్ యాదవ్ కూడా లభించాడు. మరి ఈ సంవత్సరం ఏమైందో నాకు తెలియదు' అని అమోల్ ముజుందార్ వ్యాఖ్యానించాడు. రానున్న సీజన్‌కు దులీప్ ట్రోఫీని మినహాయించడంపై బిసిసిఐ నుంచి తొలుత అధికారికంగా వివరణ ఏదీ రాలేదు. "

దులీప్ ట్రోఫీపై తప్పటడుగులు

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ (బిసిసిఐ) వ్యవహరణ తీరు అసలు మారుతుందా? దేశంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ విషయమై బిసిసిఐ వ్యవహరిస్తున్న తీరు ఇటువంటి అనుమానానికి తావు ఇస్తోంది. ముఖ్యంగా దేశంలోని వివిధ జోన్‌ల మధ్య నిర్వహించే దులీప్ ట్రోఫీ టోర్నమెంట్ విషయమై బిసిసిఐ తప్పటడుగులు వేస్తూనే ఉన్నది. కొంత కాలం క్రితం వరకు దులీప్ ట్రోఫీ టోర్నమెంట్‌ను భారత క్రికెట్ జట్టు ఎంపికకు దాదాపుగా ఒక ప్రయోగంగా ఉపయోగిస్తుండేవారు. అయితే, మూడు సీజన్‌లలో రెండవ సారి బిసిసిఐ ఈ టోర్నమెంట్‌ను అటక్కం చేసింది. 2017–18 సీజన్ కోసం బిసిసిఐ రూపొందించిన క్యాలెండర్‌లో దులీప్ ట్రోఫీ టోర్నమెంట్ ప్రస్తావనే లేకపోయింది. సాంప్రదాయకంగా దేశీయ క్రికెట్ క్యాలెండర్‌లో అత్యంత ముఖ్యమైన టోర్నమెంట్‌లలో ఒకటైన దులీప్ ట్రోఫీ టోర్నమెంట్ పట్ల గడచిన దశాబ్దంలో చాలా కాలం బిసిసిఐ అలక్ష్య వైఖరి ప్రదర్శించింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) ఆవిర్భవించి క్రమంగా జనాదరణ పెంచుకుంటున్న క్రమంలో అంతర్ మండల టోర్నమెంట్ అయిన దులీప్ ట్రోఫీ టోర్నీని పూర్వపు లీగ్ ఫార్మాట్ నుంచి నాకౌట్ టోర్నమెంట్ స్థాయికి బిసిసిఐ దిగజార్చింది. అదే సమయంలో జాతీయ సెలక్టర్లు దులీప్ ట్రోఫీ కన్నా ఇండియా 'ఎ' జట్టు కోసం పోటీలలో క్రీడాకారుల ప్రదర్శనకు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వడం ప్రారంభించారు. అయినప్పటికీ దులీప్ ట్రోఫీ టోర్నీ యువ క్రికెటర్‌లకు ఎక్కువ అవకాశాలను ఇవ్వసాగింది. వారిని ముందుగా జోనల్ జట్లు కోసం ఎంపిక చేసేవారు. వారు ఆ తరువాత కొందరు ప్రముఖ క్రికెటర్లతో కలసి ఆడే అవకాశం పొందేవారు. వెనుకటి తరంలోని ప్రముఖ క్రికెటర్లతో పాటు సునీల్ గవాస్కర్, దిలీప్ వెంగ్‌సర్కార్, మహమ్మద్ అజహరుద్దీన్, రాహుల్ ద్రవిడ్ వంటి లెజెండ్ క్రికెటర్లు దులీప్ ట్రోఫీ టోర్నమెంట్ ద్వారానే భారత జట్టులో స్థానం పొందారు. అయితే, బిసిసిఐ అందరినీ విస్మయపరుస్తూ 2015–16 క్యాలెండర్‌లో ఈ టోర్నమెంట్‌ను తొలగించింది. భారత జట్టు అంతర్జాతీయ పోటీల కార్యక్రమానికి అనుగుణంగా దేశీయ క్యాలెండర్‌ను రూపొందించే ప్రయత్నమే అది అని బిసిసిఐ వివరించింది. 2016 ప్రపంచ ట్వంటీ20 టోర్నీని భారత్ నిర్వహించనున్నందున దాని కోసం దులీప్ ట్రోఫీ టోర్నీని బిసిసిఐ బలి ఇచ్చిందన్న మాట. కాగా, దేశంలో పలు టెస్ట్ మ్యాచ్‌లను టీమ్ ఇండియా ఆడనుండడంతో క్రితం సంవత్సరం దులీప్ ట్రోఫీ టోర్నమెంట్ కొత్త అవతారం దాల్చింది. ఫ్లడ్‌లైట్ల వెలుగులో గులాబీ బంతితో నిర్వహించే టోర్నమెంట్‌లో లీగ్ పద్ధతిలో ఆడేందుకు మూడు జట్లను ఈ టోర్నీ కోసం సెలక్టర్లు ఎంపిక చేశారు. గులాబీ బంతితో దులీప్ టోర్నమెంట్ విజయవంతం అయింది. ఇది క్రీడా ప్రముఖులు ప్రశంసలు చూరగొంది కూడా. భారత జట్టులో ఒకప్పుడు త్రుటిలో స్థానం కోల్పోయిన, ఎనిమిది సార్లు ముంబయి జట్టు రంజీ ట్రోఫీ విజయాల్లో పాలుపంచుకున్న ప్రముఖుడు అమోల్ ముజుందార్ ఈ పింక్ బాల్ టోర్నీపై ప్రశంసల వర్షం కురిపించారు. 'నిరుడు అది విజయవంతం అయిందనే భావిస్తున్నాను. పింక్ బాల్ టోర్నమెంట్ చక్కగా ఉపయోగపడింది. ఆ టోర్నీ ద్వారా భారత జట్టుకు ఒక టెస్ట్ క్రీడాకారుడు – కుల్‌దీప్ యాదవ్ కూడా లభించాడు. మరి ఈ సంవత్సరం ఏమైందో నాకు తెలియదు' అని అమోల్ ముజుందార్ వ్యాఖ్యానించాడు. రానున్న సీజన్‌కు దులీప్ ట్రోఫీని మినహాయించడంపై బిసిసిఐ నుంచి తొలుత అధికారికంగా వివరణ ఏదీ రాలేదు. కాని బోర్డ్ అధికారి ఒకరి సమాచారం ప్రకారం దులీప్ ట్రోఫీ టోర్నమెంట్ వల్ల ఈ సీజన్‌లో పోటీల మధ్య విరామం అంతగా లభించి ఉండేది కాదు. ఈ టోర్నీలో రంజీ ట్రోఫీ టోర్నీ లీగ్ దశలో జట్లకు అదనంగా ఒక రోజు విశ్రాంతి పొందేందుకు అవకాశం వచ్చి ఉండేది కాదు. అయితే, అసలు టోర్నమెంట్ అస్తిత్వం గురించి బిసిసిఐ కచ్చితమైన నిర్ణయానికి రావలసి ఉంటుంది. అర్థ శతాబ్దికి పైగా విశిష్ట చరిత్ర ఉన్న దులీప్ టోర్నమెంట్ విషయంలో బిసిసిఐ తప్పటడుగులు వేయడం సమంజసం కాదు. తమకు లక్ష్యాలు నిర్దేశించుకోవడంలో క్రికెట్‌ను బిసిసిఐ గందరగోళానికి గురి చేస్తుండడమే కాకుండా ట్రోఫీక ఎవరి స్మారక చిహ్నంగా నామకరణం జరిగిందో ఆ ప్రముఖుడు దులీప్ సింహ్‌జీ వారసత్వాన్ని కూడా కించపరిచినట్లు అవుతుంది. మరొక టోర్నమెంట్ నిర్వహించడమే అవుతుందని బిసిసిఐ భావించిన పక్షంలో రంజీ ట్రోఫీ లీగ్ దశలో (గ్రూప్‌లలో అగ్ర స్థానం పొందిన జట్లలో ఒకదానికి దులీప్ ట్రోఫీని అందజేయవచ్చు. కనీసం ప్రతి సంవత్సరం టోర్నమెంట్ నిర్వహించేలా బిసిసిఐ చూడాలి. ఇది ఇలా ఉండగా, తాజా సమాచారం ప్రకారం, బిసిసిఐ కార్యనిర్వాహక వర్గంపై సుప్రీం కోర్టు వేసి నియమించిన 'పాలకుల కమిటీ' (సిఒఎ) బోర్డ్ చేసిన తప్పిదాన్ని సరి చేసింది. దులీప్ ట్రోఫీ నిర్వహణకు తగిన సమయాన్ని బిసిసిఐ చూడాలని సిఒఎ అధిపతి వినోద్ రాయ్, సభ్యులు డయానా ఎడుల్జీ నిర్ణయం తీసుకున్నారు. సిఒఎ నిర్ణయం హర్షణీయం. దులీప్ ట్రోఫీ టోర్నీని పునరుద్ధరించడమైంది, దీనికి సంబంధించిన వివరాలు రూపొందిస్తామని ఎడుల్జీ తెలియజేశారు. దులీప్ ట్రోఫీని రద్దు చేయవద్దని తాము బిసిసిఐకి సూచించామని, ఇది అత్యంత ప్రతిష్ఠాకరమైన టోర్నమెంట్ అయినందున దీనిని నిర్వహించవలసిందేనని ఎడుల్జీ పేర్కొన్నారు. ఈ క్రీడ పాలనా యంత్రాంగాన్ని సంస్కరించ దానికి దేశంలోని సర్వోన్నత న్యాయ స్థానం ఇటీవలి సంవత్సరాలలో స్వయంగా రంగంలోకి దిగి సిఒఎను నియమించిన విషయం విదితమే. విస్తృత ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కోర్టు ఈ నిర్ణయం తీసుకున్నది. కోర్టు లక్ష్యాలు శ్లాఘనీయమైనవి. పాలనా యంత్రాంగాన్ని క్షాళన చేయడం, సంస్కరణలను అమలు పరచడంలో పాలనా దిశారుల వల్ల కలిగిన విశ్వసనీయత లోటును పూడ్చడం, పరస్పర విరుద్ధ ప్రయోజనాలతో దెబ్బ తిన్న సంస్థను పునర్వ్యవస్థీకరించడం, అదుపు లేకుండా సాగుతున్న వాణిజ్యీకరణ అన్నవే కోర్టు లక్ష్యాలు. భారతదేశంలో క్రికెట్ ఆటను నిర్వహించడం ఒక సార్వత్రిక బాధ్యత అని సుప్రీం కోర్టు నిరుడు ప్రకటించింది. ఆ దశలో సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయ మూర్తి ఆర్ ఎం లోధా సారథ్యంలోని కమిటీ ఏర్పాటు కావడం, ఆ కమిటీ నిర్దేశక సిఫార్సులు అనేకం చేయడం జరిగింది. లోధా కమిటీ సిఫార్సులకు అనుగుణంగానే సిఒఎ ఏర్పాటు అయింది. ఇప్పుడు సిఒఎనే పూనుకుని దులీప్ ట్రోఫీ టోర్నీ నిర్వహణపై బిసిసిఐకి సూచన చేయడం గమనార్హం. ఇకనైనా బిసిసిఐ తీరు మారుతుందా?

విపత్తుగా మారుతున్న శబ్ద విస్ఫోటం



కంచర్ల శ్రీనివాస్

- కొన్ని నిశ్శబ్ద గాయాలుంటాయ్
- దేవునిపేరుతో రణగొణ ధ్వనులు
- సౌండ్ పొల్యూషన్‌పై జాగరణ అవసరం
- రాష్ట్ర వ్యాప్తంగా లక్ష గణపతి మండపాలు
- కాలుష్యంపై వచ్చిన చైతన్యం ధ్వనిపై కూడా రావాలి

ప్రమాదం శబ్ద ఉత్పాదకమే కాని..ప్రతి ప్రమాదం శబ్ద విస్ఫోటనం కాదు.. రక్తం గాయానికి చిహ్నం గాయం ప్రమాద నిర్ధారణం..కాని కొన్ని ప్రమాదాలు నిశ్శబ్దంగా యలు..అవి బతుకంతా నిశ్శబ్దం అవరిస్తాయ్.. ప్రమాదానికి గురైనట్లు తెలిసే సరికే గాయపడినట్లు గుర్తించే లోపే శబ్ద మాధుర్యం అలిగి వెళ్ళిపోతుంది..ఇక ఎప్పటికీ తిరిగిరాని వీడ్కోలిస్తుంది..నిన్ను నిశ్శబ్దంగా గాయపరిచి వినికిడి చంపేసిన హంతక డెసిబిల్స్ కత్తులెవరిని గుర్తుపడతావ్ ఎవరిపై ఫిర్యాదు చేస్తావ్..

మట్టిలో వానపాము అరుపును చీమ వినగలుగుతుంది.. చెవులు లేకున్నా చేప శబ్దాన్ని పసిగట్ట గలుగుతుంది...ఆ వినికిడి మాధుర్యాన్ని మహద్భాగ్యాన్ని మనం మనకు తెలియకుండానే కోల్పోతున్నాం.

జీవ పరిణామంలో మనిషికి తోక అంతరించిందని సైన్సు పాఠాల్లో చదువుకున్నాం.. ఆధునిక మానవుడికి రాబోయే దశకాల్లో బాహ్య చెవులు అంతరించిపోయే ప్రమాదముంది.. హెడ్ ఫోన్ లకు అలవాటు పడిన చెవులకు సాధారణ శబ్ద ధ్వని వినపడదు .. ఇరువైపులా ఎలాగూ హెడ్ ఫోన్ పరికరం ఉంటుంది కదా ఇక బాహ్య చెవులతో పనేం ఉంది.. పిలిచినా మాటవినా ఒకరికొకరికి వినపడదు అయితే సంజ్ఞ లు లేదంటే సెల్ ఫోన్ లో కాల్ చేసి హెడ్ ఫోన్ లో వినటమే...ఇది రాబోయే తరాలభవిష్యత్ దృశ్యం.

మనది హిందుత్వ దేశం కదా.. గణపతి ఉత్సవాలు మహ ఘనంగా జరుగుతున్నాయ్.. వీధికి రెండు మూడు వేదికలు దేశ వ్యాప్తంగా లక్షలాది విగ్రహాలు కొలువుతీరి పూజలందుకుంటున్నాయ్.... డీజీపీ అనురాగ్ శర్మ నివేదిక ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని పోలీస్ కమిషనరేట్ లు ఇతర జిల్లాల్లో 95 వేల విగ్రహాలు ఏర్పాటయ్యాయ్.. అనుమతి పొందిన చిన్నాచితకా వేదికలు మరో పదివేల వరకు ఉంటాయ్.. ఒక రాష్ట్రంలోనే లక్ష దాటితే దేశవ్యాప్త విగ్రహాల సంఖ్య ఎంతుంటుందో అంచనా వేయొచ్చు..

ఎకో ఫ్రెండ్లీ నినాదం ఏదారికేదారి బలపడటంతో గణపతి ఉత్సవాల్లో మట్టి విగ్రహాల వినియోగం అధికమయ్యింది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఒపి) ప్రతిమల స్థానంలో మట్టి విగ్రహాలను ప్రతిష్టించే విషయంలో అవగాహన గతం కన్నా హెచ్చించింది.. సంప్రదాయ మట్టి బొమ్మల వాడకం విషయంలో యువత



భాగస్వామ్యం అధికం కావటం వల్లే ఈ విప్లవాత్మక మార్పు సంభవించింది...

ఎక్కడైనా ఏ ఉత్సవాల్లోనైనా యువత స్పందనే అధికంగా ఉంటుంది.. యువజనం మమేకంతో ఉత్సవం ఉత్సాహమవుతుంది..ప్రత్యేకించి గణేష్ ఉత్సవాల నిర్వహణలో యువత పాత్రే కీలకం..

ఊర్లలో వినాయక ఉత్సవాల నిర్వహణ కమిటీలు వేయటం..వీధిలో ఒకరిని మించి ఒకరు ఎత్తైన విగ్రహాలు ఏర్పాటు చేయటం ఇందుకోసం చందాలు సేకరించటంలో యువత సందడి అంతా ఇంతా కాదు.

ఒక వైపు పిఒపి విగ్రహాల వినియోగంలో వైఖరి మార్చుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్న యువత సౌండ్ పొల్యూషన్ పై ఇంకా జాగృతం అవటంలేదు. ఉరకలెత్తే యువహోరుకు ఉత్సాహం డీజే సౌండ్ ల మోతమోగుతోంది. తీన్ మార్ దప్పుల్లో వీధుల చెవులకు చిల్లులుపడుతున్నాయ్..శబ్ద కాలుష్యం తో గాలి చెల్లా చెదురవుతోంది.. ప్రశాంతతపారిపోతోంది.

చెరువుల జలవనరులను కలుషితం చేయటం చేపలు ఇతర జలచరాలకు ప్రాణ హానిగా మారిన పిఒపి పై చైతన్యమైన యువత శబ్దకాలుష్య హానిపై కళ్ళు తెరవలేకపోతోంది. అధిక డెసిబిల్స్‌తో కూడిన శబ్దం సునితమైన చెవిపొరలను దెబ్బతీయటమేకాదు హృద్రోగులకు, వృద్ధుల ఆరోగ్యాలకు చేటు తెస్తుందని పక్షులు కీటకాలను భయకంపితం చేస్తుందన్న వాస్తవం గ్రహించలేకపోతున్నారు.

శాస్త్ర వేత్తల పరిశోధనల మేరకు.శబ్ద ధ్వని సెకనుకు 1130 అడుగులు (గంటకు 770 మైళ్ళు) వేగంతో ప్రయాణిస్తుంది...సాధారణంగా మనం మాట్లాడే సమయంలో శబ్దధ్వని 60 డెసిబిల్స్ గా ఉంటుంది..80 డెసిబిల్స్ దాటే ధ్వని అయినా చెవులకు హాని చేస్తుంది.ఒక నిమిషం కన్నా ఎక్కువ సేపు అధిపెద్ద ధ్వనిని గుర్తెతే మన చెవులు వినికిడి శక్తి కోల్పోతాయ్. వీధుల్లో ఏర్పాటు చేస్తున్న డీజేల్లో ఒక సౌండ్ బాక్స్ నుండే 180 డెసిబిల్స్ శబ్దం విడుదల అవుతుంది. చెవుల్లో దూర్చుకునే అధిక హెర్ట్జ్ ల శబ్దం హై వోల్టేజ్ ఉల్లాసాన్నిస్తుంది.. ఆ కిక్ శబ్దాన్ని నిశ్శబ్దంగా మారుస్తుంది. అధిక ధ్వనిని కోరుకొని మౌన శబ్దాన్ని కొనితెచ్చుకోకండి.మితంగా మట్లాడటమే కాదు సమాజ హితంగా వ్యవహరించాలి. ఒకరేసం అభ్యుదయం పయనిస్తోందంటే తన దేహంలో యువరక్తం అధికంగా ఉన్నట్టు.పాతకు భిన్నంగా వ్యవహరించటం కొత్తగా ఆలోచించటం కొంగొత్త ఆవిష్కరణలు చేయటం యువతకే సాధ్యం. శబ్దకాలుష్యమ్ పై కూడా ప్రకృతిహిత, పర్యావరణ సహిత కొత్త సంతకం చేయాల్సిన బాధ్యత ఉంది

చరిత్రలో ఈరోజు

ఆగస్టు 31

జననాలు

1864: ఆదిభట్ల నారాయణదాసు, హరికథా పితామహుడు.

1923: చెన్నమనేని రాజేశ్వరరావు, రాజకీయనేత

1925: ఆరుద్ర, కవి, గేయరచయిత, సాహితీవేత్త, కథకుడు,

1932: రావిపల్లి నారాయణరావు, 80 కథలు రాశారు.

1934: రాజశ్రీ, సినిమా పాటల రచయిత.

1969: జవగళ్ శ్రీనాథ్, భారత క్రికెట్ జట్టు మాజీ క్రీడాకారుడు.


మరణాలు

2014: బాపు, ప్రముఖ చిత్రకారుడు, సినీ దర్శకుడు.

ఆదిభట్ల నారాయణదాసు


అజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు (ఆగష్టు 31, 1864–జనవరి 2, 1945) ప్రముఖ హరికథా కళాకారుడు, సంగీతం,సాహిత్యం మరియు నృత్యాల మేళవింపుతో హరికథ ప్రక్రియను సృజించి హరికథా పితామహ అనే బిరుదంతో ప్రఖ్యాతిగాంచారు. సంస్కృతాంధ్రాలలో అనేక రచనలు చేసిన రచయిత, కవి, బహుభాషా కోవిదుడు, తాత్వికుడు. తెలుగునాటనే కాక ఇతర రాష్ట్రాలలో కూడా హరికథా ప్రదర్శనలిచ్చి, ప్రజల మన్ననలను పొందిన కళాకారుడాయన. శ్రీమద్ మరియు అజ్జాడ పదాలు కలిపి శ్రీమదజ్జాడ నారాయణదాసు గురువునకు వందనములు చెప్పడం హరికథారంభంలో ఇప్పటికీ కళాకారులు పాటిస్తున్న సంప్రదాయం. తెలుగు, సంస్కృతం, తమిళం, హిందీ, బెంగాలీ, ఉర్దూ, ఆంగ్లం, అరబ్బీ, పారశీకం భాషలలో ఆయన ప్రావీణ్యం సంపాదించాడు.

ఆరుద్ర



తెలంగాణా పోరాట ఇతివృత్తంతో రాసిన త్వమేవాహం (1949) కావ్యం చదివి ఇక నేను పద్యాలు రాయక పోయినా పరవాలేదు అని మహాకవి శ్రీశ్రీ ప్రశంస పొందిన ఆరుద్ర (ఆగస్టు 31, 1925 – జూన్ 4, 1998) పూర్తిపేరు భాగవతుల సదాశివశంకర శాస్త్రి. శ్రీశ్రీ తర్వాత యువతరంపై ఎక్కువ ముద్రపడిన కవిగా పేరు పొందిన ఆరుద్ర అభ్యుదయకవి, పండితుడు, పరిశోధకుడు, నాటకకర్త, విమర్శకుడు.12 ఈయన భార్య శ్రీ.రామలక్ష్మి కూడా ప్రముఖ తెలుగు రచయిత్రి. క్విట్ 1947–48 లో చెన్నై నుంచి వెలువడే ప్రముఖ వారప త్రిక 'ఆనం దవాణి'కి సంపాదకుడిగా ఉన్నారు. ఈ పత్రికలో శ్రీశ్రీ, ఆరుద్ర వ్రాసిన కవితలు అప్పట్లో తీవ్ర సంచలనం సృష్టించాయి. అభ్యుదయ రచయితల సంఘం (అరసం) వ్యవస్థాపకుల్లో ఒకడైన ఆరుద్ర ఆ సంస్థ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడు.

బాపు



బాపు (డిసెంబరు 15, 1933–ఆగస్టు 31, 2014) తెలుగునాట పేరెన్నికగన్న బహుముఖ ప్రజ్ఞాశాలి. బాపు గీత, బాపు వ్రాత తెలుగువారి సంస్కృతిలో భాగమయ్యాయి. బాపు చిత్రం ప్రచురించని తెలుగు పత్రి కలు అరుదు. ఆయన వేసిన కార్టూన్లు, పుస్తకాల ముఖచిత్రాలూ లెక్క పెట్టడం కష్టం. బాపు బొమ్మ అనే మాట ఈరోజు చిత్రకళకి వాడుతారు, అందాల భామను వర్ణించడానికి వాడుతారు. బాపు బొమ్మల గురించి ప్రసిద్ధి గాంచిన కవి ఆరుద్ర పద్య రూపంలో తన కవితల పుస్తకములో హృద్యంగా వర్ణించిన తీరు చిరస్మరణీయమైనది ఒకటుంది. కొంటెబొమ్మల బాపు, కొన్ని తరముల సేవ, గుండె ఊయలలూపు, ఓ కూనలమ్మ!

ఈయన చేతివ్రాతకూడ బాపు ఫాంటుగా అలరిస్తోంది. అందమయిన చేతిరాతకి అందరికి గుర్తొచ్చే ఫాంటు ఇదే అవటం అతిశయోక్తి కాదు. క్షుప్తంగా ఈయన గీసిన బొమ్మని సంతకం లేకపోయినా, తీసిన సినిమాలో దర్శకుడిగా ఈయన పేరు చూడక పోయినా చప్పున ఎవర యినా ఇది గీసింది, తీసింది బాపూ అని గుర్తించగలిగేటంత విలక్షణ మయిన శైలి ఈ ప్రతిభావంతుడి సొత్తు.

రాజకీయ చైతన్యం కొరవడ్డ వడ్డెరలు

ఇంద్రసేన్ అలకుంట్ల: 88971 861111

- ఎస్టీల్లో చేర్చాలంటూ ఉద్యమం
- కులానికి దొంగతనం అంటగడతారా !
- క్రిమినల్ ట్రైబ్స్‌లో 36 సంచార జాతులు
- బ్రిటీష్‌కాలం నాటి చట్టాలు ఇంకానా?
- కులవృత్తి మిగిల్చిన చేదు ఫలితం

రాజకీయంగా చైతన్యవంతులై, వడ్డెలు సంఘటితమై ఓటు బ్యాంక్‌గా మారితే తప్ప వడ్డెర్ల స్థితిగతులు మారేట్టుగా లేవు. ఆర్థికంగా ,సామాజికంగా వెనుకబడిపోయి సంచార జాతులుగా మిగిలిన వడ్డెరల ...యస్టీలుగా గుర్తించాలంటూ దశాబ్దాలుగా ఆందోళనలు జరుగుతున్నా ప్రభుత్వాలేవీ పట్టించుకోలేదు. పైగా వడ్డెర కులాన్ని దొంగలుగా , నేరస్త తెగలుగా, కులాలని పేర్కొనడం దారుణం. గతంలో ఏదో సందర్భంలో బ్రిటీష్ పాలకులు చేసిన చట్టాలను మార్పు కోకుండా ఇప్పటికీ వారిని దొంగలుగానే గుర్తిస్తున్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 70 ఏళ్ళు గడిచినా.. భారతీయ సమాజంలో కులవ్యవస్థ మిగిల్చిన చేదు ఫలితాలో హేయమైన విషయం ఇది. బ్రిటీష్ కాలంలోనే నేర ప్రవృత్తి గల తెగల చట్టం 1871 లో వచ్చింది. ఈ చట్టం ద్వారా కొన్ని కులాలు, తెగలపై నేరస్తులుగా ముద్రవేశారు. ఇందులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల్లో 36 సంచారజాతులు ఉన్నాయి. నాటినుండి నేటివరకు ఎక్కడ చిన్న దొంగతనం జరిగినా వీళ్లనే పట్టుకొని వెతుకుతున్నారు. ఖాకీ సమాజం వీరిపట్ల చూపే వివక్షతను వీరిలో నేర ప్రవృత్తికి ఆజ్యం పోసినట్లైంది. ఈ కుటుంబాలలో సుఖసంతోషాలు లేవు. అసలు ఈజాతుల్లో పుట్టడమే మహాపాపంగా మారింది. పుట్టిన పాపానికి నేరస్తుడనే నిందభరించాల్సివస్తోంది.

అసలు క్రిమినల్ ట్రైబ్ చట్టం ఏవిధంగా వచ్చిందో ఒకసారి మనం పరిశీలిస్తే.... అవి రాజుల కాలం . ఆకాలం నుండే సంచార జాతులకు ఎనలేని గౌరవం ఉండేది. రాజులకోటలోకి మరేజాతి వెళ్ళనంతగా సంచారులు నేరుగా వెళ్ళే వెసులుబాటు ఉండేది. రాజులు కథలు వినాలన్నా, తోలుబొమ్మలాటలు చూడాలన్నా.. తన మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలన్నా సంచార జాతులను పిలిపించుకొని వారిచేత నాటకాలు వేయించుకొని మానసిక ఉల్లాసాన్ని పొందేవారు. ముఖ్యంగా వడ్డెరలు ... రాజులకే కాదు ఆ రాజ్యంలోని సామాన్య ప్రజలవరకు అందరికి అవసరం... ఆయా ఊర్లలో ఇళ్లను కట్టాలన్నా, బావులు త్రవ్వాలన్నా, కాలువలు, చెరువులు తీయాలన్నా రాజులనుండి వ్యవసాయ కుటుంబాల వరకు.. ఆఖరికి ఇంటికి సరిపడా నీటిని వాడుకునేందుకు చేదబావులు తీయించుకునేవారు సైతం వడ్డెర్లనే సంప్రదించేవారు. ఎందుకంటే వడ్డెర్లు అందులో నిష్ణాతులు, బావులను ఎక్కడ తవ్వితే నీరు పడుతుందో...చెప్పే ప్రతిభావంతులు వడ్డెర్లు కాబట్టి అందరు వడ్డెర్లతోనే ఆయాగ్రామాల్లో అనుబంధం ఉండేది. అయితే రాజులు పోయారు.. రాజ్యాలు పోయాయి. బ్రిటీషోడు వచ్చిండు. మన బతుకును ముంచిండు.

బ్రిటీష్ వారు వచ్చాకా రెవెన్యూ సిస్టంలో మార్పులు వచ్చాయి.

దీంతో రైతాంగం బావులను త్రవ్వించడం మానేసారు. ఎందుకంటే పండినదాట్లో కాస్తో కూస్తో ఉంటే బ్రిటీష్ వాడికి పన్నులు కట్టడానికి పోయేది. అప్పుడు చెతికి పనిలేదు. ఆకలి. ఏం చేయాలి. దొంగతనాలు చేయడం మొదలు పెట్టారు. చిన్న చిన్న దొంగతనాలే కదా.. పెద్ద దొంగతనాలు చేయడం మొదలు పెట్టారు. అంటే ఎవరింట్లోనో కాదు.. బ్రిటీషోళ్లదగ్గరే.. వ్యాగన్లలో ధాన్యంపోతుంటే ఏదో స్టేషన్‌లో ఆగుతుంది. అప్పుడు దానిపైకి తాళాలు పగులగొట్టి మనిషికో ధాన్యం బస్తాను ఎత్తుకొని పారిపోయేవారు . ఇందుకే క్రిమినల్ ట్రైబ్స్ అని పేరు పెట్టారు. అంతకు ముందు సంచార జాతులుగా ఉన్న



వడ్డెర్లు క్రిమినల్ ట్రైబ్స్ అనే పేరుపడింది అప్పుడే. బ్రిటీష్‌వాన్ని వస్తువులను దొంగ తనాలు చేశారు తప్పా ఊళ్లోవాళ్ల దగ్గర చేయలేదు. కానీ ఈదొంగతనాలను అరికట్టేందుకు క్రిమినల్ ట్రైబ్స్ అనే ఒక యాక్ట్ (చట్టం)ను 1871లో తెచ్చారు. ఒకరు, ఇద్దరు దొంగతనాలు చేస్తే వారి కులానికి మొత్తం ఆ పేరుపడిపోయింది. దొంగతనం చేస్తే ఇప్పటికి పోలీస్ స్టేషన్‌లో నీకులమేందని అడుగుతుంటారు. అంటే కులాన్ని బట్టి వారి స్వభావం ఉంటుందని పోలీసుల అంచనా వేస్తారు. పఠాన కులంవారు దొంగతనాలు చేస్తున్నారని ఎవిడెన్స్ ఉందని పోలీస్ జనరల్ గవర్నర్‌కి లేఖరాస్తే క్రిమినల్ ట్రైబ్‌గా డిక్లేర్ చేయమని చెప్పాడు. అంటే వీరికి దొరికింది 10 మంది. ఇక పఠాన్లను ఎక్కడున్న క్రిమినల్ ట్రైబ్ కింద లెక్కగట్టారు. అంటే ఒకసారి గవర్నర్ జనరల్‌గారు దానిపై సంతకం చేయడంతో ఇదే భయమైంది. తిరగడానికి వీలులేదు. ఎవరో ఒకరు ఇద్దరు చేసిన పనికి జాతి జాతంతా నిందమోస్తూ.. స్వేచ్ఛను కోల్పోయింది. ఎక్కడెక్కడ వడ్డెర్లు ఉన్నారో పట్టుకొండని పోలీస్ జనరల్ ఆజ్ఞాపిస్తే అందరిని పట్టుకొచ్చి చుట్టూ కంచేసి అందులో ఉంచడం జరిగింది. దీనినే క్యాంప్‌లు అనేవారు. అంటే అరెస్టుఅయినప్పుడే కాదు. ఎక్కడైనా సరే వడ్డెర అని పట్టుకొచ్చి దానికి చాలు తీసుకొచ్చి క్యాంప్‌ల్లో వేసేవారు. కాని వడ్డెర్లను ఊరికే ఉంచడం ఎందుకని రైల్వేలైన్లను, రోడ్లను బలవంతంగా వేయించారు. కూలీలేదు.. ముక్కిపోయిన జొన్నలను ఉప్పే జావలనుకునేవారు. ఇది బరించలేక చాలాసార్లు బ్రిటీష్ వారిపై దాడులు చేశారు. తప్పించుకుపోవడానికి చాలా ప్రయత్నాలు చేశారు. అలా బ్రిటీష్ వారిపై మొట్టమొదటి సారిగా పోరాటం చేసినవారు వడ్డెరలు . ఫిజికల్‌గా పోరాటం చేసింది సంచార జాతులు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర ఇంతవరకు ఎవరు గుర్తించలేదు. పూర్తిగా నష్టపోయింది కూడా వీరే. కానీ ఎక్కడా రాయలేదు. వీరిగురించి ఎవరు చెప్పలేదు. కాని జవహర్‌లాల్ నెహ్రూ ఒక్కడు మాత్రం క్రిమినల్ ట్రైబ్ అయినప్పటికీ మనమంతా ఒక్కటేగా.. భారతీయులమేగా క్రిమినల్ ట్రైబ్ అనటం బాగాలేదన్నారు. కాని రాజ్యాంగం రాసేటప్పుడు క్రిమినల్ ట్రైబ్ అన్నమాటలేదు. మనగురించి మాట్లాడేవారులేరు. ఇప్పుడు ఏమైనా కావాలంటే రాజ్యాంగంలో క్రిమినల్ ట్రైబ్ పేరులేదు. నొమాడిక్ ట్రైబ్ అనేవాడు లేడు. పోని క్రిమినల్ ట్రైబ్ ఉన్నాడంటే వాడులేడు. కాబట్టి రిజర్వేషన్‌కు అర్హులుకారు. దానికి ఇప్పుడు రాజ్యాంగాన్ని మార్చాల్సిన అవసరముంది. అది చాలా పెద్ద క్రమం. ఎంత పెద్ద పోరాటం చేస్తూ, ఊరికి బయట తిరుగుతూ, పోలీసులనుండి తప్పించుకుంటూ, రాత్రిళ్ళు బండి కట్టుకొని భార్యపిల్లలతో ఊరూరు తిరుగుకుంటూ దశదశంగా బతికారు. ముఖ్యంగా వడ్డెర్లు బాంబులను పెట్టి రాళ్లను పగులగొట్టేవారు. వీరు గ్రామానికి సమాజానికి బయట ఉంటారు . గ్రామంలో భాగం కాదు, గ్రామపంచాయితీలో మెంబర్లు కారు. పంచాయితీ రూల్స్ వీరికి వర్తిస్తాయి. కులపంచాయితీలు వేరే. గ్రామానికి బయట ఉంటారు కాబట్టి, సమాజంలో సంబంధం ఉండదు కాబట్టి ఎటు గుర్తింపుకానివారిగ అయ్యారు. వడ్డెర చరిత్ర మొత్తం దురదృష్ట కరమే. డీస్టిక్ట్ ఫ్లాస్‌మూవ్‌మెంట్‌లోకి వడ్డెర్లు కూడా వస్తారు. కాని ఆసమయంలో ఎవరు చదువుకొని లేరు. ఒకవేళ సెటిల్ అవ్వలేదు. 1946 లో రాజ్యాంగం రాసే కమిటీ వేసేటప్పుడు, డిప్రెస్ట్ క్లాస్ వారిని సెపరేట్ క్యాటగిరి కింద చూడాల్సిన అవసరముందన్నారు ఒక కమిటీ వేశారు. కాని ఎవ్వరు వీరి గురించి మాట్లాడలేదు.. అడగలేదు. వెన్నెలకంటి రాఘవయ్య టంగుటూరి ప్రకాశం పంతులుకు పిఏ. ఆయన మాత్రం క్రిమినల్ ట్రైబ్స్ గురించి స్టడీ చేసి నాలుగైదు రిపోర్టులు తయారు చేశారు. స్వతంత్య్ర గవర్నమెంట్‌కు ఇచ్చి ఎస్టీల్లో చేర్చాలని సూచించారు. కాని అది అమలవలేదు. నేటికీ వడ్డెర్లు యస్టీల్లో చేర్చాలన్న పోరాటం కొనసాగుతూనే ఉంది.

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha,
Plot.No.185, MCH no. 258/1/185, Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: editpage@suryaa.com



నేను మౌనంగా ఉంటే ఇన్ఫోసిస్‌కు నష్టం జరిగి ఉండేది: నారాయణమూర్తి

న్యూఢిల్లీ: తాము స్థాపించిన ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ తిరిగి తలెత్తుకు నిలుస్తుందని, సంస్థకు తిరిగి మంచి రోజులు వస్తాయని, నందన్ నిలేకని రాకతో మంచే జరుగుతుందని సంస్థ సహ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణమూర్తి వ్యాఖ్యానించారు. సంస్థలో జరుగుతున్న అన్యాయాలు, నిర్వహణా లోపాలపై తాను నోరెత్తకుండా ఉండివుంటే పెను నష్టం జరిగి వుండేదని ఆయన అన్నారు. గత డైరెక్టర్ల బోర్డు సంస్థను విజయవంతంగా నడిపించడంలో పూర్తిగా విఫలమైందన్నది తన అభిప్రాయమని, ఇన్ఫీలో పెట్టుబడులు పెట్టిన సంస్థాగత ఇన్వెస్టర్లను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో మూర్తి వ్యాఖ్యానించారు.

ఇప్పుడిక నందన్ నిలేకని వచ్చారని, అందరమూ హాయిగా నిద్రించవచ్చని, ఆయనకు అపారమైన నిర్వహణా అనుభవం ఉందని, ఇన్ఫీని ఎలా ముందుకు తీసుకువెళ్లాలో, ప్రపంచ స్థాయి నాణ్యతతో ఎలా అభివృద్ధి చేయాలో ఆయనకు తెలుసునని చెప్పారు. నందన్ ఆధ్వర్యంలో సంస్థ మరింత ఉన్నత స్థితికి వెళుతుందని అన్నారు. కాగా, నందన్ నిలేకని కూడా ఇన్ఫీని స్థాపించిన వారిలో ఉన్నారన్న సంగతి తెలిసిందే. ఆధార్ ప్రాజెక్టు కోసం సంస్థను వీడిన ఆయన, సంస్థ కష్టాల్లో ఉన్న వేళ తిరిగి నాయకత్వం వహించేందుకు ముందుకు వచ్చారు.


బిజినెస్

30-8-2017 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	31,187.25
గరిష్ఠం	31,494.61
కనిష్ఠం	31,121.63
ముగింపు	**31,646.46**
మార్పు (పా)	258.07
మార్పు (శా)	0.87

నిఫ్టీ	
ఆరంభం	9,859.50
గరిష్ఠం	9,909.45
కనిష్ఠం	9,850.80
ముగింపు	**9,884.40**
మార్పు (పా)	88.35
మార్పు (శా)	0.90

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,275.44	+93.38	+0.92
S&P BSE SENSEX Next 50	33,833.54	+546.95	+1.64
S&P BSE 100	10,289.81	+105.30	+1.03
S&P BSE MidCap	15,505.84	+228.19	+1.49

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
BFUTILITIE	372.05	+47.85	+14.76
JPASSOCIAT	23.90	+2.65	+12.47
BOMDYEING	104.40	+10.80	+11.54
UJJIVAN	358.15	+33.05	+10.17
ADANIPOWER	32.25	+2.50	+8.40

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
RELIGARE	53.55	-0.90	-1.65
MINDTREE	463.35	-7.65	-1.62
AIAENG	1287.25	-18.40	-1.41
TECHM	425.65	-5.85	-1.36
M&M	1360.10	-17.60	-1.28

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
BOMDYEING	104.40	53.93	5269507
L&TFH	196.95	50.39	2570138
JPASSOCIAT	23.90	41.67	17946400
UJJIVAN	358.15	39.91	1143722
KAJARIACER	707.30	38.86	540979

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.7382	యూరో	75.2876
యన్	57.6300	పౌండ్	83.1465

రూ. 1000 నోటు ఆలోచన లేదు

స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం

- వెల్లడించిన ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్
- మీడియాలో వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలని వెల్లడి
- జీఎస్టీ వసూళ్లలో దుమ్మురేపిన భారత్
- లక్ష్యాన్ని మించామన్న జైట్లీ
- పడిపోయిన బంగారం ధర
- పెట్రోలుపై సుంకం తగ్గబోదన్న ధర్మేంద్ర



న్యూఢిల్లీ: తాజాగా ఆర్బీఐ 200 రూపాయల నోటు, 50 రూపాయల నోట్లను మార్కెట్ లోకి విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 1000 రూపాయల కొత్త నోట్లు మళ్లీ మార్కెట్ లోకి రానున్నాయంటూ సోషల్ మీడియాలో వుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇవి వైరల్ గా మారడంతో కేంద్ర ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ మాట్లాడుతూ, వెయ్యి రూపాయల నోట్లను తిరిగి ప్రవేశపెట్టే ఆలోచనలేదని అన్నారు. ఈ మేరకు జాతీయ మీడియాలో వస్తున్న వార్తలు వాస్తవాలు కాదని ఆయన చెప్పారు.

దుమ్మురేపిన జీఎస్టీ వసూళ్లు: తొలి నెలలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లలో రికార్డు నమోదైంది. ప్రభుత్వం రూ.91 వేల కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా జూలైలో ఏకంగా రూ. 92,200 కోట్లు వసూలైనట్టు ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ తెలిపారు. మొత్తం 59.57 లక్షలమంది రిజిస్టర్డ్ పన్ను చెల్లింపుదారుల్లో 38.38 లక్షల మంది ఇప్పటి వరకు జీఎస్టీ రిటర్న్ దాఖలు చేసినట్టు తెలిపారు. ఆలస్యంగా పన్ను చెల్లించే వారికి రోజుకు రూ.100 చొప్పున లెవీ విధించనున్నట్టు మంత్రి హెచ్చరించారు. మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి ఈ వివరాలు వెల్లడించారు.

పెట్రోల్‌పై సుంకం తగ్గించేది లేదు: పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల నేపథ్యంలో వాటిపై ఎక్సైజ్ డ్యూటీ తగ్గించేది లేదని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టంచేశారు. అవసరమైనప్పుడు ఈ అంశాన్ని పరిశీలిస్తామని పేర్కొన్నారు. దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు అనేది ప్రభుత్వం చేతిలో లేదని, అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా అవి మారుతుంటాయని పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలను రోజువారీ సవరించడం మొదలుపెట్టాక వాటి ధరలు భారీగా పెరిగిన సంగతి తెలిసిందే. పెట్రోల్ ధర రూ.6, డీజిల్ ధర రూ.3.68 వరకు పెరిగింది. ధరల పెరుగుదల నేపథ్యంలో ఎక్సైజ్ డ్యూటీ తగ్గిస్తారా? అన్న ప్రశ్నకు మంత్రి పై విధంగా స్పందించారు. కాగా, 2010 నుంచి పెట్రోల్, 2014 నుంచి డీజిల్ ధరలపై కేంద్రంనియంత్రణ ఎత్తివేసింది.

పడిపోయిన బంగారం ధర: పసిడి ధర బుధవారం మాత్రం పది గ్రాములకు ఏకంగా రూ.350 తగ్గిపోయి, రూ.30,100గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ తగ్గడం, స్థానిక బంగారు ఆభరణాల వ్యాపారుల నుంచి కొనుగోళ్లు లేకపోవడంతో బంగారం ధర పడిపోయిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. మరోవైపు వెండి కూడా పసిడి బాటలోనే పయనించి ఈ రోజు రూ.500 తగ్గి, కేజీ వెండి ధర 40,600కు చేరింది. గ్లోబల్ మార్కెట్లో పసిడి ధరలు 0.07 శాతం తగ్గి ఔన్సు 1,308.60 డాలర్లకు చేరింది. వెండి ధరలు 0.43 శాతం పడిపోయి ఔన్సు 17.35 డాలర్లుగా నమోదైంది.

జీఎస్టీ ఎఫెక్ట్.. లాభాల్లో స్టాక్ మార్కెట్లు: నిన్నటి ట్రేడింగ్ లో నష్టాలను చవిచూసిన భారతీయ స్టాక్ మార్కెట్లు నేడు లాభాల బాట పట్టాయి. అంతర్జాతీయంగా సానుకూలతలు ఉండటంతో... ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపారు. జీఎస్టీ వసూళ్లు అంచనాలకు మించి రావడం కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్ ను బలపరిచింది. ఈ నేపథ్యంలో సెన్సెక్స్ 258 పాయింట్లు లాభపడి 31,646కు ఎగబాకింది. నిఫ్టీ 88 పాయింట్లు పెరిగి 9,884కు చేరుకుంది. బాంబే స్టాక్ ఎక్స్ ఛేంజ్ లో బీఎఫ్ యుటిలిటీస్ లిమిటెడ్, జైప్రకాశ్ అసోసియేట్స్, బాంబే డయింగ్, ఉజ్జీవన్ ఫైనాన్షియల్ సర్వీసెస్, అదానీ పవర్ షేర్లు లాభపడగా... మైండ్ ట్రీ లిమిటెడ్, రెలిగేర్ ఎంటర్ ప్రైజెస్, కేర్ రేటింగ్స్, సింగేనే ఇంటర్నేషనల్ లిమిటెడ్, ఏఐఏ ఇంజినీరింగ్ తదితర షేర్లు నష్టాలను చవి చూశాయి.

సీ ఫుడ్ పార్క్ కోసం రూ. 466 కోట్లు

న్యూఢిల్లీ: వచ్చే సంవత్సరం మార్చి నాటికి తొలి దశ సీ ఫుడ్ పార్క్‌లో పెట్టుబడులు పెట్టేందుకు 12 సంస్థలు అంగీకరించాయని ఒడిశా ప్రభుత్వం తెలిపింది. మొత్తం రూ. 466 కోట్ల ఇన్వెస్ట్‌మెంట్ ప్రతిపాదనలు వచ్చాయని, ఫాల్కన్ మెరైన్ ఎక్స్‌పోర్ట్స్ సంస్థ అతిపెద్ద యూనిట్ ను రూ. 78 కోట్లతో పెట్టనుందని, దీని ద్వారా 4 వేల మందికి పైగా ఉపాధి పొందనున్నారని పేర్కొంది. వచ్చే ఐదు సంవత్సరాల వ్యవధిలో మొత్తం రూ. 20 వేల కోట్లను పెట్టుబడిగా ఆకర్షించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్టు ఒడిశా రాష్ట్ర పరిశ్రమల విభాగం ముఖ్య కార్యదర్శి సంజీవ్ చోప్రా వెల్లడించారు. మత్స్య సంపద అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడివుందని, ప్రపంచ స్థాయి సౌకర్యాలతో ఈ పార్కు ఏర్పాటవుతుందని తెలిపారు.

మరో 30 శాతం వరకూ

తగ్గనున్న మొబైల్ బిల్స్

- గణనీయంగా పెరిగిన పోటీ
- జియో రాకతో తగ్గిన ధరలు
- వచ్చే సంవత్సరం మరింత కిందకు
- అంచనా వేస్తున్న విశ్లేషకులు



న్యూఢిల్లీ: 1990వ దశకం చివర్లో సెల్ ఫోన్ వాడారా? అప్పుడు ఎంత బిల్స్ కట్టారో గుర్తుందా? అవుట్ గోయింగ్ కాల్ చేస్తే ఎస్టీడీ బిల్లులతో సమానంగా చెల్లించారు కదా? ఇన్ కమింగ్ కాల్స్ వచ్చినా నిమిషానికి పది రూపాయల వరకూ చెల్లించుకున్నారన్న విషయం మదిలో ఉందా? అయితే, అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక సాంకేతికత, టెలికం రంగ విస్తరణతో ప్రతియేటా మొబైల్ బిల్స్ తగ్గుతూ వచ్చాయి. ఇటీవలి కాలంలో ఏర్పడిన టెలికం కంపెనీల మధ్య పోటీ, డేటా, వాయిస్ సేవలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తెచ్చింది.

ఇక వచ్చే సంవత్సరం 25 నుంచి 30 శాతం వరకూ ఫోన్ బిల్స్ తగ్గుతాయని ఇండస్ట్రీ నిపుణులు అంచనా వేస్తున్నారు. గడచిన సంవత్సర కాలంలో బిల్స్ 25 నుంచి 32 శాతం వరకూ తగ్గగా, డేటా వాడకంపై చెల్లిస్తున్న మొత్తం ఏకంగా 60 శాతం వరకూ తగ్గింది. ఇందుకు ఓ రకంగా రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ కు కృతజ్ఞతలు చెప్పుకోవాల్సిందే. జియో అత్యంత తక్కువ ధరలకు సేవలందిస్తున్న వేళ, ప్రధాన పోటీదారులైన భారతీ ఎయిర్ టెల్, వోడాఫోన్, ఐడియాలు కూడా ధరలను తగ్గించక తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది.

కాగా, ప్రస్తుతం కొనసాగుతున్న ధరాయుద్ధంతో టెలికం కంపెనీలు అప్పుల్లో కూరుకుపోతున్నాయని, అయితే, ఈ పరిస్థితికి ఇప్పట్లో అడ్డుకట్ట పడే సూచనలు కూడా కనిపించడం లేదని కాయ్ (సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) డైరెక్టర్ రాజన్ మ్యాథ్యూస్ వ్యాఖ్యానించారు. టెలికం ఇండస్ట్రీ ఒత్తిడిలో ఉన్నా ధరలు తగ్గుతాయని అంచనా వేశారు. 2017లో నెలసరి సగటు బిల్లు ఈ సంవత్సరం రూ. 240 నుంచి రూ. 280కి చేరిందని వ్యాఖ్యానించిన డెల్లాయిట్ హాస్కిన్స్ అండ్ సెల్స్ ఎల్ఎల్పీ విశ్లేషకుడు హేమంత్ జోషి, ప్రస్తుతమున్న పోటీతో బిల్స్ మరింతగా తగ్గుతాయని చెప్పారు.

ఇదే అభిప్రాయాన్ని వెల్లడించిన కన్సల్టింగ్ సేవల సంస్థ కేపీఎంజీ, మరో ఆరేడు నెలల్లో మొబైల్ బిల్స్ 30 శాతం మేరకు తగ్గుతాయని అంచనా వేసింది. కేవలం రూ. 250 నుంచి రూ. 500లోపే నెలవారీ ప్యాకేజీలను ఎన్నుకుని రోజుకు 8 గిగాబైట్ల వరకూ డేటాను వాడుకునే సదుపాయం స్మార్ట్ ఫోన్ యూజర్లకు దగ్గర కానుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 2016లో ఒక గిగాబైట్ డేటాకు రూ. 250 వరకూ ధర ఉండగా, ప్రస్తుతం అది రూ. 50కి దిగువకు చేరిందని గుర్తు చేస్తున్నారు. జూన్ 2016లో 20 కోట్ల గిగాబైట్ల డేటాను కస్టమర్లు వాడగా, మార్చి 2017కు అది 1300 కోట్లకు చేరిందని తెలిపారు. కాగా, ధరల తగ్గింపుతో భారతీ ఎయిర్ టెల్ సంస్థ జూన్ తో ముగిసిన త్రైమాసికంలో 75 శాతం మేరకు నిరకలాభాలను కోల్పోయిన సంగతి తెలిసిందే. ఓడాఫోన్ ఆదాయం 8.3 శాతం తగ్గింది.

లగ్జరీ కార్లపై పన్నుల పెంపు వద్దు: ఆడి



హైదరాబాద్: ఇప్పటికే కార్ల పరిశ్రమ నుంచి వసూలు చేస్తున్న పన్నులు అధికంగా ఉన్నాయని, ఈ దశలో లగ్జరీ కార్లపై వసూలు చేస్తున్న వస్తు సేవల పన్ను శ్లాబ్‌ను 15 నుంచి 25 శాతానికి పెంచడం వల్ల తాము తీవ్ర నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆడి ఇండియా వ్యాఖ్యానించింది. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని సంస్థ భారత హెడ్ రహిల్ అన్సారీ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. భారత్ లో లగ్జరీ కార్ల మార్కెట్ చాలా చిన్నదని, మొత్తం కార్ మార్కెట్‌లో 10 శాతం కూడా లేదని గుర్తు చేసిన ఆయన, ఈ విభాగంలో మరిన్ని రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు.

స్పానిష్ ఆర్టిస్ట్‌తో గణేశునికి జీవం



హైదరాబాద్: పింగాణి ఉత్పాదనలను మార్కెటింగ్ చేస్తున్న స్పానిష్ బ్రాండ్ లాడ్రో, నిపుణులైన ఆర్టిస్టులతో తీర్చిదిద్దబడిన పరిమిత ఎడిషన్ కలెక్షన్స్‌ను ఆవిష్కరించింది. ఇక్కడి ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ ఆర్టిస్ట్ లైవ్ పెయింటింగ్ ఈవెంట్‌లో పాల్గొని, గణేశుని విగ్రహానికి రంగులద్దారు. హిందూ తాత్వికతకు అనుగుణమైన విలక్షణ, సంప్రదాయక ప్రతీకలుగా రంగులతో వినాయకుడిని అలంకరించారు. ఇది భారతదేశంలో రోసా మొదటి డిమాన్‌స్ట్రేషన్ పర్యటనని లాడ్రో ఇండియా సీఈఓ నిఖిల్ లాంబా తెలిపారు.

రూ. 87 వేల కోట్ల ఆదాయానికి మంగళ క్షేత్రం

హైదరాబాద్: థార్ ఎడారిలోని చమురు నిక్షేపాలను వెలికితీయడం ద్వారా గడచిన ఎనిమిది సంవత్సరాల్లో రూ. 87 వేల కోట్ల ఆదాయాన్ని పొందినట్టు రాజస్థాన్‌లోని మంగళ ప్రాంతం నుంచి ముడిచమురు ఉత్పత్తి చేస్తున్న కెయిర్న్ ఇండియా ప్రకటించింది. భౌగోళిక వైవిధ్యంలో సుసంపన్నమైన ప్రాంతంగా ఉన్న రాజస్థాన్ ఎడారి ఇప్పుడు అపారమైన చమురు క్షేత్రంగా ఉందని, ఇక్కడి నుంచి ముడిచమురును ఉత్పత్తి చేయడం ద్వారా తాము ఆదాయంలో గణనీయమైన వృద్ధిని సాధించామని సంస్థ పేర్కొంది.

మార్కెట్లో మోటో జీ5 కొత్త ఫోన్లు



హైదరాబాద్: మోటో జీ5ఎస్, మోటో జీ5ఎస్ ప్లస్ పేరిట సరికొత్త స్మార్ట్‌ఫోన్లు భారత మార్కెట్లోకి విడుదల అయ్యాయి. ప్లస్ ధర రూ. 15,999 అని, మోటో జీ5ఎస్ ధర రూ. 13,999 అని సంస్థ పేర్కొంది. ముందస్తు మోడల్స్ మోటో జీ5, మోటో జీ5 స్మార్ట్‌ఫోన్లకు పలు అప్‌గ్రేడ్లను చేసిన ఈ రెండు స్మార్ట్‌ఫోన్లను విడుదల చేశామని సంస్థ వెల్లడించింది. దేశవ్యాప్తంగా అన్ని మోటో హబ్స్‌తో పాటు ప్రముఖ రిటైల్ స్టోర్లలో ఇవి లభ్యమవుతాయని పేర్కొంది.

అమెజాన్‌లో జ్యూసీ కౌచర్ ఉత్పత్తులు

హైదరాబాద్: ఉమెన్స్ వేర్ విభాగంలో పలు రకాల ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తున్న అంతర్జాతీయ బ్రాండ్ జ్యూసీ కౌచర్ వాచీలు ఇప్పుడు అమెజాన్‌లో అందుబాటులోకి వచ్చాయి. ఫ్యాషన్ ప్రియుల కోసం ఈ ఉత్పత్తులను అందిస్తున్నామని, అత్యుత్తమ ప్రీమియమ్ ఫ్యాషన్ బ్రాండ్‌గా ఉన్న జ్యూసీ కౌచర్ అన్ని రకాల ఉత్పత్తులనూ తీసుకురానున్నామని అమెజాన్ ఫ్యాషన్ భారత హెడ్ అరుణ్ సర్‌దేశ్‌ముఖ్ తెలిపారు. ప్రీమియం సెగ్మెంట్‌లో మరిన్ని ప్రొడక్టులను అందిస్తామని వెల్లడించారు.

మార్కెట్లో బాష్ అండ్ లాంబ్ లెన్స్‌లు



హైదరాబాద్: ఒక బర్గర్‌కు ఖర్చుపెట్టే మొత్తంతో పోలిస్తే తక్కువ ధరకు కాంటాక్ట్‌లెన్స్‌లను అందించనున్నామని బాష్ అండ్ లాంబ్ ప్రకటించింది. రూ. 299 ధరకు కాంటాక్ట్‌లెన్స్‌లను అందించనున్నామని, రెండు ప్యాక్‌లను కొన్నప్పుడు ఒక ప్యాక్‌ను ఉచితంగా ఇవ్వనున్నామని తెలిపింది. నలుగురిలో ఒకరిగా ఉండకుండా తమదైన జీవన శైలిని ప్రతిబింబించేందుకు ఇవి ఉపయోగపడతాయని సంస్థ పేర్కొంది.

కొత్తగా ముస్తాబైన యూ ట్యూబ్

న్యూఢిల్లీ: ఇంటర్నెట్లో వీడియోలు చూడాలంటే మనకు ముందుగా గుర్తుకొచ్చేది యూ ట్యూబ్.. యూజర్లను ఆకర్షించడానికి ఇప్పటికే తమ వెబ్సైట్లో ఎన్నో మార్పులు చేసిన యూట్యూబ్ మరోసారి భారీ మార్పులతో ముందుకు వచ్చింది. సరికొత్త లోగో సహా తన డెస్క్టాప్, మొబైల్ యాప్స్ డిజైన్లో మార్పులు చేపట్టింది. తాజాగా చేసిన ఈ మార్పులతో తమ లోగో వివిధ డివైజ్లు, చిన్న స్క్రీన్లపై కూడా మెరుగ్గా ఉంటుందని ఆ సంస్థ తెలిపింది. వ్యూయర్లకు సరికొత్త ఫీల్ను ఇచ్చేలా పలు మార్పులు చేశామని చెప్పింది. ఇటీవలే యూట్యూబ్ తమ వీడియోలను తమ సైట్ ద్వారానే షేర్ చేసుకునే అవకాశం కల్పించిన విషయం తెలిసిందే.

తండ్రి ఆరోపణలను ఖండించిన రేమాండ్ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్

న్యూఢిల్లీ: తనపై తన కన్నతండ్రి విజయ్ సింఘానియా చేసిన ఆరోపణల్లో ఎంతమాత్రం వాస్తవం లేదని రేమాండ్ గ్రూప్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ సింఘానియా అన్నారు. తన తండ్రి ఆస్తులకు కేవలం తాను మాత్రమే చట్టపరమైన వారసుడినని పేర్కొన్నారు. ముంబయిలోని బ్రీచ్ కాండీలో 37 అంతస్తుల జేకే హౌస్ విజయ్ పత్ సింఘానియా కుటుంబానికి చెందింది. ఈ విషయమై తండ్రీ కొడుకుల మధ్య నెలకొన్న విభేదాల నేపథ్యంలో గౌతమ్ సింఘాల్ ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, రేమాండ్ గ్రూప్ లో తన తండ్రికి చెందిన దాదావు వెయ్యికోట్లకు పైగా విలువ చేసే 37.17% వాటాను తనకు గిఫ్ట్ గా ఇచ్చానని ఆయన చెప్పడం కరెక్టు కాదని అన్నారు.

తమ సంస్థ కోసం రోజుకు పదహారు గంటలు చొప్పున ముప్పై ఐదేళ్ల పాటు తాను శ్రమించానని అన్నారు. సంస్థలో అడుగుపెట్టిన మొదటి రోజు నుంచి తాను కష్టపడ్డానని, తమ కుటుంబం మధ్య ఉన్న అవగాహన మేరకే తాను కష్టపడ్డానని అన్నారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో గౌతమ్ మాట్లాడుతూ, వ్యాపార లావాదేవీల్లో కుటుంబ రాజకీయాలను చొప్పించడం సబబు కాదని, వారసత్వ సంపదను కాపాడేందుకు తాను ప్రయత్నిస్తున్నానని, తమ సంస్థ చిరకాలం ఉండాలనే ఉద్దేశంతో విజయవంతమైన ప్రణాళికతో ముందుకు తీసుకువెళ్తున్నానని అన్నారు.

బ్రిడ్జ్‌స్టోన్ ప్రచారకర్తగా పీవీ సింధు



హైదరాబాద్: ప్రపంచవ్యాప్తంగా టైర్లను మార్కెటింగ్ చేస్తున్న బ్రిడ్జ్‌స్టోన్, ఇండియాలో తమ తొలి బ్రాండ్ అంబాసిడర్‌గా ఏస్ షట్లర్ పీవీ సింధును నియమించుకుంది. మూడు సంవత్సరాల పాటు అమలులో ఉండే విధంగా ఆమెతో ఒప్పందం కుదుర్చుకున్నామని, తదుపరి ఒలింపిక్స్ పోటీల్లో తమ తరఫున యాక్టివేషన్స్‌లో సిందును చేర్చుకోనున్నామని అన్నారు. ఆమె నియామకాన్ని సంస్థ ఈడీ కజుతోషి ఒయామా వెల్లడించారు. కాగా, ఇటీవలే గ్లాస్గోలో వరల్డ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్‌ను ఆమె గెలుచుకున్న సంగతి తెలిసిందే.

హైదరాబాద్‌లో తొలి బెనెట్టన్ స్టోర్



హైదరాబాద్: ప్రముఖ ఇటాలియన్ బ్రాండ యైనైటెడ కలర్స్ ఆఫ్ బెనెట్టన్, హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో తన తొలి స్టాండలోన్ స్టోర్‌ను ప్రారంభించింది. సంస్థ ఆటమ వింటర్ కలెక్షన్లను అందించనున్న ఈ స్టోర్‌ను నటి తాప్సి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె సరికొత్త కలెక్షన్లను వీక్షించి, కొత్త స్టయిల్స్ గురించి అడిగి తెలుసుకుంది. ఆటమ్ వింటర్2017 కలెక్షన్స్ ఇటాలియన్ శైలితో పాటు అంతర్జాతీయ అభిరుల సమ్మేళనంగా ఉంటుందని, ఈ సీజన్ కోసం వైవిధ్యమైన రంగులు, సంస్కృతుల సంగమంగా ఉంటుందని స్టోర్ నిర్వాహకులు తెలిపారు. స్టోర్ ప్రారంభోత్సవం సందర్భంగా బెనెట్టన్ అభిమానులు, ఫ్యాషన్ ప్రియులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

రూ.11వేల కోట్ల విప్రో బైబ్యాక్



న్యూఢిల్లీ: దేశీయ ప్రముఖ ఐటీ సంస్థ విప్రో త్వరలో షేర్ల బైబ్యాక్ చేపట్టనుంది. రూ. 11కోట్లతో షేర్లను తిరిగి కొనుగోలు చేసేందుకు ప్రతిపాదన తీసుకొచ్చింది. ఈ ప్రతిపాదనకు వాటాదారులు కూడా అంగీకరించినట్లు విప్రో బుధవారం వెల్లడించింది. కంపెనీ వాటాదారుల నుంచి 343.75 మిలియన్ షేర్లను బైబ్యాక్ చేపట్టనున్నట్లు విప్రో గత నెల్లోనే ప్రకటించింది. ఒక్కో షేరును రూ. 320తో కొనుగోలు చేయనున్నట్లు తెలిపింది. ఇందుకు గానూ కంపెనీ రూ. 11వేల కోట్లను వాటాదారులకు చెల్లించనుంది. అయితే, దీనిపై మదుపర్ల నుంచి అభిప్రాయం తెలుసుకునేందుకు పోస్టల్ బ్యాలెట్, ఈ-ఓటింగ్ పెట్టినట్లు సంస్థ బీఎస్ఈ ఫైలింగ్‌లో పేర్కొంది. ఆగస్టు 28న పూర్తయిన ఈ అభిప్రాయసేకరణలో బైబ్యాక్‌కు అనుకూలంగా 99.68శాతం ఓట్లు వచ్చినట్లు సంస్థ వెల్లడించింది. వాటాదారులకు ఇచ్చిన షేర్లను తిరిగి వారి నుంచే కంపెనీ కొనుగోలు చేయడాన్ని బైబ్యాక్ అంటారు. దీని వల్ల షేరు వారీ ఆర్జన పెరుగుతుంది. ఇప్పటికే టీసీఎస్, ఇన్ఫోసిస్ లాంటి దిగ్గజ కంపెనీలు ఈ బైబ్యాక్‌ను తీసుకొచ్చాయి. టీసీఎస్ రూ.16వేల కోట్లతో చేపట్టగా.. ఇన్ఫోసిస్ రూ.13వేల కోట్ల విలువ గల షేర్లను తిరిగి కొనుగోలు చేసింది.

ఐసీఐసీఐతో ఎన్టీపీసీ ఒప్పందం: ప్రభుత్వరంగ దిగ్గజ కంపెనీ ఎన్టీపీసీ, ప్రైవేటు రంగ దిగ్గజ బ్యాంకు ఐసీఐసీఐ బ్యాంకు మధ్య ఓ టర్మ్‌లోన్‌కు సంబంధించి ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం విలువ రూ.3,000 కోట్లు. ఇటీవలే ఒప్పందంపై సంతకాలు పూర్తి అయినట్లు ఎన్టీపీసీ ఒక ప్రకటనలో తెలిపింది. మొత్తం పదిహేనేళ్లకు ఈ ఒప్పందం కుదిరింది. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న 28,000 మెగావాట్ల విద్యుత్తు సామర్థ్యం ఉన్న ప్రాజెక్టుల నిర్మాణంలో దీనిని ఉపయోగిస్తారు. ఇప్పటి వరకు 51,671 మెగావాట్ల సామర్థ్యం ఉన్న ప్రాజెక్టులను ఎన్టీపీసీ నిర్వహిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 3,845 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్రాజెక్టును ప్రారంభించింది.

ఏం సాధించారని కేసీఆర్‌కు అవార్డు? : ఉత్తమ్ కుమార్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏం సాధించారని ఆయనకు వ్యవసాయ నాయకత్వ పురస్కారం ఇస్తున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఓ వ్యక్తి ఏర్పాటుచేసిన ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ అనే సంస్థ ఈ అవార్డును ఇస్తోందన్నారు. అయితే, ఈ అవార్డును కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నట్టు మీడియాలో వార్తలు రావడం, గవర్నర్ సైతం కేసీఆర్‌ను ప్రశంసిస్తూ ప్రకటనలు విడుదల చేయడం బాధాకర మన్నారు. ఇలాంటి గోబెల్స్ ప్రచారాన్ని టీఆర్ఎస్ ప్రభుత్వం మానుకో వాలని సూచించారు. మూడున్నరేళ్ల టీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నందుకు పురస్కారం ఇస్తున్నారా? అని ప్రశ్నించారు. తెరాస హయాంలో వ్యవసాయోత్పత్తి సగానికి పడిపోయిందని ఉత్తమ్ ఆక్షేపించారు. రైతుల రుణమాఫీ వడ్డీని ప్రభుత్వం చెల్లిస్తుందని సీఎం అసెంబ్లీలో హామీ ఇచ్చారని, ఆ వడ్డీ కట్టకపోవడంతో రైతుల పాస్‌పుస్తకాలు, బంగారం బ్యాంకుల వద్దే ఉంచాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.


అసెంబ్లీలో చర్చ లేకుండా జీవోలు జారీ చేయడం రాజ్యాంగ విరుద్ధం

- రైతు సమన్వయ సమితి పేరిట పటేల్-పట్వారీ వ్యవస్థకు శ్రీకారం
- ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి
- ప్రజా ప్రతినిధుల హక్కులను కాలరాస్తే సహించేది లేదు
- ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద టీటీడీపీ నేతల నిరసన

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః శాసనసభలో చర్చ చేయకుండా సీఎం కేసీఆర్.. జీవో నెం.39ని అమలు చేయాలని తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని తెలంగాణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం.అమర్‌నాథ్ బాబు విమర్శించారు. బుధవారం టీటీడీపీ నేతలు ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జీవో నెం.39 కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ బాబు మాట్లాడుతూ రైతు హక్కులను, మనోభావాలను పరిగణలోకి తీసుకుండా ఏక పక్ష నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. ఎన్టీఆర్ పటేల్-పట్వారీ వ్యవస్థను రైతు సమన్వయ సమితి పేరిట పునరుద్ధరించే ప్రక్రియను చేపడుతున్నారని అన్నారు. ప్రజా ప్రతినిధులను పక్కనబెట్టి, నామినేషన్ ప్రక్రియ ద్వారా రైతు సమన్వయ సమితులను తీసుకు రావడం కేసీఆర్ తన ఫ్యూడల్ పరిపాలనను సాక్షాత్కారింప చేస్తున్నాడని దుయ్యబట్టారు. వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు సుభాష్ యాదవ్, బీసీ సెల్ అధ్యక్షుడు కూన వెంకటేశ్ గౌడ్, టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు బిఎన్.రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్, మేకల సారంగపాణి, తాజుద్దీన్, మాద్యం రామేశ్వరరావు, రవీంద్రాచారి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుంచి 7వరకు తెలంగాణ విమోచన యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. రేపు ఉదయం బషీర్ బాగ్‌లోని కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆర్టీసీ కళ్యాణ మండపంలో నిర్వహించే సదస్సులో పాల్గొననున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 2న భువనగిరి, స్టేషన్ ఘనపూర్, వరంగల్ మీదుగా యాత్ర చేపట్టి పరకాలలో జరిగే బహిరంగ సభలో పాల్గొననున్నట్లు చెప్పారు. అదే రోజు సాయంత్రం తిరుమలగిరిలో జరిగే బహిరంగ సభలో పాల్గొని ఖమ్మం బయలుదేరనున్నట్లు చెప్పారు. సెప్టెంబర్3న ఖమ్మం నుంచి సూర్యాపేట మీదుగా ర్యాలీగా బయలుదేరి ఎర్రుపాలెంలో జరిగే బహిరంగ సభలో ప్రసంగించనున్నట్లు చెప్పారు. అదే రోజు జనగామలో బస చేసి, సెప్టెంబర్ 4న ర్యాలీగా భైరాన్‌పల్లికి యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. అక్కడ జరిగే బహిరంగ సభలో పాల్గొన్న అనంతరం సిద్దిపేట మీదుగా ర్యాలీగా బయలుదేరి సిరిసిల్లలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. సెప్టెంబర్ 5న వేముల వాడ మీదుగా కామారెడ్డి క్రాస్ రోడ్డు, మేడ్చల్‌లో బస చేసి, 6న బహిరంగ సభ అనంతరం మహేశ్వరంలో జరిగే సభలో పాల్గొంటారు. 7న మహబూబ్‌నగర్, దేవరకద్ర మీదుగా యాత్ర చేపట్టి, అప్పంపల్లిలో జరిగే ముగింపు బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నట్లు చెప్పారు.

మంత్రులకు రైల్వే కోర్టులో ఊరట

కేసు కొట్టివేస్తున్నట్లు ప్రకటన

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణ మంత్రులకు రైల్వే కోర్టులో ఉపశమనం లభించింది. 2011లో ప్రత్యే తెలంగాణ ఉద్యమ సమయంలో రైల్ రోకో నిర్వహించి, రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారనే ఆరోపణలతో కేసు విచారణను ఎదుర్కొంటున్నారు. దీనిపై గత కొన్నేళ్లుగా సికింద్రాబాద్ రైల్వేకోర్టులో జరుగుతున్న విచారణకు మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కేటీఆర్, పద్మారావు సికింద్రాబాద్ రైల్వే కోర్టులో తరచూ హాజరవుతున్నారు.

బుధవారం మంత్రులు తుది విచారణకు హాజరయ్యారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన అనంతరం కేసును కోర్టు కొట్టివేసింది. 2011 మార్చి 1న ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగా అఖిలపక్షం, తెలంగాణ జేఏసీ పిలుపు మేరకు మౌలాలి రైల్వే స్టేషన్ లో రైల్ రోకో నిర్వహించారు. అప్పట్లో రైలును నిలిపి వేసిన కేసులో 14 మంది పై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణ గత ఆరేళ్లుగా రైల్వే కోర్టుకు ఆయా నేతలు ఇప్పటివరకు 24 సార్లు హాజరయ్యారు. మంత్రులు నాయిని, కేటీఆర్, పద్మారావు సహా 14 మందిపై ఉన్న కేసులను కోర్టు కొట్టివేసింది. దీనిపై మంత్రి కె తారకరామారావు ఆనందం వ్యక్తం చేశారు. ఈరోజు ఇలా గడిచింది అనుకొనేలోపు..ఇంకా ఆరు కేసలు పెండింగ్‌లో ఉన్నాయంటూ లాయర్ గుర్తుచేశారని సోషల్ మీడియా ట్విట్టర్‌లో తెలిపారు. కేసులను న్యాయాస్థానం కొట్టివేసిన అనంత్రం హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రైల్వే పోలీసులు గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలును తాము ఆపినట్లు తప్పుడు కేసులు బనాయించారని, తాము రైల్వే జంక్షన్‌కు వెళ్లామే తప్పా రైళ్లను ఆపలేదన్నారు. ఈ విషయాన్నే జడ్జీకి చెప్పామని తెలిపారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం ఈ కేసును కొట్టివేసిందని తెలిపారు.


అమరావతిలో బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్

- అభివృద్ధి పనులను వివరించిన స్పీకర్ కోడెల
- కొత్త రాష్ట్రం అభివృద్ధిపై ఆండ్రూ ఫ్లెమింగ్ సంతోషం



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ ఆండ్రూ ఫ్లెమింగ్ అలెగ్జాండర్ తొలిసారి ఏపీ రాజధాని అమరావతికి వచ్చారు. అసెంబ్లీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని ఆయనకు వివరించారు. అమరావతిలో కీన్స్ మెడికల్ కాలేజీ స్థాపిస్తున్న అంశాన్ని ఆండ్రూ దృష్టికి తీసుకువెళ్లామని కోడెల తెలిపారు. ఆయనతో చాలా విషయాలు మాట్లాడినట్లు కోడెల చెప్పారు. కొత్త రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న తీరును చూసి ఆయన చాలా సంతోషం వ్యక్తం చేశారని, సేవా, ఆర్థిక, ఇతర రంగాల్లో కలిసి పనిచేయడానికి ఆండ్రూ ఉత్సాహం చూపించారని కోడెల పేర్కొన్నారు. బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న తరువాత ఆండ్రూ అలగ్జాండర్ ఫ్లెమీ మొదటి సారిగా అమరావతి రావడం జరిగిందని స్పీకర్ కోడెల వివరించారు. నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మూడు సంవత్సరాలలో సాధించిన విజయాలు వివరించామని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, రాజధాని నిర్మాణం, పోలవరం, కృష్ణ గోదావరి కలయిక, 24గంటల విద్యుత్, పెద్ద ఎత్తున వస్తున్న దేశ విదేశ విద్యాసంస్థలు, కంపెనీలు ఇలా సాధించిన, సాదిస్తున్న విజయాలు వివరించామని స్పీకర్ కోడెల తెలిపారు. ప్రత్యేకంగా సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గాల పరిధిలో మరుగుదొడ్లు, స్మశానవాటికలు గురించి వివరించామని, ఇంగ్లాండ్ నుండి కొత్త రాజధాని డిజైన్లలో నార్మన్ ఫోస్టర్ భాగస్వామ్యం వివరించామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న తీరును వారు మొచ్చుకున్నారని, రాష్ట్రంలో అన్ని రంగాల్లో కలసి పనిచేయడానికి సహకారం అందిస్తామన్నారని స్పీకర్ కోడెల శివప్రసాదరావు వెల్లడించారు.

జీవో నెం.39పై న్యాయపోరాటం చేస్తాం : రావుల



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః టీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల జీవితాలతో చెలగాటమాడే ప్రక్రియకు తెర తీసిందని తెలుగు దేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూముల క్రమబద్ధీకరణ, వివాదాలను పరిష్కరించడం, కొత్త సర్వే నెంబర్లు ఇవ్వడం వంటి భూ సమస్యల పరిష్కారం కోసమని గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర రైతు సమన్వయ సమితిలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని, ఈ సమన్వయ సమితిలో టీఆర్ఎస్ కార్యకర్తలే ఉంటారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. జీవో 39 ద్వారా రైతుల హక్కులతో చెలగాటం ఆడడానికి ప్రభుత్వం తెర తీసిందని ఆరోపించారు. పటేల్-పట్వారీ వ్యవస్థను రద్దు చేసి తెలంగాణ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యాన్ని ఎన్టీఆర్ ప్రసాదించారని ఆయన కొనియాడారు. క్యాబినెట్ నిర్ణయం కాకుండా సీఎం నామినేట్ చేస్తారని జీవో ఇచ్చారని, ఇలా నామినేట్ చేసి రైతు సమన్వయ సమితి వేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. రెవిన్యూ శాఖను అపహాస్యం చేస్తున్న ఈ జోవో పై రెవిన్యూ సంఘాలు స్పందించాలని కోరారు.

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ ఉద్యోగాల్లో ఓబీసి కోటా

సిబ్బంది, పౌరులతో భర్తీ చేయనున్నారు. వీటన్నింటినీ విడతల వారీగా భర్తీ చేయనున్నారు. యుద్ధ సన్నద్ధతను వేగవంతం చేసేందుకు ఈ పోస్టుల భర్తీ తప్పనిసరి అని కేంద్ర మంత్రివర్గం అభిప్రాయపడింది. వైమానిక దళానికి మద్దతుగా ఎయిర్ సపోర్ట్ సిగ్నల్ రెజిమెంట్, ఎయిర్ ఫార్మేషన్ సిగ్నల్ రెజిమెంట్, మిశ్రమ సంకేత రెజిమెంట్ల ఏర్పాటుతో పాటు కోర్ ఆపరేటింగ్, ఇంజినీరింగ్ సిగ్నల్ రెజిమెంట్ల విలీనం వంటి అంశాలపై కూడా సానుకూలంగా చర్చించింది. ప్రభుత్వ ఉద్యోగాల్ నియామకాల్లో సమతుల్యత పాటించేందుకు ఓబీసీ కోటాను అమలు పరచాలని నిర్ణయం తీసుకుంది. కేంద్ర ఎన్నికల సంఘం పలు దేశాల ఎన్నికల వ్యవస్థలు, ఆయా దేశాల ఇంటలిజెన్స్ ఏజెన్సీల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం (ఎంఓయూ)కు ఆమోదం పలికింది. భారత్- కెనడా సంబంధాలు, దీపావళి పండుగలపై రెండు స్మారక పోస్టల్ స్టాంపులు విడుదలకు నిర్ణయించిన కేంద్రం, ఇజ్రాయెల్, బ్రెజిల్, మయన్మార్‌లతో ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందాలకు ఆమోదం పలికింది. జీఎస్టీ చట్టం కింద 15 శాతం నుంచి 25 శాతం వరకు మధ్య తరహా, పెద్ద కార్లు, ఎస్‌యువిలపై సెస్ పెంపునకు ఆమోదం పలికింది. ఆర్మీలో మరమ్మతుల విభాగాలను బలోపేతం చేసేందుకు బేస్ వర్క్‌షాప్‌లు, అడ్వాన్స్ బేస్ వర్క్‌షాప్‌లు, స్టాటిక్ వర్క్‌షాప్‌ల బలోపేతం చేసేందుకు ఆమోదం పలికినట్టు జైట్లీ తెలిపారు. ఆయుధ గిడ్డంగుల నుంచి వాహన డిపోల వరకు సిబ్బంది నియామకాలకు అనుమతులు ఇచ్చింది. ఉద్రిక్తతలు తక్కువ ఉండే ప్రదేశాల్లో, సైనిక సంస్థల వద్ద తపాలా వ్యవస్థ ఏర్పాటు వంటివి ఉంటాయని, ఎన్‌సీసీ వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నామని అన్నారు. కాగా, లెఫ్టినెంట్ షేకాత్కార్ కమిటీ 2016 డిసెంబర్‌లో తన నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. వీటిల్లో 99 సూచనలను రక్షణ మంత్రిత్వశాఖ పరిశీలనలోకి తీసుకోగా వీటిలో 65 సూచనలకు రక్షణ శాఖ మంత్రి జైట్లీ ఆమోద ముద్ర వేశారు. వీటిని భారత సైన్యంలో అమలు చేయనున్నారు. 2019 డిసెంబర్ 31 నాటికి వీటి అమలు పూర్తి కావాల్సి ఉంది.

మొదటి పేజీ తరువాయి

99 శాతం కరెన్సీ వెనక్కి

విలువ సర్క్యులేషన్ లో 14.7 శాతానికి పెరిగినట్టు ఆర్బీఐ వెల్లడించింది. కాగ, గతేడాది ఇవి 12.4 శాతం మాత్రమేనని రిపోర్టులో పేర్కొంది. 1, 2 రూపాయిల నాణేలు మొత్తం కాయిన్ల విలువ లో 69.2 శాతం ఉంటే, విలువ పరంగా 44.8 శాతం ఉన్నాయి. కాగ, గతేడాది నవంబర్ 8న ప్రధాని నరేంద్రమోదీ అకస్మాత్తుగా పెద్ద నోట్లు రూ.1000, రూ.500 రద్దు చేసినట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత నిర్దేశించిన గడువు విధించిన ప్రభుత్వం, ఆ నోట్లను బ్యాంకుల వద్ద డిపాజిట్ చేయాలని ఆదేశించింది. వాటి స్థానంలో కొత్త నోట్లను ఆర్బీఐ చలామణిలోకి తీసుకొచ్చింది. నిర్దేశించిన గడువు లోపల బ్యాంకుల వద్ద పాత నోట్లను డిపాజిట్ చేయని వారిపై ప్రభుత్వం కఠిన చర్య లకు కూడా ఆదేశించింది. అవినీతిపై పోరాటానికి, నల్లధన నిర్మూలనకు ప్రభుత్వం పెద్ద నోట్లను రద్దు చేసింది.

నిజంగా వస్తున్నారా?


రాజకీయవర్గాల్లో కొనసాగుతోంది. తొమ్మిది మంది మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారన్న మల్లుభట్టివిక్రమార్క వ్యాఖ్యలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. భట్టి చెబుతున్నట్లుగా అధికారపార్టీ శాసనసభ్యులు, మంత్రులు నిజంగానే కాంగ్రెస్‌నేతలతో టచ్‌లో ఉన్నారా? అన్న ప్రశ్న తలెత్తుతోంది.

తెలంగాణభవన్‌లో తాజాగా నిర్వహించిన టీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ సర్వేలన్నీ మనకే అనుకూలంగా ఉన్నాయని, వచ్చే ఎన్నికల్లో 105 స్థానాలు గెలుస్తామని పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా టీఆర్ఎస్ 105 స్థానాలు గెలిచే అవకాశాల్లేవని కాంగ్రెస్‌నేతలంటున్నారు. ముఖ్యమంత్రి, విపక్షాలతో, ప్రజలతో మైండ్‌గేమ్ ఆడుతున్నారని విమర్శిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆడుతున్న మైండ్‌గేమ్‌ను తిప్పికొట్టేందుకు కాంగ్రెస్‌నేతలిప్పుడు అదేదారిలో వెళ్తున్నారా? అన్న అనుమానాలు లేకపోలేదు. మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని చెప్పి, సమయం వచ్చినప్పుడు వారు తమ పార్టీలో చేరుతారంటూ భట్టిలాంటి నేతలు మైండ్‌గేమ్ మొదలెట్టారా? అన్న అనుమానాలు లేకపోలేదు.

రాష్ట్ర రాజకీయాల్లో ప్రస్తుతమున్న పరిస్థితుల్లో మంత్రులు, అధికారపార్టీ శాసనసభ్యులకు కాంగ్రెస్‌లో చేరాల్సినంత అవశ్యకత అయితే లేదన్నది నిర్వివాదాంశమే. ఎందుకంటే మరో రెండేళ్లపాటు టీఆర్ఎస్ అధికారంలో కొనసాగడం ఖాయం. ఒకవేళ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందస్తు ఎన్నికలకు వెళ్లాలని భావించినా 2018 చివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. ఏవిధంగా చూసుకున్నా మరో రెండేళ్లపాటు అధికారాన్ని అనుభవించే అవకాశాన్ని కాదనుకుని , ప్రధానప్రతిపక్షంలో చేరేందుకు మంత్రులు, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆసక్తి చూపించకపోవచ్చునని రాజకీయపరిశీలకులంటున్నారు. అయితే ఇప్పటి నుంచే మంత్రులు, అధికారపార్టీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని, కాంగ్రెస్‌లో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారన్న ప్రచారం ద్వారా టీఆర్ఎస్ నాయకత్వాన్ని ఆత్మరక్షణలోకి నెట్టవచ్చునన్నది కాంగ్రెస్ పార్టీ నేతల ఎత్తుగడగా కనిపిస్తోంది. అధికార టీఆర్ఎస్ నాయకత్వమే కాదని తాము కూడా మైండ్‌గేమ్ ఆడగలమని, ఈప్రకటన ద్వారా కాంగ్రెస్ నేతలు నిరూపించుకున్నారని రాజకీయపరిశీలకులంటున్నారు. 2014 ఎన్నికల అనంతరం టీఆర్ఎస్ నాయకత్వం ఇబ్బడి, ముబ్బడిగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సాహించిన విషయం తెలిసిందే. టీడీపీ, కాంగ్రెస్, బీఎస్పీ, వైస్సార్‌సీపీ, సీపీఐపార్టీలకుచెందిన శాసనసభ్యులు కారెక్కారు. కారెక్కిన అనంతరం కొంతమంది శాసనసభ్యులకు మినహాయిస్తే, మిగతా వారికి అధికారపార్టీలో పెద్దగా ప్రాధాన్యత లభించలేదన్న వాదనలు వినిపించాయి. పార్టీలో ప్రాధాన్యత లభించని ఎమ్మెల్యేలంతా తిరిగి సొంతగూటికి చేరేందుకు ప్రయత్నాలు చేశారన్న ఊహగానాలు వినిపించాయి. అందులో కాంగ్రెస్‌ను వీడి టీఆర్ఎస్‌లో చేరిన వారు లేకపోలేదు. అలా కారెక్కిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలెవరైన సొంత గూటికి చేరితే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదంటున్నారు.

ఆగని బిఆర్‌డి మృత్యు ఘోష

2 రోజుల్లో 42 మంది మృతి



దశలో తమ వద్దకు రావడంతోనే మరణాల సంఖ్య ఎక్కువగా కనిపిస్తోందని తెలిపారు. కాగా, బీఆర్డీలో జరుగుతున్న మరణాలపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

బీఆర్డీలో ఘోరం : నెలలో 290 మంది

ఉత్తర్ ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ బాబా రాఘవ్‌దాస్ మెడికల్ కళాశాల (బీఆర్డీ)లో చిన్నారుల మరణాలు ఆగడం లేదు. ఆక్సిజన్ అందక చిన్నారులు పిట్టల్లా రాలిపోయిన విషయం తెలిసిందే. ఒక్క ఆగస్టు నెలలోనే 290 మంది చిన్నారులు ఆసుపత్రిలో మరణించారని కళాశాల ప్రిన్సిపల్ పీకే సింగ్ వెల్లడించారు. వీరిలో చిన్నారుల ఐసీ యూలో 213 మంది మృతి చెందగా.. మెదడువాపువ్యాధి వార్డులో 77 మంది కన్ను మూశారని తెలిపారు. జనవరి నుంచి ఇప్పటి వరకు 1250 మంది చిన్నారులు మరణించారని వెల్లడించారు. ముఖ్యంగా మెదడువాపు, నవజాత, చిన్నారుల వార్డుల్లోనే ఈ మరణాలు సంభవించినట్లు తెలిపారు. ఈ నెల 27, 28 తేదీల్లో మరో 37 మంది చిన్నారులు కన్ను మూశారని వెల్లడించారు.

రేపు తిరుమలకు రాష్ట్రపతి రామ్‌నాథ్



తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొననున్నారు. రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన తొలిసారి తిరుమలకు రానున్నారు. ఇందుకోసం పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సెప్టెంబర్ 1, 2 తేదీల్లో తిరుపతి, తిరుమలలో పర్యటించనున్నారు. ఆయన రాష్ట్రపతిగా ఎన్నికయ్యాక తొలిసారిగా తిరుమలకు వస్తున్నారు. సెప్టెంబర్ 1న ప్రత్యేక విమానంలో రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఘనస్వాగతం పలుకుతారు. అనంతరం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. అక్కడే పద్మావతి మహిళా వైద్య కళాశాల ఆస్పత్రి భవనాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం రాష్ట్ర ప్రభు త్వం ఆధ్వర్యంలో రాష్ట్రపతి కోవింద్‌కు పౌర సన్మానం జరగనుంది. ఇక రూ. 25 కోట్లతో అంబేద్కర్ స్కిల్ డెవలప్‌మెంట్ అకాడమీకి శంకుస్థాపన చేస్తారు. దళితు లకు రూ. 2 కోట్ల రుణాలు, భూపట్టాలు పంపిణీ చేసి అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. ఇక అక్కడి నుంచి నేరుగా తిరుమలకు వెళ్లి అక్కడ బస చేస్తా రు. 2వతేదీ ఉదయం శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించు కుంటారు. అనంతరం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని ఢిల్లీకి వెళతారు. కాగా రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమలలో భారీ భద్రతను కట్టుదిట్టం చేశారు.

పక్కాగా భూ లెక్క

కోలేటి దామోదర్, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, సిఎంఒ అధికారులు, భూరికార్డుల ప్రక్షాళన ప్రత్యేక అధికారి కరుణ, కలెక్టర్లు రఘునందన్ రావు. వెంకట్రామ్ రెడ్డి, తదితర రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ,,,ఒకప్పుడు ప్రభుత్వ ప్రధాన ఆదాయ వనరు భూమి శిస్తుగా వుండేది. అయితే కాలక్రమేణా రైతుల దగ్గర శిస్తు వసూలుకు బదులు ప్రభుత్వమే ఎకరానికి 8 వేలరూపాయల చొప్పున పెట్టుబడి సమకూరుస్తున్నది. దీంతో పూర్తిగా భూమికి సంబంధించిన ధృక్పథమే మారిపోయింది.

★ ప్రపంచ వ్యాప్తంగా రైతులను అన్ని దేశాలు గౌరవిస్తున్నాయి. ఆహార రంగంలో స్వావలంభన వుండాలని ఏ దేశమైనా ఆలోచించడమే దీనికి ప్రధాన కారణం. మన దేశం కూడా అంతే. మన రాష్ట్రం కూడా వ్యవసాయిక ప్రధాన ప్రాంతమే కాకుండా ఇక్కడ సమశీతోష్ణ వాతావరణం వుండటం వల్ల పంటలు బాగా పండుతాయి.

★ రాబోయే సంవత్సరం నుంచి కాళేశ్వరం నుంచి గోదావరి నీళ్లు పుష్కలంగా లభ్యం అవుతాయి. చెరువులు నింపుకుంటాం. దీని ద్వారా పూర్వపు ఏడు జిల్లాలకు కాళేశ్వరం నీళ్లు ఉపయోగంలోకి వస్తాయి. పంటలు బాగా పండటంతో అన్ని రకాల ప్రజలు, రైతులు బాగుంటారు.

★ పహాణి, సేత్వారీ లాంటి పాతకాలపు పదాలు మన తెలుగు భాషకు సంబంధించినవి కావు. అందుకే తెలుగులో సరళంగా, సులభంగా, సరళీకృతమైన భాషలో ఈ పదాలను మార్చాలి. అదే విధంగా అనేక రకమయిన లెక్కలు కూడా అనవసరం. పహాణిలో కూడా ఎక్కువ కాలమ్స్ అవసరం లేదు. సులభంగా కష్టతరం కాకుండా వుండాలి.

★భూరికార్డుల ప్రక్షాళన ఈ నేపథ్యంలో జరుగుతున్నది. దీని కొరకు 1193 బృందాలను ఏర్పాటు చేసి ఒక్కొక్క బృందానికి 9 గ్రామాలు కేటాయించి, మొత్తం భూరికార్డుల ప్రక్షాళన, సవరణ చేయటానికి మూడు నెలల వ్యవధి పడుతుంది. మనకున్న 31 మంది జిల్లా కలెక్టర్లకు ఏ ఏ గ్రామాలు, ఏ ఏ టీములకు కేటాయించాలో చేసే అధికారం వుంటుంది.

★ఇది ప్రధానంగా భూరికార్డుల ప్రక్షాళన. ఇందులో భాగంగా రికార్డుల్లో వుండే చిత్రవిచిత్రమైన చిక్కులు, వివాదాలు తలెత్తే అంశాలన్నీ పోవాలి. రికార్డుల్లో వున్న అస్తవ్యస్త లెక్కలు చిక్కులకు, వివాదాలకు దారి తీస్తున్నాయి. బై నంబర్ల గోల్ మాల్ లేకుండా పోవాలి. రైతుకు న్యాయపరమైన చిక్కులు పూర్తిగా పోయి ప్రశాంతంగా వ్యవసాయం చేసుకోవాలి.

★ కోట్లాది బ్యాంకు ఖాతాలను పకడ్బందీగా నిర్వహిస్తున్న కోర్ బ్యాంకింగ్ విధానాన్ని భూ రికార్డులకు అనుసరించాలి. భూ రికార్డుల ప్రక్షాళన జరిగిన తరువాత కోర్ బ్యాంకింగ్ తరహాలో ఎప్పటికప్పుడు చోటు చేసుకునే మార్పులకు అనుగుణంగా కంప్యూటర్ లో నిక్షిప్తం చేయాలి. దీని కోరకు 1000 మంది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అధికారులను, ప్రత్యేకించి రెవిన్యూ శాఖలో పనిచేయటానికి నియమించాలి. ఆన్ లైన్ లో ఎటువంటి సమాచారమైనా పట్టాదారులకు లభ్యం అయ్యే విధంగా రికార్డుల్లో వుండాలి.

★ భూ ప్రక్షాళన ఒకవైపు జరుగుతుండగా అది పూర్తయ్యే సరికి ఐటి ఆఫీసర్ల నియామకం, కంప్యూటర్లు, సర్వర్ల కొనుగోలు, కంప్యూటర్ అనుసంధానం పూర్తి కావాలి.

★ మ్యుటేషన్ ప్రక్రియ రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఎప్పటికప్పుడు జరిగిపోవాలి. రైతులు తమ క్రయవిక్రయాల కొరకు రిజిస్ట్రేషన్ ఆఫీసుకు ఒకే ఒక్కసారి వెళ్లే వెసులు బాటు వుండాలి. ఆ తరువాత వారి పాస్ బుక్కులు కొరియర్ ద్వారా ఇంటికే రావాలి.

★ఒక్క కలెక్టర్ కోర్టు మినహా మిగతా ఇతర రెవిన్యూ కోర్టులన్నీ రద్దు చేయాలి.

★ బ్యాంకుల్లో రైతుల పాస్ బుక్కులు కుదువ పెట్టించుకునే విధానం పోవాలి. కంప్యూటర్ ఆధారిత సమాచారం ఆధారంగా రైతులకు రుణాలు మంజూరు చేయాలి.

★ భూమి భూ సంబంధమైన వ్యవహారాలు రాజ్యాంగ పరంగా రాష్ట్ర పరిధిలో వుంటాయి కాబట్టి దానికి సంబంధించిన చర్యలు చేపట్టే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానిదే తుది నిర్ణయం. కాబట్టి దీనికి అనుగుణంగా న్యాయపరమైన చిక్కులకు ఆస్కారం లేని విధంగా రికార్డుల ప్రక్షాళన జరగాలి.

★ భూ ప్రక్షాళన, రికార్డుల సవరణకు సంబంధించి పకడ్బందీగా త్వరితగతిన పని పూర్తి చేసే ఎంఆర్ఓ ఆర్డిఓ అధికారులకు, జిల్లాకు ప్రోత్సాహకాలు, సర్టిఫికెట్లు ఇవ్వాలి.

హ ఆగష్టు 31న కలెక్టర్ల, ఆర్డీఓలు ఇతర రెవిన్యూ సంబంధిత అధికారుల సమావేశం తరువాత త్వరలోనే రాష్ట్రంలోని ఎంఆర్ఓలందరితో (తహశీల్దార్లు) సమావేశం ఏర్పాటు చేయాలి.

నవంబర్ నుంచి శ్రీవారి సేవలో మౌలిక మార్పులు

జెఇఓ కె.ఎస్. శ్రీనివాసరాజు

తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు మరింత ఉన్నతమైన ప్రమాణాలతో అత్యుత్తమ సేవలు అందించేందుకు శ్రీవారి సేవ విభాగంలో నవంబరు నుంచి పలు మౌలిక మార్పులు తీసుకొస్తు న్నామని టిటిడి తిరుమల జెఇఓ కె.ఎస్.శ్రీనివాసరాజు తెలిపారు. తిరుమల లోని గోకులం విశ్రాంతి గృహంలో గల సమావేశ మందిరంలో బుధవారం శ్రీవారి సేవ విభాగంపై శ్రీవారి ఆలయం, అన్నప్రసాదం, విజిలెన్స్, కళ్యాణకట్ట, ఐటి, ఆరోగ్య విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఇఓ మాట్లాడుతూ భక్తులు శ్రీవారి సేవ చేసేందుకు నూతనంగా 3 రోజులు, 4 రోజుల స్లాట్లను ప్రవేశపెట్టేందుకు అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాలని ఐటి అధికారులను ఆదేశించారు. ఈవో సూచనల మేరకు శ్రీవారి సేవను మరింత బలోపేతం చేసేందుకు ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. శ్రీవారి సేవకులు అద్భుతమైన సేవలందిస్తూ భక్తుల తో మమేకమవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో టిటిడి ఐటి విభాగాధిపతి శేషారెడ్డి, విజిఓ రవీంద్రారెడ్డి, డెప్యూటీ ఇఓలు కోదండరామారావు, వేణుగోపాల్, వెంకటయ్య, రాజేంద్రుడు, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శర్మిష్ట, క్యాటరింగ్ అధికారి జివిఎన్.శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 31 నాటికి

మిషన్ భగీరథ పనులు పూర్తి

ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి

వరంగల్ రూరల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ భగీరత పనులను డిసెంబర్ 31 లోగా పూర్తయ్యేల ప్రజాప్రతినిధులు, అధికారులు, ఎగ్జికుటీవ్ ఏజెన్సీ సమన్వయంతో ముందుకు వెళ్ళాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. బుధవారం అవిభాజ్య వరంగల్ జిల్లాలో మిషన్ భగీరత, చేపపిల్లల పంపిణీ, రైతు సంఘాల ఏర్పాటు తదితర పథకాల అమలులో పురోగతిపై వరంగల్‌లోని నందిని గార్డెన్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రజాప్రతినిధులతో ఐదు జిల్లాల కలెక్టర్లు, శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం క్రింద అన్ని హ్యాబిటేషన్లలకు వచ్చే ఏడాది జనవరి 1 నాటికి సురక్షిత త్రాగు నీరు ప్రతీ ఆవాసానికి అందించాలని, సిఎం కెసిఆర్ ఇచ్చిన ఆదేశం ప్రకారం అమలు పర్చాల్సిందేనని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. పనులను ప్రణాళిక బద్దంగా చేపట్టాలని, పనుల పురోగతి, సమస్యల సాధనపై జిల్లా కలెక్టర్లు సంబందిత ఇంజనీర్లతో వారం, పదిహేను రోజులకు ఒక్కసారి నియోజకవర్గ శాసనసభ్యులు,ప్రజాప్రతినిదుల సమక్షంలో సమావేశాలు నిర్వహించుకొని కార్యచరణకు అనుగుణంగా పనులు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భగీరత పతకంలో చేపట్టిన స్ట్రక్చర్ల నిర్మాణం, పైపులైన్ల రైలు, రోడ్డు క్రాసింగ్ పనుల ను 5 సెగ్మెంట్ల వారిగా జిల్లా కలెక్టర్లు, ఇంజనీర్లు, ఎజెన్సీలను పనుల వివరాలను అడిగితెలుసు కున్నారు. పనులు జరిగే సమయంలో జిల్లాల కలెక్టర్లు వాస్తవ పరిస్థితులు చర్యలు తీసు



కోవాలని తెలిపారు. జిల్లాలో పాలేరు, ఎల్ఎండి వరంగల్ సెగ్మెంట్ల పనులల్లో జాప్యం జరుగుతున్నదని వాటిని వేగవంతం చేయాలని తెలిపారు.అదికారులు, ఎజెన్సీటు చట్టప్రకారం పనులు చేయకపోతే వారిపై చర్యలుంటాయని గుర్తుకు చేశారు.రిజర్వాయర్లు,చెరువులల్లో 50 శాతం నీరు ఉంటే చేపపిల్లలను వదలడం కోసం వచ్చేనెల 3 నుండి 10 తేది వరకు కార్యచరణ రూపొందించాలని సూచించారు. రైతు సమన్వయ కమిటీలను సెప్టెంబర్ 1 నుండి 9 వరకు ఏర్పాటు చేయాలని రేవేన్యూ గ్రామాలల్లో స్పష్టమైన టైటిల్ డిడ్ ఉన్న రైతుల వివరాలు సంబంధిత ప్రజాప్రతినిధులకు అందజేయాలని తెలిపారు. 2018-19కు గాను రైతులకు పెట్టుబడి అందించేందుకు సెప్టెంబర్10 నుండి 14 వరకు కమిటీ సభ్యులకు అవగాహన కల్పించాలని,వ్యవసాయ, రెవిన్యూ శాఖల అధికారుల సమన్వయంతో పథకం విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిషన్ భగీరత పనులు తొందరగా పూర్తయ్యేందుకు ఏగ్జిక్యూటీవ్ ఎజెన్సీలు పనులల్లో ఎక్కువగా గ్యాంగులను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.వరంగల్‌రూరల్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పనులను నిర్ణీత సమయంలో పూర్తయ్యేందుకు కృషి చేస్తామని అన్నారు.జిల్లాలో 2 కోట్ల 50లక్షల చేపపిల్లల పెంపకమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జిల్లాలో 741 చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు ఉన్నాయని 50 శాతం నిండిన 447 చెరువుల్లో చేపపిల్లల పంపిణీ చేయనున్నామని ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయ్యిందని తెలిపారు. జిల్లాలో అమ్మవారిపేట, కొత్తపల్లి గ్రామాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఉన్నాయని వాటి ద్వారా మత్స్యసహకార సంఘాలకు చేపపిల్లలను పంపిణీ చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబబాద్, వరంగల్ పార్లమెంటు సభ్యులు ఆజ్మీర సీతారాంనాయక్,పసునూరి దయాకర్, జెడ్పి చైర్మన్ గద్దల పద్మ, శాసన మండలి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, స్టేషన్‌ఘన్‌పూర్, పరకాల,పాలకుర్తి, మహబూబబాద్, వర్దన్నపేట, శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్, కొండా సురేఖ, తాటికొండ రాజయ్య, శంకర్‌నాయక్, చల్లా దర్మారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఆరూరి రమేష్, జనగామ, మహబూ బాబాద్, బూపాలపల్లి, వరంగల్ అర్బన్‌ల కలెక్టర్లు అమ్రాపాలి, దేవసేనా, ప్రీతీమీణా, మురళిలతోపాటు మిషన్ భగీరత చీప్ ఇంజనీర్ సురేందర్‌రెడ్డి, పలువురు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలోనే

టిఆర్ఎస్ సీనియర్ నేత ఆత్మహత్యాయత్నం

- **తెలంగాణ ఉద్యమ టిఆర్ఎస్ నేతలకు న్యాయం జరగలేదని ఆవేదన**
- **ప్రాణాపాయ స్థితిలో పట్టణ మాజీ టిఆర్ఎస్ అధ్యక్షుడు**
- **ఖంగుతిన్న మంత్రి మహేందర్‌రెడ్డి**
- **అయ్యూబ్ ఖాన్‌కు న్యాయం చేస్తామని మంత్రి మహేందర్‌రెడ్డి హామీ**
- **టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల్లో అలజడి**

తాండూర్ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలోనే టిఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షుడు, మంత్రి కంటే సీనియర్ నాయ కుడైన అయ్యూబ్ ఖాన్ ఆత్మహత్య




యత్నానికి పాల్పపడడం అందరినీ ఆశ్చర్యా నికి గురిచేసింది. ఈ సంఘటన బుధవారం వికారాబాద్ జిల్లాలోని తాండూర్ పట్టణంలో ఏర్పాటుచేసిన పట్టణ టిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో చోటు చేసుకుంది. ఈ సంఘటన సంబంధిం చిన వివరా లు... అయితే తెలంగాణ రాష్ట్ర మంత్రి ఆదేశానుసారంగా తాం దూర్ పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ రవూప్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక సమద్ పంక్షన్ హాల్‌లో సమావేశాన్ని నిర్వహించారు. అయితే ఈ కార్యకర్తల సమావేశంలో మాజీ పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అయ్యూబ్ ఖాన్ తన తమ్ముడికి ఆరోగ్యం బాగా లేదని సమావేశంలో ముందుగా ప్రసంగించారు. అయితే ఈ ప్రసంగంలో అయ్యాబ్‌ఖాన్ మాట్లాడు తూ గత టిఆర్ఎస్ ఏర్పడి సుమారుగా 14 సంవ త్స రాలైనా అనాటినుండి నేటివరకు తాండూర్ నియోజక వర్గంలోనే టిఆర్ఎస్ పార్టీని తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాధన కోసం ఎందరో కార్యకర్తలు, నాయకులు పనిచేశారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం రాజకీయ పరిణామాల వల్ల గతంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పోరాటం చేసిన టిఆర్ఎస్ నాయకులకుగానీ, కార్యకర్త లకు గాని గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే గతంలోని టిఆర్ఎస్ ఉద్యమంలో పాల్గొన్న నాయకులకు గానీ కార్యకర్తలకు గాని తగు న్యాయం చేయ కుండా కేవలం గత అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన నాయకులకే టిఆర్ఎస్ పార్టీ అదిష్ఠానం ప్రాదాన్యత ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 2004 నుండి పార్టీలో పనిచేస్తున్నా పదవి దక్కలేదనే మనస్తాపం తో ప్రసంగం చేసిన అనంతరం బయటకు వెళ్లిన మాజీ పట్టణ అధ్యక్షుడు అయ్యూబ్ ఖాన్ సమద్ పంక్షన్ హాల్‌లో మంత్రితోపాటు ఇతర ప్రజాప్రతినిధులు, టిఆర్ ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు చూస్తుండగానే తన ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడడం అందరినీ అశ్చర్యానికి గురి చేసింది. ఇంతలోనే ఖంగుతిన్న మంత్రి మహేందర్‌రెడ్డి హుటాహుటిన స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌లో హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు.



అయితే ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అయ్యూబ్‌ఖాన్ మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వం సాయం చేస్తామని, తగు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సంఘటన బాధాకరమని అవేదన వ్యక్తం చేశారు. అయితే గతంలో టిఆర్ ఎస్‌లో తాండూర్ నియోజక వర్గంలో పనిచేసిన టిఆర్ఎస్ నాయకులకు గాని కార్యకర్తలకు గాని తగు న్యాయం టిఆర్ఎస్ పార్టీ అదిష్ఠానం చేయ లేదని విమర్శ లున్నాయి. ఇందుకు ఈ సంఘటననే ఉదాహరమని పలువురు పేర్కొన్నట్లు తెలిసింది.


అమ్మవారి సేవలో గవర్నర్ నరసింహన్



తిరుచానూరు, సూర్య ప్రతినిధి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మ వారిని బుధవారం సాయంత్రం 5.30 గంటలకు ఇరు రాష్ట్రాల గవ ర్నర్ ఇ.ఎస్.ఎల్. నరసింహన్ దర్శించుకున్నారు. వీరికి ఆలయం వెలుపల టిటిడి ఇఓ అనిల్‌కుమార్ సింఘాల్, తిరుపతి జెఇఓ పోల భాస్కర్, జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న, జాయింట్ కలెక్టర్ గిరిష, రెవిన్యూ అధికారులు స్వాగతం పలికి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు గావించారు. దర్శనానంతరం అమ్మవారి ఆశీర్వాద మండపంలో వేద పండితుల ఆశీర్వచనం నిర్వహించి ఆలయ అధికారులు, అర్చకులు అమ్మవారి తీర్ధప్రసాదాలను అంద జేశారు. దర్శనానంతరం ఆలయం వెలుపల గవర్నర్ నరసింహన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇరు రాష్ట్రాల ప్రజలు శుభీక్షంఆ ఉండాలని అమ్మవారిని ప్రార్థించామన్నారు. 1న రాష్ట్రపతి రానున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో టిటిడి భద్రత నిఘా అధికారులు సివిఎస్ఓ, ఎసివిఎస్ఓ, రెవిన్యూ అధికారులు, ఆలయ స్పెషల్‌గ్రేడ్ల డిప్యూటి ఇఓ మునిరత్నం రెడ్డి, రూరల్ తాహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ సమావేశం రసాభాస

ఖమ్మం, మేజర్‌న్యూస్ : అధికార పార్టీ మధిర నియోజకవర్గ స్థాయి సమావేశం లో కార్యకర్తలు కుర్చీలతో కొట్టుకు న్నారు. మధిరరెడ్డిగార్డెన్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం టీఆర్ఎస్ నియో జక వర్గ స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు పూర్తిగా అమలు జరగాలంటే కార్యకర్తలు సమర్ధవంతంగా పనిచేయాలని ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరావు అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు బేగ్ మాట్లా డుతూ.. వేరే పార్టీల నుంచి వచ్చిన కొందరు అభివృద్ధి జరగటంలేదని అనటం సరికాదని, ఇష్టం లేనివారు బయటకు వెళ్లవచ్చని అనడంతో సమావేశంలో కలకలం రేగింది. కొందరు



వాగ్వాదానికి దిగారు. కుర్చీలు విసురు కున్నారు. తాము లేకుండానే నాయకులు అయ్యారా అంటూ ఆరోపణలకు దిగారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బేగ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎంపీ పొంగులేటి జోక్యం చేసుకుని వారికి సర్దిచెప్పి సముదాయించారు. అనంతరం సమావేశం కొనసాగింది.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి

సూర్యాపేట, మేజర్‌న్యూస్: విద్యార్దులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడి సతీమణి సునీత అన్నారు. అభ్యున్నత కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

సిపిఎస్ ఉద్యోగుల సభలకు అనుమతించండి

పోలీస్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసిన ఎపిఎన్‌జివో నేతలు పి.అశోక్‌బాబు, విద్యాసాగర్

విజయవాడ, సూర్య బ్యూరో : కాంట్రీబ్యూటరి పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న విజయవాడలో నిర్వహించ నున్న సిపియస్ ఉద్యోగుల ర్యాలీ, బహిరంగ సభలకు అనుమతించాలని ఎ.పి.ఎన్.జి.వో నాయకులు పి.ఆశోక్‌బాబు, ఏ విద్యాసాగర్‌లు సిపియస్ ఉద్యోగ సంఘ నాయకులు బుధవారం నగర పోలీస్ కమీషనర్ గౌతం సవాంగ్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆశోక్‌బాబు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ నుండి విధుల్లో చేరిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతన పెన్షన్ విధానం (సిపియస్) పరిధిల్లోకి తీసుకురావడం జరిగిందని, ఈ విధానంవల్ల ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఉద్యోగులు నిరసనలు వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా సిపియస్ ఉద్యోగుల అవేదనను ప్రభుత్వానికి తెలియపరిచేందుకు సెప్టెంబర్ 1న రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాలకు చెందిన సిపియస్ ఉద్యోగులు విజయవాడ నగరంలో ర్యాలీ నిర్వహి ంచి సభను నిర్వహించాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. 1వ తేదిన నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి సుమారు 5 వేల మంది ఉద్యోగులతో శాంతియుతంగా ర్యాలీ బయలుదేరి బిషప్ అజరయ్య పాఠశాలకు చేరుకోవడం జరుగుతుందని, బిషప్ అజరయ్య పాఠశాలలో బహిరంగ సభ జరువుకునేందుకు పాఠశాల యాజమాన్యం నుండి అనుమతి తీసుకోవడం జరిగిందని పోలీస్ కమీషనర్‌కు వివరించారు. ఉద్యోగులు క్రమశిక్షణతో శాంతియుతంగా ర్యాలీలో పాల్గొంటారని, ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా బహిరంగ సభను నిర్వహించుకుంటామని, కనుక అనుమతిని మంజూరు చేయాలని ఆశోక్‌బాబు, విద్యాసాగర్‌లు కోరారు. పోలీస్ కమీషనర్‌ను కలసిన వారిలో ఎన్. జి.వో ఆసోసియేషన్ నేతలు ఎన్.చంద్రశేఖరరెడ్డి, డి.రమణ, ఉల్లికృష్ణ, బి.ఆశీర్వాదం, ఎం.డి ఇక్బాల్, పి.రమేష్, సిపియస్ ఉద్యోగ సంఘ నాయకులు సి.యం దాస్, షేక్ కాజా రహ్మతుల్లా, పార్ధసారధి తదితరులు ఉన్నారు.



సామాన్యులకు అందుబాటులో ఇసుక

- ఇసుక రీచ్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి
- ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు
- ఏపి గనుల శాఖ మంత్రి వెంకటసుజయ్ కృష్ణరంగారావు

విజయవాడ, సూర్యబ్యూరో :రాష్ట్రంలో సామాన్య ప్రజానీకానికి అవసరాలకు సరిపడా ఇసుక అందుబాటులో ఉండేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని గనులు , భూగర్భ వనరుల శాఖామాత్యులు వెంకటసుజయ్ కృష్ణారంగారావు అన్నారు. మంగళవారం మంత్రి ఇబ్రహీంపట్నం మండలం, ఫెర్రీ, సూరయ్యపాలెం ఇసుక రీచ్‌లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాన్య ప్రజానీకానికి ఇసుక అందుబా టులో ఉంచాలనే ఉద్ధేశ్యంతో 7 వందల కోట్ల రూపాయల ఆదాయాన్ని వదులుకుని ఉచితంగా ఇసుకను అందించాలని సంకల్పంతో ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఉచిత ఇసుక నిర్ణయం తీసుకున్నప్పటికి బహిరంగ మార్కెట్‌లో ఇసుక అమ్మకాలు ఎక్కువ మొత్తంలో అమ్ముతున్నట్లు వస్తున్న సమాచారం ప్రకారం వీటిని నియంత్రించే విధంగా జిల్లాస్థాయి కమిటీలు నియమించి వీటిని నియంత్రించడానికి కృషి చేస్తుందన్నారు. కేవలం ఇసుక రీచ్‌ల వద్ద లోడింగ్, ట్రాన్స్‌ఫోర్ట్ ఛార్జీల కింద లారీ, పడవల యాజమానులకు చెల్లించేందుకు ధరల నిర్ణయించి ఇసుక రవాణా జరిగే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఫెర్రీ ఇసుక రీచ్‌ల నుండి విజయవాడకు లారీ ఇసుక లోడింగ్ రవాణా ఛార్జీల కింద 2,500/- రూపాయలు నిర్ణయించడం జరిగిందన్నారు. వీటికంటే ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు సమాచారం ఉండడంతో ముఖ్యమంత్రి ఆదేశాలు అనుసరించి ఇసుక రీచ్‌ల వద్ద జరుగుతున్న పరిణామాలను స్వయం పర్యవేక్షించాలనే ఉద్దేశంతో ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీలు ఉన్నతస్థాయి అధికారులతో పాటు జిల్లా మండల స్థాయి అధికారులు నిరంతర కొనసాగిస్తుంటారన్నారు. ఈ సందర్భంగా ఫెర్రీ, సూరయ్యపాలెం ఇసుక రీచ్‌ల వద్ద ఉన్న లారీ డ్రైవర్లతో మంత్రి మాట్లాడుతూ ఎవరికి తోలుతున్నారు, ఎంతకు తోలుతున్నారు అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది డ్రైవర్లు నుండి ఇసుక కావలసిన యాజమానుల ఫోన్ నెంబర్లు తీసుకుని వారితో నేరుగా మాట్లాడవలసిందిగా అక్కడున్న అధికారులను మంత్రి ఆదేశించారు. ఫెర్రీలో లోడింగ్ చేస్తున్న పడవ యాజమానుల ధర గిట్టుబాటు కావడం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారన్నారు. దీనికి స్పందించిన మంత్రి మిషన్‌తో కాకుండా మనుషూలే లోడింగ్ చేస్తుందన్న తగిని న్యాయం జరిగేవిధంగా కృషి చేస్తానని మంత్రి హామి ఇచ్చారు. ఫెర్రీ ఇసుక రీచ్‌ల వద్ద లారీల వలన స్థానిక రోడ్డు దెబ్బతింటుందని లారీ, పడవ, క్రేన్ యాజమానులు ఎవరు పట్టించుకోవడం లేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. స్థానికులు విన్నపం మేరకు రోడ్డు మరమ్మత్తుల పనులు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఇసుక రీచ్‌ల నుండి జిల్లాలో ఎక్కడకయినా ఇసుక రవాణా చేస్తే లోడింగ్ , ట్రాన్స్‌ఫోర్ట్ ధర ఒకే విధంగా ఉండేవిధంగా నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇతర రాష్ట్రాలకు ముఖ్యంగా తెలంగాణాకు అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉందని, దీనిని అరికట్టడానికి ప్రత్యేక నిఘా వ్యవస్థ పనిచేస్తుందన్నారు. ఇప్పటికే జిల్లాలో 17 ఇసుక లారీలను సీజ్ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న ఇసుక రవాణా విధానాన్ని ప్రజల్లో అవగాహన కల్పించే ఆవశ్యకత ఉందన్నారు. ఇసుక పై ఏదైనా సమాచారం ఉంటే 1100 కు సంప్రదించాలని మంత్రి సుజయ్ కృష్ణారంగారావు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ , జియోలజీ శాఖ సెక్రటరీ డి. శ్రీధర్ , మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్రమణ్యం, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్.పి ఎమ్. రవీంద్రనాథ్‌బాబు, డిఎస్‌పిలు పి. విజయ్‌పాల్ , ఎమ్. బాలాజీనాయుడు ఇతర అధికారులు పాల్గొన్నారు.



దసరా ఉత్సవాలకు
ఫ్లై ఓవర్ వల్ల ఇబ్బందులు లేకుండా చర్యలు



విజయవాడ, సూర్య బ్యూరో : దసరా ఉత్సవాలను దృష్టిలో వుంచుకొని కనకదుర్గ ఫ్లై ఓవర్ నిర్మాణానికి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు బి. లక్ష్మీకాంతం అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరు తన క్యాంపు కార్యాల యంలో వి.యం.సి. కమిషనర్ జె.నివాస్, సోమా కంపెనీ ప్రతినిధులు, ఆర్.అండ్ బి. (ఎన్. హెచ్.) ఎస్.ఇ. జాన్ మోజేష్‌లతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రానున్న దసరా శరన్నరాత్రులు దృష్టిలో వుంచుకొని భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను ప్రత్యామ్నాయంగా మళ్లించటానికి పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. రానున్న దసరా ఉత్సవాల నాటికి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా టోల్ గేట్ వద్ద జరుగుతున్న అండర్ టన్నల్ మార్గంతో పాటు మెట్ల పనులు పూర్తి చేయాలన్నారు. పనులు జరుగుతున్న సమయంలో ట్రాఫిక్, ప్రజలకు ఇబ్బంది లేకుండా పోలిసు అధికారులతో సమన్వయం చేసుకోవాలని సోమా కంపెనీ ప్రతినిధులుకు కలెక్టరు సూచించారు. ఈ సమావేశంలో విజయవాడ ఆర్.డి.వో. ఎస్.హారీష్, ఆర్.అండ్.బి ఎస్.ఇ, డి.టి.సి. మీరా ప్రసాద్, సోమా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

1 నుంచి ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి



విజయవాడ, సూర్య బ్యూరో : జిల్లాలో సెప్టెంబరు 1 తేది నుండి ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ ధరించటం తప్పని సరి చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు బి.లక్ష్మీకాంతం వెల్లడించారు. బుధవారం కలెక్టరు తన క్యాంపు కార్యాలయంలో విజయవాడ నగర జాయింట్ పోలీసు కమిషనర్ జె.వి. రమణ కుమార్, డి.సి.పి కాంతి రాణా, వి.యం.సి. కమిషనర్ జె.నివాస్ ఆర్.అండ్ బి. (ఎన్.హెచ్.) ఎస్.ఇ. జాన్ మోజేష్, జిల్లా రవాణ అధికారి మీరా ప్రసాద్ లతో కలిసి నగరంలో ట్రాఫిక్ నియంత్రణ పై సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ గత జిల్లా స్థాయి రహదారి భద్రతా సమన్వయ సమా వేశంలో తీసుకున్న నిర్ణయం మేర హెల్మెట్ ధరించటం తప్పని సరి చేయ నున్నట్లు తెలిపారు. సెప్టెంబరు ఒకటోవతేది నుండి అమలులోనికి రాను న్నందున ద్విచక్ర వాహనం నడువుతూ హెల్మెట్ ధరించని వారిపై కేసులు నమో దు చేయటం జరుగుతుందన్నారు.హెల్మెట్ ధరించకుండా వాహనం నడువుతూ మొట్టమొదటిసారి పట్టుబడితే 100 రూపాయాలు జరిమానా, రెండవసారి పట్టుబడితే డ్రైవింగ్ లైసన్స్ రద్దు చేయటం జరుగుతుందన్నారు. విజయవాడ నగర జాయింట్ పోలీసు కమిషనర్ జె.వి.రమణ కుమార్ మాట్లాడుతూ నగరం తోపాటు రాష్ట్రంలో వివిధ వాహన ప్రమాదాలల్లో హెల్మెట్ ధరించకపోవటం వలన మరణాల సంఖ్య ఎక్కువుగా జరుగుతున్నాయన్నారు. డి.సి.పి. కాంతి రాణా మాట్లాడుతూ నగరంలో వివిధ కూడళ్లలో ప్రమాదాల సంఖ్య ఎక్కువుగానమోదు అవుతున్న నేపధ్యంలో ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలని ప్రజలకు పిలువునిచ్చారు. సమావేశంలో విజయవాడ ఆర్.డి.వో. ఎస్.హారిష్, తాహశిల్ధారు, ఆర్.అండ్.బి., ట్రాన్స్‌కో., ఆర్ట్.సి. అధికారులు పాల్గొన్నారు.

కాకినాడలో ఓటమికి కారణాలు వెతుక్కునే పనిలో వైసిపి


- కాకినాడలో టీడీపీ-బీజేపీకి కూటమికి 38 నుంచి 40 సీట్లు ఖాయం
- సింగిల్ డిజిట్‌కే వైఎస్ఆర్ సిపి పరిమితం
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

విజయవాడ, సూర్య బ్యూరో : కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటమి తప్పదని ముందుగానే ఊహించిన ప్రతిపక్ష వైఎస్ఆర్ సిపి నాయకులు ఇప్పటి నుంచే కారణాలు వెతుక్కునే పనిలో పడ్డారని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి వుల్లారావు ఎద్దేవా చేశారు. టీడీపీ-బీజేపీ కూటమికి 38 నుంచి 40 సీట్లు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సచివాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 20 ఏళ్ల తరవాత కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగరవేయబోతుందన్నారు. ఇప్పటికే నంద్యాల ఫలితంతో వైకాపా నేతలకు తలబొప్పి కట్టిందన్నారు. కాకినాడ ఎన్నికల్లోనూ వైఎస్ఆర్ సిపి సింగిల్ డిజిట్ కు పరిమిత మవుతోందన్నారు. పరాజయం తప్పదని ఇప్పటికే ఆ పార్టీ నేతలు నిర్ణయానికి రావడంతో, కారణాలు వెతుక్కునే పనిలో పడ్డారన్నారు. దీనిలో భాగంగానే అధికార పార్టీ డబ్బులు పంచిందని, అధికార దుర్వినియోగానికి పాల్పడిందని, పోలీసులు పక్షపాతంగా వ్యవహరించారని ఆ పార్టీ నేతలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం, అధికార పార్టీ నేతలపై బురద జల్లడమే పనిగా వైకాపా నాయకులు మాట్లాడుతున్నారన్నారు. వైకాపాను నమ్ముకుని నంద్యాలలో బెట్టింగులు చేసిన వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి తలెత్తిందన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నిరంతరం రాష్ట్రాభివృఎద్ధికి కృఎషి చేస్తున్నారన్నారు. ఆయన కష్టాన్ని గుర్తించిన నంద్యాల ప్రజలు వెన్ను దన్నుగా నిలిచారన్నారు. బట్టలూడదీయమ్మన్నవారికే నంద్యాల ఓటర్లు సరైన గుణపాఠం చెప్పారన్నారు. నంద్యాల ప్రజలు అసహ్యించుకున్నా బుద్ధి మార్చుకోని జగన్... అధికార పార్టీ నేతలను కాకినాడలోనూ సముద్రంలో కలిపేయాలంటూ నోటికి పనపృజెప్పారన్నారు. ఓటు అనే ఆయుధంతో జగన్ ను కాకినాడ ప్రజలు సముద్రంలో కలిపేయబోతున్నట్లు మంత్రి తెలిపారు.



జగన్మోహన్‌రెడ్డి ఇంకా ప్రజాస్వామ్యంలోకి అడుగుపెట్టినట్టు లేరన్నారు. జగన్మోహన్ రెడ్డి నంద్యాల ప్రజలను అవమానపర్చారన్నారు. నంద్యాలలో వైకాపాకు ఓటు వేసిన ప్రజలకు కనీసం కృఎతజ్ఞతలు చెప్పాలనే ఇంగిత జ్ఞానం కూడా జగన్ కు లేకపోవడం దురదృఎష్టకరమన్నారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు ప్రజాసామ్య విలువలు అలవర్చుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో జగన్మోహన్ రెడ్డి లాంటి నాయకుడు ఉండకూడదనే నిర్ణయానికి ప్రజలు వచ్చారని, నంద్యాల ప్రజలు ఓటుతో ఇప్పటికే తమ నిర్ణయాన్ని తెలిపారన్నారు. కాకినాడ ప్రజలు కూడా ఇటువంటి నిర్ణయాన్నే తీసుకున్నారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు చేపడుతున్న అభివృఎద్ధి, సంక్షేమానికి కాకినాడ ప్రజలు పట్టం కట్టారన్నారు. టీడీపీ-బీజేపీ కూటమి 38 నుంచి 40 స్థానాలు కైవసం చేసుకుంటుందన్నారు. నంద్యాల ఫలితంతో పార్టీలో ఉండలా...వద్దా? అని వైకాపా తర్జనభర్జన పడుతున్నారన్నారు. కాకినాడ ఓటర్ల తీర్పు తరవాత జగన్ తో ప్రస్తుతం ఉన్నవారు కూడా ఉండబోరని మంత్రి ప్రత్తిపాటి తెలిపారు.

7న రైతు సాధికార సంస్థ ముట్టడి



విజయవాడ, సూర్య బ్యూరో : ఒకే దఫా రైతు రుణమాఫీ డిమాండుతో సెప్టెంబరు 7వ తేదీన విజయవాడ సమీపంలోని గన్నవరంలో ఉన్న రైతు సాధికార సంస్థ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ ఉపాధ్యక్షుడు రావుల వెంకయ్య తెలిపారు. దేశ వ్యాప్తంగా రైతుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబరు 1వ తేదీ నుంచి 7 వరకూ రైతాంగ డిమాండ్ల వారోత్సవాన్ని నిర్వహించాలని ఇటీవల ఢిల్లీలో జరిగిన ఏఐకేఎస్ సమావేశంలో తీర్మానించినట్లు ఆయన వివరించారు. ఇందులో భాగంగా వారం రోజులపాటు అన్ని జిల్లాల్లోనూ ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామన్నారు. చివరిరోజైన 7న జరిగే 'చలో గన్నవరం' కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలువునిచ్చారు. నగరంలో జరిగిన ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉద్యమ స్ఫూర్తితో 'వనం-మనం' చేపట్టాలి

- హరితాంధ్రప్రదేశే మన లక్ష్యం
- ప్రభుత్వ లక్ష్యాలు అందిపుచ్చుకోవాలి
- నవంబర్ 4 లోపు 25 కోట్ల మొక్కలు నాటాలి
- 'వనం-మనం'పై విస్తృత ప్రచారం చేపట్టాలి
- ప్రతి శనివారం 'ప్రకృతి పిలుస్తోంది' కార్యక్రమం
- ఎర్రచందనం స్మగ్లింగ్ నివారణకు పటిష్ఠ చర్యలు
- కాలుష్యం వెలువరించే పరిశ్రమలపై కఠిన చర్యలు
- రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్ధా రాఘవరావు

వెలగపూడి, మేజర్‌న్యూస్ : హరిత్రాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'వనం-మనం' కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఎట్టి పరిస్థితుల్లో నవంబర్ 4వ తేదీ కల్లా 25 కోట్ల మొక్కలు నాటాలని దీని కోసం అటవీ శాఖ అధికారులు మరింత చిత్తశుద్ధితో పని చేయాలని రాష్ట్ర పర్యావరణం, అడువులు, శాస్త్ర సాంకేతిక శాఖా మంత్రి శిద్ధా రాఘవరావు అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో అధికారులు ఉదాసీనత వహిస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. బుధవారం సాయంత్రం వెలగపూడి సచివాలంలోని తన కార్యాలయంలో పర్యావరణ, అడువులు, శాస, సాంతికేతిక శాఖలకు శాఖలకు చెందిన ఉన్నతోద్యోగులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వనం-మనం కార్యక్రమం అమలవుతున్న తీరును గురించి అధికారులను అడిగితెలుసుకున్నారు. వనం-మనం కార్యక్రమానికి ప్రసార మధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించి ప్రజల్లోకి తీసుకెళ్లి మరింత అవగాహన కల్పించవల్సిందిగా అధికారులను ఆదేశించారు. వనం-మనం కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 9 కోట్ల మొక్కలను రాష్ట్రవ్యాప్తంగా నాటినట్లు అధికారులు మంత్రికి తెలిపారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నివారణకు మరింత పటిష్ట చర్యల తీసుకోవడంతో పాటు స్మగ్లర్ల పట్ల ఉదాసీనంగా వ్యహరించే అధికారుల పట్ల కఠినంగా వ్యవహరించవల్సిందిగా అదికారులను ఆదేశించారు. పొల్యూషన్ బోర్డ్‌పై సమీక్షిస్తూ పర్యావరణానికి హాని కలిగించే ఉద్గారాలను వెలువరించే పరిశ్రమల పట్ల కఠినంగా వ్యహరించాలని, స్టోన్ క్రషర్స్ యూనిట్లు వెలువరించే కాలుష్యం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని వీటి మీద కూడా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి (అప్ కాస్ట్) ఆధ్వర్యంలో 25వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్-2017ను ప్రకాశం జిల్లా ఒంగోలులో నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఎపి రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ సహకారంతో భవిష్యత్తులో సబ్-రీజినల్ సైన్స్ సెంటర్ ను రాజమహేంద్రవరంలో, 9 డి-థియేటర్, 3 డి ప్లానిటోరియం, పేటెంట్ ఇన్‌పర్మేషన్ సెంటర్, ఓషన్, అట్మాస్పియరిక్ సిబ్బంది కొరతను అధిగమించేందుకు త్వరలోనే చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇటీవల అంతర్జాతీయ బిడ్లను ఆహ్వానించి ఎర్రచందనం వేలం వేయడం జరిగిందని ఈ వేలంలో 467.059 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం విక్రయం ద్వారా రూ 88.40 కోట్ల ఆదాయాన్ని అర్జించండం జరిగిందన్నారు. ప్రతీ త్రైమాసికానికి ఒకసారి రాష్ట్రంలో ఎర్రచందనాన్ని వేలం ద్వారా విక్రయిం చనున్నట్లు తెలిపారు. దివాస్ చెరువు, గార్గేయపురం నగరవాసులను ప్రారంభించడం జరిగిందన్నారు. నెల్లూరు, దివ్యారామం (చిత్తూరు జిల్లా) నల్లపాడు (గుంటూరు జిల్లా) కడపలో నగరావనాలు సెప్టెంబర్‌లో పూర్తి కానున్నాయని, కూడేరు (అనంతపురం జిల్లా), చిత్తూరు, విజయవాడ (కొత్తూరు రిజర్వ్ ఫారెస్ట్) నగరవనాలు పని జరుగుతుందని, విజయనగరం, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో నగరవనాలను స్థల సేకరణ చేయవల్సి ఉందని తెలిపారు.



వనం-మనం కార్యక్రమంలో భాగంగా ప్రతీ శనివారం ప్రకృతి పిలుస్తోంది కార్యక్రమం ద్వారా వనాలు, అడవుల గురించి విద్యార్థులకు అవగాహనా శిబిరాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఈ సమీక్షా సమావేశం ప్రిన్సిపల్ సెక్రటరీ అనంతరాము, పిసిసి ఎఫ్ సారంగి, సొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ సెక్రటరీ, ప్రసాద్, బివిఏ కృష్ణ ప్రసాద్ మెంబర్ సెక్రటరీ ఏపిసీవోఎస్టీ మరియు అటవీ శాఖాకుచెందిన పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు.

దుర్గమ్మ హుండీ ఆదాయం రూ.1.90 కోట్లు



విజయవాడ, సూర్యబ్యూరో : శ్రీదుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం హుండీల ఆదాయాన్ని మల్లికార్జున మహా మండపం ఆరో అంతస్తులో దేవస్థానం సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు లెక్కించారు. 34 హుండీల్లో 21 రోజుల్లో వచ్చిన కానుకలను లెక్కించగా రూ. 1,90,16, 127 ఆదాయం వచ్చింది. అందులో రూ. 8,36,927ల చిల్లర నాణేలున్నాయి. చిల్లర నాణేలను బ్యాంకు సిబ్బంది స్వీకరించి అందుకు సంబంధించి వచ్చే కమిషను కూడా కలిపి బ్యాంకులో అధికారులు డిపాజిట్టు చేశారు. 685 గ్రాముల బంగారం వస్తువులు, 6.430 కిలోల వెండి వస్తువులను భక్తులు మొక్కుల రూపంలో చెల్లించుకున్నారు. కరెన్సీ యూఎస్ఏ డాలర్లు 475, సింగపూర్ డాలర్లు 25, ఓమెన్ కరెన్సీ 400, కువైట్ దీనార్లు 7, బ్రిటన్ పౌండ్స్ 10, ఇరాక్ దీనార్లు 1000 వచ్చాయి. హుండీల లెక్కింవులో స్వచ్ఛంద సంస్థల సిబ్బంది, సీనియరు సిటిజన్లు అధిక సంఖ్యలో పాల్గొనడంతో లెక్కింవు మధ్యాహ్నాంతో ముగిసింది. లెక్కింవును ఈవో సూర్యకుమారి, పీఆర్వో అచ్యుతరామయ్య, సూపరింటెం డెంట్ కష్ణప్రసాద్ పర్యవేక్షించారు.

రైతు బజార్లలో మౌలిక వసతులకు ప్రాధాన్యం

జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు

విజయవాడ, సూర్యబ్యూరో : రైతు బజార్లలో మౌలికవసతులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకు తగిన విధంగా ప్రతిపాదనలు పంపాలని జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు తెలిపారు. బుధవారం స్ధానిక జె.సి ఛాంబర్‌లో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రైతు బజార్ల ఎస్టేట్ ఆధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బజార్లలలో కంప్యూటర్లను, సి.సీ కెమెరాలను వెనువెంటనే ఏర్పాటు చేయాలన్నారు. రైతు బజార్లలో పూర్తి స్ధాయిలో ఎలక్ట్రానిక్ వెయింగ్ మిషన్లను, ధరల పట్టిలకు సంబంధించి డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని వివిధ రైతు బజార్లలో 1638 స్టాల్స్ నిర్వహణలో ఉండగా వాటిలో ఖాళీగా ఉన్న షావులను వెంటనే భర్తీ చేయాలని తెలిపారు. ప్రతి రైతు బజార్ పరిధిలో అద్దెకు ఇచ్చే షావులు పూర్తి స్ధాయిలో భర్తీ చేయాలన్నారు. కేటగిరీల వారీగా మార్గదర్శకాలకు లోబడి రైతుబజార్లలో షావుల నిర్వహణ ఉండాల న్నారు. కొందరు ఎస్టేట్ ఆధికారులపై ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిని రాకుండా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. పనితీరులో మార్పు లేకపోతే చర్యలు కఠినంగా ఉంటాయని జె.సి హెచ్చరించారు. రైతు బజార్ల ద్వారా వసూలు చేసే రుసుము లను తక్షణం వసూలు చేయాలని, ఈ ప్రక్రియ అన్‌లైన్ విధానంలో లేదా బ్యాంక్ ఖాతాకు జమచేసే విధానంలో మాత్రమే ఉండాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఎటు వంటి నగదు లావా దేవిలకు ఆస్కారం ఉండరాదని గంధం చంద్రుడు పేర్కొన్నారు. రైతుబజార్ల అన్నింటిల్లోను కంప్యూటర్లను, సి.సీ కెమెరాలను, స్కానర్లను వెంటనే ఏర్పాటు చేయాలని జిల్లా మేనేజర్ రాజబాబును ఆదేశిం చారు. బోర్‌వెల్, విద్యుదీకరణ, టాయిలెట్స్ తదితర ప్రాధాన్యత మౌలిక వసతులపై జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. పారిశుద్ధ్యం నిర్వహణకు ఆధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందు కోసం తగిన ఎజెన్సీని గుర్తించి ఆదాయం సమకూర్చే విధివిధానాలను ప్రతిపాదించాలని ఆయన తెలిపారు. రైతుబజార్లలో నిర్వహణా సామర్ధ్యం, ఆదాయం, తాకిడి, ఆధారంగా అవసరమైతే అదనపు ఎస్టేట్ అధికారుల నియామకానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమీక్షలో డి.ఎం రాజబాబు, జిల్లాలోని అన్ని రైతుబజార్ల ఎస్టేట్ ఆధికారులు పాల్గొన్నారు.



జిల్లా సైనిక సంక్షేమ అధికారుల సమావేశం



విజయవాడ, సూర్యబ్యూరో: కమోడోర్ యం.వి. యస్. కుమార్, వి.యస్.యం (రిటైర్డ్) సంచాలకులు, సైనిక సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్, విజయవాడ వారు 30న తన కార్యాలయంలో రాష్ట్రంలోని జిల్లా సైనిక సంక్షేమ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారులందరూ తమ తమ జిల్లాకి సంబంధించిన మాజీ సైనికులు, వారి వితంతువుల వివరాలు, వారి కార్యాలయముల ద్వారా వారికి అందచేస్తున్న సహాయం మరియు ఇతర వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కమోడోర్ యం. వి.యస్. కుమార్, వి.యస్.యం (రిటైర్డ్), సంచాలకులు, సైనిక సంక్షేమ శాఖ వారు జిల్లా సైనిక సంక్షేమ అధికారులతో మాజీ సైనికులు, వారి వితంతువులకు ప్రస్తుతం అమలులోఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సదుపాయాలు వాటి అమలు తీరు గురించి పూర్తి స్థాయిలో సమీక్షించారు. ప్రత్యేక నిధి (స్పెషల్ ఫండ్) నుండి మాజీ సైనికులు, వారి వితంతువులకు అందించే రాయితీలకు సంబం ధించి కొంత వెసులుబాటు కల్పించి త్వరితగతిర అందించేలా సూచనలు చేసారు. ప్రస్తుత అమలులోఉన్న సదుపాయాలు నేరుగా మాజీ సైనికులు, వారి వితంతువులకు చేరవేయుటలోగల లోటుపాట్ల గురించి విశదంగా చర్చించారు. మాజీ సైనికులు, వారి వితంతువుల సమస్యలు త్వరిత గతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశం నందు టి. స్వర్ణకుమారి, సహాయ సంచాలకురాలు, జిల్లా సైనిక సంక్షేమ శాఖాధికారులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఇళ్లు నిర్మించటంపై ప్రత్యేక శ్రద్ధ

సీసీఎల్ఏ కమిషనర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ పునీథా

విజయవాడ, సూర్య బ్యూరో : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదవారికి ఇళ్ళు నిర్మించటంపై ప్రదానంగా దృష్టి నిలిపాయని, అలాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టును అనుకున్న విధంగా ముందుకు తీసుకెళ్లటానికి అధికారులు భూసంబంధమైన విషయాలపై తక్షణమే దృష్టి సారించి పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ వునీథా ఆదేశించారు. బుధవారం సీసీఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ వునీత 13 జిల్లాల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ కష్ణా జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. కేంద్రప్రభుత్వం పేదలకు ఇళ్లు నిర్మాణం కోసం ప్రతిష్టాత్మకంగా అనుకున్న విధంగా నిర్మాణాలను పూర్తిచేసి సకాలంలో ఆయా ప్రాజెక్టులు పూర్తిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అందుకోసం అధికారులు వేగవంతంగా భూసంబంధ అంశాలకు సంబంధించిన సర్వే తదితర పనులను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కషితో దేశంలోనే ఏరాష్ట్రానికి కేటాయింవులు జరగని విధంగా కేంద్రప్రభుత్వం 5,85,315 ఇళ్ళను మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయా ఇళ్ల నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టి పూర్తి చేయాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని అధికారులకు వివరించారు. ఇప్పటికి జిల్లాలో మూడు లక్షల పైచిలుకు ల్యాండ్ సర్వేకు సంబంధించి ఎఫ్ఎంబీ డిజిటలైజేషన్ కావాల్సి ఉందన్నారు. సర్వే పనుల ను వేగవంతం చేయాలని, సర్వే అధికారులు తగిన ప్రణాళికలను రూపొందించాలని ప్రత్యేక కమీ షనర్ సూచిం చారు. ప్రజా సాధికారిక సర్వేపై కూడా ఈ వీడియో కాన్ఫరె న్స్‌లో పలు సూచన లను ఐటీఈ, సీ శాఖ వారు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్‌వో వేణుగోపాల రెడ్డి, సబ్‌కలెక్టర్ హరీష్, ఏడీ సర్వేయర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





అమృత వాక్కులు

- భగవద్భక్తి పుస్తకాలు చదవడం వల్ల రాదు. చదివి ఎవరూ పారమార్థికులు కాలేరు. అందులో చెప్పబడిన ధర్మాలు ఆచరిస్తే సార్థకత.
- భగవత్సాక్షాత్కారానికి మనస్సును పూర్తిగా స్వాధీన పరచుకోవాలి. యోగి మనస్సుకు లొంగకుండా, మనస్సునే ఎల్లప్పుడూ తన స్వాధీనంలో ఉంచుకోవాలి.

సూర్య ఆరాధన







వేయి వసంతాల భద్రకాళి ఆలయం



భద్రకాళీ చెరువు తీరంలో ప్రకృతి శోభతో ప్రశాంతమైన వాతావరణంలో విరాజిల్లుతోంది భద్రకాళీ అమ్మవారు. వరంగల్–హన్మకొండ ప్రధాన రహదారిపై పాలి టెక్నిక్ కాలేజీ నుండి 1.5 కిలో మీటర్ల దూరంలో ఉంది భద్రకాళీ అమ్మవారి ఆలయం. ఈ దేవాలయంలో దేవి విగ్రహం దాదాపు 9 అడుగుల ఎత్తు 9 అడుగుల వెడల్పుతో కన్నుల పండువగా అలరారుతూ, భక్తులను కటాక్షిస్తూ కనిపిస్తుంది. ఇక్కడ అమ్మవారి కుడివైపు ఉన్న 4 చేతులలో ఖడ్గం, ఛురిక, జపమాల, డమరుకం, ఎడమవైపున ఉన్న 4 చేతులలో ఘంట, త్రిశూలం, ఛిన్నమస్తకం, పానపాత్రలు ధరించి, అష్టభుజాలతో అమ్మవారు పశ్చిమాభిముఖంగా గర్భగుడిలో కొలువై ఉంది.

- శ్రీ భద్రకాళీ దేవాలయము క్రీస్తు శకం 625 లోనే నిర్మించిపబడిందని స్థానికుల కథనం.
- వేంగీ చాళుక్యులపైన విజయం సాధించటానికి, పశ్చిమ చాళుక్య ప్రభువైన రెండవ వులకేశి ఈ ఆలయాన్ని నిర్మించి, అమ్మవారిని ఆరాధించి నట్లు చెబుతారు.
- అందుకు ఆధారం అమ్మవారి విగ్రహం ఒక పెద్ద ఏకాండ శిలమీద చెక్కబడి ఉండటమే.
- ఈ విధంగా ఏకాండ శిలలో విగ్రహం చెక్కటం చాళుక్య సంప్రదాయంలో కనిపిస్తుంది.
- రెండవది ఈ ఆలయ నిర్మాణానికి నిలిపిన మూలస్తంభాలు చతుర్ర సాకారం లో ఉన్నాయి.
- కాకతీయుల స్తంభ విన్యాసం వర్తులాకారంలో కనిపిస్తుంది.



ఆలయ చరిత్ర..కాకతీయ రాజు ప్రతాపరుద్రుని కాలానికే అమ్మవారు భక్తులకు కొంగు బంగార మై వారి కోర్కెలను తీరుస్తూ ఉన్నట్లు... పతాపరుద్ర చరిత్రము, సిద్ధేశ్వర చరిత్రము గ్రంథాల ద్వారా తెలుస్తోంది. ఒకనాడు సుదర్శనమిత్రుడనే పండితుడు నూరుగురు విద్వాంసులు కొలువగా ఏనుగుమీద ఎక్కి ఏకశిలానగరానికి వచ్చి ప్రతాపరుద్రుని కొలువు కూటానికి వచ్చానని చెప్పాడట. అది విన్న వి ద్వాంసులు అతనిని అవమానపరచి పంపివే శారు. దెబ్బతిన్న సుదర్శనమిత్రుడు, ఆ వి ద్వాంసులను ఎలాగైనా జయించాలనే ఉద్దేశతో ఈ వేళ కృష్ణ చతుర్దశి, రేవు అమావాస్య, మీరు కాదంటారా? అని ప్రశ్నించాడట. విద్వాంసులు ఇరకాటంలో పడ్డారు. ఎందుకంటే, ఔనంటే సుదర్శనమిత్రుని వాదం అంగీక రించినట్లు అవుతుంది. కాదంటేనే అతనిని ఓ డించినట్లవుతుంది అని నిర్ణయించి, రేవు పౌర్ణమి అని వాదించారట. విద్వాంసులు గెలవాలంటే మర్నాడు పౌర్ణమి కావాలి. సంకట స్థితి నుంచి తమను రక్షించుకోటానికి ఆ విద్వాంసుల లో ప్రధానుడైన శాఖవెల్లి మల్లికార్జున భట్టు ఆ రాత్రి హనుమ కొండకు వెళ్ళి శ్రీ భద్రకాళీదేవిని పూజించి ఆ దేవిని 11 శ్లోకాలతో స్తుతించాడట. సంతుష్టురాలైన ఆ తల్లి ప్రత్యక్షమై నీ మాటనే నిలువుతానని వరమిచ్చిందట. మరునాటి రాత్రి నిండు పున్నమిలాగా వెలుగొందిన చంద్రుని చూసి, సుదర్శనమిత్రుడు క్షమాపణ వేడుకొన్నాడట. ఇది కేవలం దైవీశక్తి కాని, మానవశక్తి కాదని అంగీకరించి వెళ్ళిపోయాడట. ఆ విధంగా శ్రీ భద్రకాళీదేవి భక్తులను కటాక్షించటం ఆనాటి నుంచే కనిపిస్తుంది. ఈ వృత్తాంతంలో పేర్కొనబడిన శాఖవెల్లి మల్లికార్జున భట్టు ప్రతాపరుద్రుని ఆస్థానంలోనివాడు. కనుక ప్రతాపరుద్రుని కాలంనాటికే భద్రకాళీ దేవాలయం ప్రసిద్ధమై ఉండినట్లు స్పష్టమవుతుంది. క్రీస్తు శకం 1323లో కాకతీయ సామ్రాజ్య పతనానంతరం ఈ దేవాలయం ప్రాభవాన్ని కోల్పోయినట్లు కనిపిస్తుంది. అదీ కాక హైదరాబాదు సంస్థానంలో సాగిన గోల్కొండ నవాబుల పాలన, రజాకార్ల దుశ్చర్యల ఫలితంగా దాదావు 1950 వరకూ ఈ దేవాలయం వునరుద్ధరణకు నోచుకోలేదు. 1950లో ఒకరోజు ఈ ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ గణేష్ శాస్త్రి, స్థానిక శ్రీవైష్ణవ పండితులు శ్రీమాన్ ముడుంబైరామానుజా చార్య నగరంలో ఉన్న ఒక ప్రముఖ వ్యాపారి మగన్‌లాల్ సమేజా వద్దకు ఆలయ పునరుద్ధరణకు సహకరించవలసిందిగా కోరడానికి మరునాడు ఉదయం వెళ్లామని నిశ్చయించుకున్నారు. అదే రాత్రి శ్రీమగన్ లాల్ సమేజా గారికి అమ్మవారు కలలో కనపడి రేవు నీ దగ్గరికి ఇద్దరు వ్యక్తులు వస్తారు వారితో పాటు నువ్వు నా దేవాలయానికి వచ్చి నన్ను సేవించు అని అమ్మవారు ఆదేశించిందట. మరునాడు ఉదయం తన ఇంటికి వచ్చిన ఆ ఇద్దరు వ్యక్తులను దేవదూతలుగా భావించి ఆ వ్యాపారి ఆలయానికి వచ్చి అమ్మ వారిని దర్శిం చి నా కుమార్తెకు పడిపోయిన మాట తిరిగి వస్తే ఆలయ వునురుద్ధరణకు నావంతు సహకారం అందిస్తానని శాస్త్రి గారికి మాట ఇవ్వగా శ్రీ గణేశ శాస్త్రి గారు ప్రతినిత్యం అమ్మవారికి అభిషేకించిన జలాన్ని ఒక మాసం వరకు క్రమం తప్పకుండా శ్రీమగన్ లాల్ సమేజా కూతురికి తీర్థం పెట్టడం ద్వారా ఆమెకు పోయిన కంఠస్వరం తిరిగి వచ్చింది. అమ్మవారికి మహిమకు ముగ్ధుడైన శ్రీమగన్‌లాల్ సమేజా ఆలయాన్ని వునరుద్ధరించడానికి పూనుకున్నారు.అతనికి ఎంతోమంది మహనీయులు సహకారం అందించారు. ఏమైనప్పటికీ కనీసం వెయ్యి సంవత్సరాల చరిత్రగలది ఈ శ్రీ భద్రకాళీ దేవాలయం.

ఆలయ నిర్మాణ విశేషాలు...శ్రీ భద్రకాళీ దేవాలయము క్రీస్తు శకం 625 లోనే నిర్మించిపబడిందని స్థానికుల కథనం. వేంగీ చాళుక్యులపైన విజయం సాధించటానికి, పశ్చిమ చాళుక్య ప్రభువైన రెండవ వులకేశి ఈ ఆ లయాన్ని నిర్మించి, అమ్మవారిని ఆరాధించి నట్లు చెబుతారు. అందుకు ఆధారం అమ్మవారి విగ్రహం ఒక పెద్ద ఏకాండ శిలమీద చెక్కబడి ఉండటమే. ఈ విధంగా ఏకాండ శిలలో విగ్రహం చెక్కటం చాళుక్య సంప్రదాయంలో కనిపిస్తుంది. రెండవది ఈ ఆలయ నిర్మాణానికి నిలిపిన మూలస్తంభాలు చతుర్ర సాకారం లో ఉన్నాయి. కాకతీయుల స్తంభ విన్యాసం వర్తులాకారంలో కనిపిస్తుంది. ఆ కారణాల వల్ల ఈదేవాలయం చాళుక్యుల కాలంలో నిర్మింపబడిందని కొందరి ఊహ. అయితే ఆలయ స్తంభాలు చెక్కిన విధానం, ఆ స్తంభాలను నిలబెట్టిన విధానం, విశాలమైన ముఖ ద్వారం అన్నీ కాక తీయుల కాలంలో నిర్మింపబడిందేనని అనిపి స్తుంది. ఇక 1950లో వునరుద్ధరించే సమయం వరకూ అమ్మవారు వ్రేలాడు తున్న నాలుకతో రౌద్రరసం ఉట్టిపడుతూ భయంకరంగా ఉండేది. అలాంటి రౌద్రస్వరూపిణిని నోటిలో అమృత బీజాలు వ్రాసి భీకరమైన ముఖాన్ని ప్రసన్నంగా మార్పించారు. అంతేగాక అమ్మవారి గుడిలో శ్రీచండీయంత్ర ప్రతిష్ఠ చేసి, ప్రతి సంవత్సరమూ శరన్నవరాత్రులు, వసంత నవరాత్రులు, ప్రతి నిత్యం దూపదీప నైవేద్యాదులు అనే సంప్రదాయాలను వునరుద్ధరించారు.

యోగులు తపస్సు చేసిన గుహ గర్భాలయానికి రెండువైపులా రెండు చిన్న గదులు ఉన్నాయి. ఆవి బహుశా యోగులో సిద్ధులో తపస్సు చేసుకోటానికి ఉపయోగించే వేమో అనిపిస్తుంది. అమ్మవారి దేవాలయానికి దక్షిణ భాగాన ఒక గుహ ఉన్నది. అందులో యోగులు తపస్సు చేసుకుంటూ ఉండేవారని ప్రతీతి. అమ్మ వారి గుడికి వెళ్ళేదారిలో, చెఱవు ప్రక్కన ఉన్న ఒక పెద్ద కొండమీద గణపతి విగ్రహం ఒకటి ఉండేది. కొం డతో పాటు అది కూడా అంతరించిపోయింది. 1966లో వరంగల్–ఖాజీపేట ప్రధాన రహదారిగుండా శ్రీ భద్రకాళీ దేవాలయానికి బీటీ రోడ్డు నిర్మించారు. వీది దీపాలు ఏర్పాటు చేశారు.ఇక అమ్మవారికి ఎదురుగా పెద్ద చెఱవు ఒకటి ఉన్నది. ఇదే భద్రకాళీ చెఱవు. వరంగల్ నగర ప్రజలకు తాగునీటి సరఫరా ఈ చెఱవు నుండే జరుగుతుంది.

ఇతర ఆలయాలు... మహామండపంలో దక్షిణంవైపున ఒక శిలమీద చెక్కిన పార్వతీపరమేశ్వరుల విగ్రహాలు ఉన్నాయి. ఈ విగ్రహాలు భద్రకాళీ అమ్మవారు ఉన్న భూమియలముతో సమానంగా ఉండటం వలన ఇవి కూడా ప్రాచీనకాలవువే అనిపిస్తుంది. అదీకాక, ఇక్కడ ఈశ్వరుడు లింగరూపంలో కాక పార్వతీపరమేశ్వరుల రూపంలో ఉండటం ఇక్కడి విశేషం. శివపార్వతులిద్దరినీ ఒకే రాతిలో చెక్కిన ఉమా మహేశ్వర విగ్రహాలు కూడా కాకతీయ శిల్పాలలో కనిపిస్తాయి. ఆలయ ముందుభాగంలో మహామండపం ఒకటి నిర్మించారు. అందులో ధ్వజస్తంభం, సింహవాహనం, బలిపీఠం, సుబ్రహ్మణేశ్వరుడు, ఆంజనేయస్వామి కొలువై ఉన్నారు.

తొలిసూర్యకిరణం గర్భగుడిలోకి ప్రవేశించే ఆలయం

సూర్యభగవానుని దేవాలయం అనగానే మనకు ముందుగా గుర్తుకొచ్చేది కోణార్క్ సూర్యదేవాలయం. ఎందుకంటే దేవాలయాలలో కన్నా సూర్యభగవానుని దేవాలయం చాలా అరుదైనదని చెప్పాలి.అయితే కోణార్క్ తర్వాత అంతటి ప్రాశస్త్యం ఉన్న సూర్య దేవాలయం మన నవ్యాంధ్రప్రదేశ్‌లోని అరసివెల్లి సూర్య దేవాలయం. ఇవే కాకుండా గుజరాత్ లోని మోఢేరా సూర్య దేవాలయానికి కూడా ఎంతో చరిత్ర వుంది. స్కంద, బ్రహ్మ వురాణాలలో కూడా ప్రస్తావనకు నోచుకున్న అరుదైన ప్రాంతంలో వెలసిన మోఢేరా టెంవుల్ విశేషాలను మనం ఇప్పుడు తెలుసుకుందాం.



అహమ్మదాబాద్ నుంచి 100కి.మీ లలో వున్న వుష్పవతి నది ఒడ్డున మోఢేరా సూర్య దేవాలయం వుంది. ఈ ఆలయాన్ని క్రీస్తు పూర్వం 1022, 1063లో చక్రవర్తి భీందేవ్ సోలంకి నిర్మించారు. క్రీస్తు పూర్వం 1025, 1026 ప్రాంతంలో సోమనాథ్‌తో పాటు చుట్టుపక్కల వున్న ప్రాంతాలను విదేశీ ఆక్రమదారుడైన మహమ్మద్ గజనీ తన ఆధీనంలోకి తీసుకున్నారు. దీనికి సంబంధించి దేవాలయంలోని గర్భగుడిలోని ఒక గోడపై చెక్కబడి ఉంది. గజనీ ఆ ప్రాంతాలను ఆక్రమించుకోవడంతో సోలంకీలు తమ పూర్వవైభవాన్ని కోల్పోయారు. అహిల్‌వాడ్ పాటణ్ సోలంకి సామ్రాజ్యానికి రాజధానిగా చెప్పుకునే ' అహిల్‌వాడ్ పాటణ్ ' కూడా తన గొప్పతనాన్ని, వైభవాన్ని పూర్తిగా కోల్పోవడం ప్రారంభించింది. సోలంకి తమ పూర్వవైభవాన్ని కాపాడుకునేందుకు సోలంకి రాచరికవు కుటుంబం, వ్యాపారులు ఓ జట్టుగా ఏర్పడి అందమైన ఆలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కులదేవత సోలంకి కుటుంబీకులు సూర్య వంశస్థులు. వారు సూర్యుడ్ని తమ కులదేవతగా కొలిచేవారు. కాబట్టి వారి ఆరాధ్య దైవమైన సూర్యుడ్ని కొలిచేందుకు ఓ అందమైన సూర్య మందిరాన్ని నిర్మించాలనుకున్నారు. ఈ విధంగా మోఢేరా సూర్యదేవుని ఆలయం నిర్మితమైంది. ఇక దేశంలో సూర్యదేవుని ఆలయాలు భారతదేశంలో మూడు సూర్యదేవుని ఆలయాలున్నాయి. వీటిలో మొదటిది ఒరిస్సాలోని కోణార్క్ మందిరం, రెండవది జమ్మూలోనున్న మార్తాండ్ ఆలయం, మూడవది మన రాష్ట్రంలోని అరసవెల్లి, నాల్గవది ఇప్పుడు మనం చెప్పుకుంటున్న గుజరాత్‌లోని మోఢేరాకు చెందిన సూర్య మందిరం.

గర్భగుడిలోకి తొలి సూర్యకిరణం.. ఈ ఆలయ నిర్మాణంలో అప్పటి శిల్పుల సాంకేతిక నైపుణ్యం ఉట్టి పడుతుంది. తొలి సూర్యకిరణం సూర్యోదయం జరిగిన వెంటనే తొలి సూర్యకిరణం ఆలయగర్భగుడిలోకి ప్రవేశించేలా ఆలయ నిర్మాణం చేపట్టారు. శిల్పకళలకు కాణాచి అయిన ఈ ఆలయంలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన ప్రత్యేకమైన విశేషం ఒకటుంది. అదేంటంటే ఈ ఆలయ నిర్మాణంలో సున్నం ఏమాత్రం ఉపయోగించకపోవటం విశేషం.భీందేవ్ ఇరానీ శిల్పకళా శైలిలో రెండు భాగాలుగా ఈ ఆలయాన్ని భీందేవ్ నిర్మించారు. తొలి భాగం ఇందులో తొలి భాగం గర్భగుడి కాగా, రెండవది సభామండపం, మందిర గర్భ గుడి లోపల పొడవు 51అడుగుల 9అంగుళాలు. అలాగే వెడల్పు 25అడుగుల 8అంగుళాలుగా నిర్మించారు. మందిరంలోని సభామండపంలో మొత్తం 52స్తంభాలు వున్నాయి. ఈ స్థంభాలపై అత్యద్భుతమైన కళాఖండాలు,పలు దేవతల చిత్రాలను చెక్కారు. రామాయణం, మహాభారతంలోని ప్రధాన విషయాలను చెక్కారు. స్తంభాల కింది భాగంలో చూస్తే అష్ట కోణాకారంలోను అదే పైభాగంలో చూస్తే గుండ్రంగా కనపడతాయి. ఇక సభామంటపానికి ఎదురుగా విశాలమైన మడుగు వుంది. దీనిని ప్రజలు సూర్యమడుగు లేదా రామ మడుగు అని పిలుస్తారు.´అల్లావుద్దీన్ ఖిల్జీ ఈ ప్రాంతాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకునే సమయంలో సూర్యమందిరాన్ని పూర్తిగా ధ్వంసం చేసాడు. మందిరంలోని విగ్రహాలను తునాతునకలు చేసేసాడు. ప్రస్తుతం భారతీయ వురావస్తుశాఖ ఈ ప్రాంతాన్ని తన ఆధీనంలోకి తీసుకుని సంరక్షిస్తోంది.

పురాణ నేపథ్యం..స్కాందవురాణం, బ్రహ్మ వురాణాలను అనుసరించి ప్రాచీనకాలంలో మోఢేరా చుట్టుపక్కల వున్న ప్రాంతాలను ధర్మరన్య అని పిలిచారు. శ్రీరాముడు రావణున్ని సంహరించిన తరువాత తన పాపాలకు ప్రాయశ్చిత్తం కోసం, బ్రహ్మహత్యా పాపం నుంచి బయటపడేందుకు తగిన పవిత్రమైన స్థానం చూపించమని తన గురువైన వశిష్టుడ్ని అడి గాడని వురాణాలు చెప్త న్నాయి. దీంతో వశిష్ట మహర్షి ధర్మరన్య వెళ్ళ మని శ్రీరామచంద్రుడికి సలహా ఇచ్చాడు. ఆ క్షేత్రమే ఇప్పుడు మోఢేరా అనే పేరుతో పిలవబడుతోంది. శిల్పకళకు కాణాచి, ఉషోదయ వేళ తొలి సూర్యకిరణాలు గర్భగుడి లోకి ప్రవేశించే అద్భుత దృశ్యాలు చూడాలంటే మోఢేరా వెల్లితీరవల్సిందే!



సూర్య
హైదరాబాద్
గురువారం
31 ఆగస్టు 2017

cinema@suryaa.com

సూర్య సినిమా

యాక్షన్ వర్సెస్ మెగా పవర్ చిత్రమా?



మాస్ ను ఊరమాస్ చేసే దర్శకుడు బోయపాటి శీను ఒక వైపు, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మరోవైపు వీరి కాబినేషన్ లో సినిమా అంటే ఊహించండి ఏ రేంజ్ లో ఉంటుందో... అదే ఇప్పుడు జరగనుందట, వీరిద్దరి కాంబినేషన్‌లో ఓ చిత్రం రాబోతోన్నట్లు సమాచారం. దీనికి అల్లు అరవింద్ నిర్మాతగా వ్యవహరించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బోయపాటి ఈ సినిమా కథను సిద్ధం చేస్తున్నారట. ఇదే నిజమైతే చెర్రీ–బోయపాటి కలయికలో వస్తోన్న తొలి చిత్రం అవుతుంది. చెర్రీ ప్రస్తుతం సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న రంగస్థలం చిత్రం షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. సమంత ఈ చిత్రానికి కథానాయిక. పల్లెటూరి నేపథ్యంలో తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో చెర్రీ, సామ్ సరికొత్తగా కనిపించనున్నారు. బోయపాటి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం జయ జానకి నాయక. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి టాక్‌ను తెచ్చుకుంది. ఇదిలా ఉంటే రాంచరణ్, బోయపాటి కలయికలో రాబోయే ఈ చిత్రం ఏ రేంజ్ విజయాన్ని సొంతం చేసుకోనుందో చూడాలి. కానీ ఈ చిత్ర విషయాలపై అధికారికంగా ప్రకటన అయితే వెలువడలేదింకా...

అసెంబ్లీలో అడుగెట్టబోతున్న మహేష్



సూపర్ స్టార్ మహేష్ బాబు, కొరటాల శివ దర్శకత్వం లో రాజకీయ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'భరత్ అనే నేను' సినిమాలో మహేష్ ముఖ్యమంత్రిగా కనిపించనున్నాడన్న ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా కోసం అన్నపూర్ణ స్టూడియోస్ లో 2 కోట్లతో భారీ అసెంబ్లీ సెట్ ను రెడీ చేశారు. స్పైడర్ షూటింగ్ పూర్తి చేసుకొని వచ్చిన వెంటనే మహేష్ అసెంబ్లీ సెట్ లో జరిగే షూటింగ్ లో పాల్గొనను న్నాడు. మహేష్ సరసన బాలీవుడ్ బ్యూటీ కైరా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. మహేష్, కొరటాల కాంబినేషన్ లో వచ్చిన శ్రీమంతుడు ఘనవిజయం సాధించటంతో భరత్ అనే నేను పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

ప్రస్తుతం స్పైడర్ చిత్ర షూటింగ్ లో భాగంగా రుమేని యాలో బిజీగా ఉన్న సూపర్ స్టార్ మహేష్ బాబు. ఆ షూటిం గ్ పూర్తి అయిన తరువాత అసెంబ్లీలో అడుగుపెట్టనున్నాడు. స్పైడర్ చిత్రం ఒక ప్రక్క భారత్ అనునేను ఒక ప్రక్క షూటింగ్స్ చేస్తూ ఫుల్ బిజీ అయ్యాడు ప్రిన్స్..

'సితార ఎంటర్‌టైన్‌మెంట్స్'





ఉత్తమాభిరుచితో కూడిన వినోదాత్మక చిత్రాల నిర్మాణ సంస్థ గా అనతికాలంలోనే ప్రఖ్యాతి గడించింది. 'ప్రేమమ్, బాబు బంగారం' చిత్రాలే ఇందుకు నిదర్శనం. 'హారిక అండ్ హాసిని' క్రియేషన్స్' కు 'సితార ఎంటర్ టైన్ మెంట్స్' అనుబంధ సంస్థ అన్న విషయం విదితమే. సినిమా రంగంలో తమ విజయవంతమైన ప్రయాణాన్ని కొనసాగిస్తూ మరో రెండు చిత్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది 'సితార ఎంటర్ టైన్ మెంట్స్' సంస్థ. 'హారిక అండ్ హాసిని' క్రియేషన్స్ సంస్థ అధినేత ఎస్. రాధాకృష్ణ (చినబాబు) పుట్టినరోజు (31-8-17) ను ఇందుకు వేదికగా చేసుకుంది. నిర్మాత 'సూర్య దేవర నాగ వంశి' చిత్రాల వివరాలను ఈ విధంగా ప్రకటించారు.

ప్రొడక్షన్ నెంబర్: 3 అక్కినేని నాగ చైతన్య హీరోగా, ప్రముఖ దర్శకుడు 'మారుతి' దర్శకత్వంలో రూపొందుతుందీ చిత్రం. అలాగే...

ప్రొడక్షన్ నెంబర్: 4 ప్రముఖ హీరో 'శర్వానంద్', ప్రముఖ దర్శకుడు 'సుధీరవర్మ' దర్శకత్వం లో రూపొందుతుందీ చిత్రం.

ఈ రెండు చిత్రాలు త్వరలోనే ప్రారంభ మవుతాయి. వీటికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని చిత్ర సమర్పకులు పిడివి ప్రసాద్ తెలిపారు.

అంత త్వరగా విడిచిపెట్టను



ఒకరి స్నేహం బంధాలను కట్టి పడేలా చేస్తుంది, మరొకరి స్నేహం పాఠాలు నేర్పిస్తుంది.. ఇది తెలిసిన వాళ్ళు, తెలియని వాళ్ళు కొందరు ఇటీవలి కాలం లో స్వచ్ఛమైన స్నేహం లేదని భాద పడుతుంటారు. ఈ తరహా తీరు సినీ రంగం లో ఉంటుందని అటుంటారు కొందరు కానీ ఇలాంటి అపోహ ఎప్పుడూ తన దారికి రాలేదని స్నేహితులతో సంతోషంగా గడుపుతానని అంటోంది ఓ బొద్దు గుమ్మ. వివరాల్లోకెళితే హీరోయిన్ రాశి ఖాన్నా అందరితోనూ కలివిడిగా ఉంటా. ఎవ్వరితోనైనా స్నేహం చేయడం నా స్వభావం. నాకు ఒక్కసారి పరిచయమైనా, మనసుకి నచ్చితే జీవితాంతం గుర్తుపెట్టుకొంటా అంటోంది. ప్రస్తుతం ఎన్టీఆర్ జై లవకుశలో కథానాయికగా నటిస్తోన్న రాశీ ఓ సందర్భం లో మాట్లాడుతూ నాకు స్నేహితులు ఎక్కువ. ఎందుకంటే నాకు నచ్చితే అంత త్వరగా విడిచిపెట్టను. ఎప్పుడూ టచ్‌లో ఉంటా. స్నేహం అంటే అలానే ఉండాలి. నా స్నేహితులెవరూ నా నుంచి ఏదీ ఆశించరు. నన్ను కథా నాయికగానే చూడరు. వాళ్ల దగ్గరే నేను నేనుగా ఉంటా. ఆ వాతావరణం నాకు నచ్చుతుంది. స్నేహంలో ఉన్న గొప్పతనం అదే. ఎంత స్థాయికి వెళ్లిన వ్యక్తినైనా పేరు పెట్టి, ఏకవచనంతో పిలవొచ్చు. ఆ హక్కు, అధికారం స్నేహితులకే ఉంటుంది. నా గురించి ఏదీ దాచకుండా ఉన్నది ఉన్నట్టుగా చెప్పేస్తారు. ఒక విధంగా నా గర్వం అణిచేది వాళ్లే అని చెప్పుకొచ్చింది. మంచి మనసుతో స్నేహం చేస్తే ఎవరికైనా ఇలానే ఉంటుంది కదా మరి.

అక్టోబర్‌లో దేవిశ్రీ ప్రసాద్



ఆర్.ఒ. క్రియేషన్స్, యశ్వంత్ మూవీస్ పతాకం పై సంయుక్తంగా భూపాల్, మనోజ్ నందన్, పూజా రామచంద్రన్ ప్రధాన తారాగణంగా రూపొందుతున్న చిత్రం దేవిశ్రీ ప్రసాద్. సశేషం, భూ చిత్రాల డైరెక్టర్ శ్రీ కిషోర్ దర్శకత్వం లో వ్యాపొందుతోన్న థ్రిల్లర్ ఎంటర్టైనర్ ను డి. వెంకటేష్, ఆర్ వి రాజు, ఆక్రోష్ నిర్మించారు. ఇందులో ప్రముఖ కమెడియన్ ధనరాజ్ కీలక పాత్రలో నటించారు. సినిమా విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా చిత్ర దర్శక నిర్మాతలు మాట్లాడుతూ మా దేవిశ్రీప్రసాద్ చిత్రం లో ప్రతి సన్నివేశం ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. ప్రధానంగా మనోజ్ నందన్, భూపాల్, ధన్రాజ్, పూజా రామచంద్రన్ చుట్టూ తిరిగే ఈ థ్రిల్లర్లో ప్రతి సీన్ ఎంతో ఎంగేజింగా ఉంటుంది. ఆల్రెడీ విడుదలైన టీజర్ కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. సోషల్ మీడియా లో ఈ టీజర్ ను టెన్ మిలియన్ ప్రేక్షకులు వీక్షించారు. ఓ చిన్న సినిమాకు ఇంత ఆదరణ రావడం ఎంతో ఆనందంగా ఉంది. మంచి మెస్సేజ్, ఎంటర్టైన్మెంట్ తో సినిమా సాగుతుంది. సినిమా ను అక్టోబర్ లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం అన్నారు.

నటిగా నేను డూప్లికేట్ శృతి హాసన్



కమల్ కూతురిగా కన్నా మల్టీ టాలెంటెడ్ గ్లామరస్ హీరోయిన్ గా పేరు తెచ్చుకున్న సుందరి శృతి హాసన్. ఈమె ఇటీవల కాలం లో తెరపై కనిపించడం తక్కువైయ్యింది, ఎందుకో తెలియదు కానీ గ్లామర్ డోస్ ను పెంచినా, పెర్ఫామెన్స్ లో హీరోలకు దీటుగా ఉన్నా అవకాశాలు మాత్రం తగ్గిపోతున్నాయి, ప్రేమమ్ చిత్రం లో అలరించిన ఈ భామ ఇంతవరకు మళ్ళీ తెలుగు ప్రేక్షకులను పలకరించలేదు.. సింగర్ గా కూడా గుర్తింపు తెచ్చుకున్న శృతి ఈ మధ్య ఏదో అలా సంగీతం టాపిక్ పై స్పందిస్తూ నా సంగీతమే నేను... నేనే నా సంగీతం అంటూ సంగీతంపై తనకున్న ప్రేమని మరోసారి బయట పెట్టింది. నటిగానే కాకుండా, సంగీత దర్శకురాలిగా కూడా శ్రుతి సుపరిచితురాలే. తన సంగీతం గురించి మాట్లాడుతూ నటిగా నేను డూప్లికేట్. అంటే ఎవరిదో పాత్రని నేను పోషిస్తుంటా. ఆ పాత్రని అర్థం చేసుకొని, తనలా ప్రవర్తిస్తుంటా. తెరపై నేను పోషిస్తున్న పాత్రకూ, నా వ్యక్తిగత జీవితానికీ ఏమాత్రం సంబంధం లేకపోవొచ్చు. కానీ సంగీతం మాత్రం అలా కాదు. నేనంటే ఏమిటో నా సంగీతంలో కనిపిస్తుంది. అక్కడ మాత్రమే నన్ను నన్నుగా చూడగలరు. బయటకు చెప్పలేని పిరికితనం కొంతమంది అమ్మాయిల్లో కనిపిస్తుంది. ప్రేమ, భావోద్వేగాలు వాళ్లు పెద్దగా ప్రకటించుకోలేరు. అలాంటి వాళ్లంతా డెరీ రాసుకొని సంతృప్తి పడుతుంటారు. నా డెరీ సంగీతమే. నా భావోద్వేగాలన్నీ సంగీతంపై చూపిస్తుంటా అని చెప్పుకొచ్చింది ఈ హాట్ హీరోయిన్ శృతి హాసన్.

సెప్టెంబర్ 2న రానున్న 'శాలిని'



స్వర్ణ ప్రొడక్షన్స్ పతాకం పై ఆమోగ్ దేశపతి ,అర్చన ,శ్రేయవ్యాస్ హీరో హీరోయిన్ లు గా పార్సిల్ ఫెమ్ షెరాజ్ దర్శకత్వంలో లయన్ సాయి వెంకట్ సమర్పణలో పి. వి. సత్యనారాయణ నిర్మించిన హారర్ థ్రిల్లర్ మరియు లవ్ ఎంటర్ టైన్మెంట్ మూవీ చిత్రం 'షాలిని'. ఈ చిత్రం అన్నీ కార్యక్రమాలను పూర్తి చేసుకొని విడుదల కు సిద్దమయిన సందర్బంగా యూనిట్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా దర్శకుడు షిరాజ్ మాట్లాడుతూ ఈ చిత్ర ట్రైలర్, పాటలు ఇటీవలే విడుదలచేసాము మంచి రెస్పాన్స్ వచ్చింది. ఒక పల్లెటూరి నుంచి వచ్చిన యువతీ యవకులు సిటీ కు వచ్చినప్పుడు వారిక్కడ ఎలాంటి సమస్యలను భయాందోనళను ఎదుర్కొన్నారు వారిలో అసలు దెయ్యంగా ఉన్నది ఎవరు అనే ముఖ్య కతాంశం తో తెరకెక్కించాము. ఆడియోన్స్ ను థ్రిల్ కు గురిచేసే విధంగా ఉంటుంది కథ అంతా.. సినిమా పై చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాము అంటూ తెలిపారు. కన్నడ లో హీరో గా నటిస్తున్న షిరాజ్ చెప్పిన కథ నాకు బాగా నచ్చడం తో షాలిని చిత్రాన్ని నిర్మించడానికి నిర్ణయించుకున్నా... ఈ సెప్టెంబర్ 2న ఆంధ్ర తెలంగాణ అంతటా దాదావు 80 నుంచి 100 థియేటర్స్ వరకు విడుదల చేసాయనున్నాము అని తెలిపారు నిర్మాత పి. వి. సత్యనారాయణ.

అనంతరం ఈ చిత్ర సమర్పకుడు లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ ఈ సినిమా లైన్ బాగుండటం తోనే సపర్పకుడిగా మారడం జరిగింది. షిరాజ్ ఈ చిత్రం తరువాత హీరో గా ప్రేక్షుకుల ముందుకు రానున్నారు, ఈ చిత్రాన్ని డిస్ట్రిబ్యూటర్స్ కోరిక మేర సెప్టెంబర్ 2 న విడుదల చేయనున్నాము, చాలా భయపెట్టే చిత్రం ఈ షాలిని. ఇటీవలే వైజాగ్ లో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించాము మంచి రెస్పాన్స్ వచ్చింది. సినిమా కు కూడా అదే మంచి రెస్పాన్స్ వస్తుందని ఆశిస్తున్నాము, పెద్ద డిస్ట్రిబ్యూటర్స్ కాస్త దయతో చిన్న సినిమాల కు థియేటర్లు ఇచ్చే సహకారాన్ని అందించాలని, ఈ విధంగా సహకారం అందిస్తే చిన్న సినిమాలు బ్రతుకుతాయని ఈ సందర్బంగా మనవి చేసుకుంటున్నా అన్నారు.

శ్రీవాస్ - బెల్లం కొండ శ్రీనివాస్ నూతన చిత్రం



డిక్టేటర్ వంటి డీసెంట్ హిట్ తర్వాత డైరెక్టర్ శ్రీవాస్ యంగ్ అండ్ మోస్ట్ హ్యాపెనింగ్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా ఓ డిఫరెంట్ యాక్షన్ ఎంటర్ టైనర్ ను తెరకెక్కిస్తున్నారు. బెల్లంకొండ శ్రీనివాస్ సరసన సెన్సేషనల్ బ్యూటీ పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత అభిషేక్ నామా నిర్మిస్తున్నారు.రామోజీ ఫిలిమ్ సిటీలో వేసిన భారీ సెట్ లో ఒక షెడ్యూల్ మరియు హైద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించిన చిత్ర బృందం త్వరలో పొల్లాచ్చి వెళ్లనుంది. అక్కడ ఒక పల్లెటూరి సెట్ లో కొన్ని ఇంపార్టెంట్ సన్నివేశాలను చిత్రించేందుకు చిత్ర బృందం అంతా సన్నాహాలు చేస్తోంది.

ఈ సందర్భంగా చిత్ర నిర్మాత అభిషేక్ నామా మాట్లాడుతూ.. బలమైన కథ-కథనాలతో టెక్నికల్ గా హై స్టాండర్డ్స్ లో మా బ్యానర్ లో ప్రొడక్షన్ నెం.గా శ్రీవాస్-బెల్లంకొండ శ్రీనివాస్ ల కాంబినేషన్ మూవీ రూపొందుతోంది. ఇప్పటికీ రెండు షెడ్యూల్స్ అయ్యాయి. తరువాత పొల్లాచ్చిలో 15 రోజుల భారీ షెడ్యూల్ జరగనుంది. అందుకోసం విండ్ టర్బైన్స్ తో కలిపి ఓ భారీ సెట్ ను రూపొందించాం. పీటర్ హెయిన్స్ నేతృత్వం లో ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ ను కూడా ప్లాన్ చేశాం. శ్రీవాస్ చాలా సమయం వెచ్చించి ఈ స్క్రిప్ట్ ను సిద్ధం చేశారు, తెలుగులో ఇది చాలా డిఫరెంట్ మూవీగా నిలిచిపోతుంది. దాదావు 40% చిత్రీకరణ పూర్తయ్యింది. ఆడియన్స్ కు మంచి థ్రిల్లింగ్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వడం కోసం చిత్ర బృందమంతా కష్టపడి పనిచేస్తోంది అన్నారు.

బెల్లంకొండ శ్రీనివాస్, పూజా హెగ్డే, జగపతిబాబు, శరత్ కుమార్, మీనా, వెన్నెల కిషోర్, రవికిషన్, అశుతోష్ రాణా, మధు గురుస్వామి, లావణ్య జయప్రకాష్, పవిత్ర లోకేష్, బ్రహ్మాజీ తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కళ: ఏ.ఎస్.ప్రకాష్, కూర్పు: కోటగిరి వెంకటేశ్వర్రావు, సినిమాటోగ్రఫీ: ఆర్థర్ ఎ.విల్సన్, మాటలు: సాయిమాధవ్ బుర్రా, యాక్షన్: పీటర్ హైన్స్, సంగీతం: దేవిశ్రీప్రసాద్, నిర్మాణం: అభిషేక్ పిక్చర్స్, నిర్మాత: అభిషేక్ నామా, రచన-దర్శకత్వం: శ్రీవాస్!



భారత ఆర్మీ గీత దాటడం వల్లే డోక్లామ్ సమస్య ప్రారంభమైంది: చైనా మంత్రి

బీజింగ్ : డోక్లామ్ నుంచి భారత్, చైనా ఆర్మీ ఒకేసారి వెనక్కు వెళ్లిన విషయం తెలిసిందే. భారత ఆర్మీనే వెనక్కి వెళ్లాలని మొదట వాదించిన చైనా చివరకు ఇండియా డిమాండ్ చేసినట్లుగానే ఇరు దేశాల సైన్యాలు ఒకేసారి వెనక్కు వెళ్లాలనే సూచనను పాటించింది. అయినప్పటికీ చైనా మాత్రం తమదే పై చేయి అన్నట్లు వ్యవహరిస్తోంది. డోక్లామ్ నుంచి భారత్ పాఠాలు నేర్చుకోవాలని, అంతర్జాతీయ చట్టాల గురించి తెలుసుకోవాలని మంగళవారం చైనా ఆర్మీ అధికారి వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఇక బుధవారం చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యీ కూడా ఇటువంటి వ్యాఖ్యలే చేసి తమ బుద్ధి బయట పెట్టుకున్నారు. తాజాగా, మీడియాతో మాట్లాడుతుండగా ఆయనకు ఓ ప్రశ్న ఎదురైంది. డోక్లామ్ నుంచి వెనక్కి తగ్గి చైనా తన పరువు కాపాడుకుందా అని మీడియా ఆయనను ప్రశ్నించింది. దీనికి ఆయన సమాధానమిస్తూ డోక్లామ్ సమస్య భారత ఆర్మీ గీత దాటడం వల్ల తలెత్తిందని అన్నారు. ప్రస్తుతం ఆ సమస్య తొలగిపోయిందని అన్నారు. మీడియాలో ఎన్నో వదంతులు వస్తాయని వ్యాఖ్యానించిన ఆయన తాము అధికారికంగా విడుదల చేసిన ప్రకటనే వాస్తవమని అన్నారు.

మతాలకతీతంగా ప్రార్థన మందిరాల సాయం

- వరదల్లో చిక్కుకున్న వారికి ఆశ్రయం
- ముంబయి వరదల్లో చిక్కుకున్న మాధవన్, అనుపమ్ ఖేర్
- ముంబయి వరదల గురించి అమితాబ్ ట్వీట్ అసంతృప్తి వ్యక్తం చేసిన నెటిజన్లు



ముంబయి : భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా పీకల్లోతు నీటిలో మునిగిపోయిన ముంబయి మహా నగరంలో చిక్కుకుపోయిన వారికి అక్కడి ప్రార్థనా మందిరాలు మతాలకతీతంగా సహాయం చేస్తున్నాయి. వరదల్లో చిక్కుకున్న అపరిచితులను స్వయంగా తామే కాంటాక్ట్ చేసి ఆశ్రయం కల్పిస్తున్నారు. దేవాలయాలు, చర్చిలు, దర్గాలు, మసీదులు ఇలా అన్ని ప్రార్థనా మందిరాలు ముంబయి సందర్శించడానికి వచ్చిన పర్యాటకులతో నిండిపోయాయి. అంతే కాకుండా స్థానికులు కూడా అపరిచితులకు సహాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. బైకులు వేసుకుని వెళ్లి వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించి, తమ ఇళ్లలో ఆశ్రయం కల్పిస్తున్నారు. ఛత్రపతి శివాజీ టెర్మినస్‌లో చిక్కుకుపోయిన 500 మందికి పైగా ప్రయాణికులు స్టేషన్‌కు పక్కనే ఉన్న మూడంతస్తుల చిస్తీ హిందుస్థానీ మసీదులో ఆశ్రయం పొందారు.

ముంబయి వరదల్లో చిక్కుకున్న మాధవన్, అనుపమ్ ఖేర్

ముంబయి : బాలీవుడ్ నటులు మాధవన్, అనుపమ్ ఖేర్ ముంబెయి వరదల్లో చిక్కుకుపోయారు. ముంబయిని గత మూడు రోజులుగా వర్షాలు ముంచెత్తుతున్న సంగతి తెలిసిందే. ముంబయి రోడ్లన్నీ జలమయం కావడంతో లోతట్టు ప్రాంతాలన్నీ నీట మునిగాయి. ఎక్కడా వాహనాలు కదిలే పరిస్థితి లేకపోవడంతో ఎక్కడి వారక్కడ నిలచిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ శాంతాక్రజ్‌లో చిక్కుకుపోయారు. దగ్గర్లో ఉన్న స్నేహితుడికి ఫోన్ చేయడంతో, ఆయన తన కుమార్తెతో వచ్చి, ఇంటికి తీసుకువెళ్లి ఆతిథ్యం ఇచ్చారని ఆయన చెప్పారు. అలాగే మాధవన్ కారు మోకాలి లోతు నీటిలో వెళ్లడంతో ఇంటికి దగ్గర్లో చెడిపోయింది. దీంతో ఆయన మోకాలి లోతు నీటిలో నడుచుకుంటూ వెళ్లారు. హుమా ఖురేషీ మూడు గంటల పాటు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయానని తెలిపింది.

సోషల్ మీడియాలో నిరంతరం యాక్టివ్‌గా ఉండే బాలీవుడ్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్ ముంబయిలో భారీగా కురిసిన వర్షాలను ఉద్దేశించి ఓ ట్వీట్ చేశారు. ఇందులో ఆయన ప్రకృతితో పోరాడి ఎవరూ గెలవలేరని, అగ్ర రాజ్యం అమెరికా కూడా హరికేన్ హార్వీను కట్టడి చేయలేకపోయిందని పేర్కొన్నారు. అకస్మాత్తుగా వచ్చిన ముంబయి వర్షాలను, అమెరికాలోని హార్వీతో పోల్చినందుకు నెటిజన్లు కామెంట్ల రూపంలో తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. ముంబయి వరదలు ప్రకృతి వల్ల వచ్చినవి కాదని, మన నిర్వాకాలే అందుకు కారణమని ఒక నెటిజన్ కామెంట్ చేయగా, ముంబయి వరదలు, హరికేన్ హార్వీ ఒకటే అంటున్న అమితాబ్ అంచనా తప్పు అని మరో నెటిజన్ కామెంట్ చేశాడు. 'అమెరికాలో రాబోతున్న హరికేన్ గురించి వాళ్ల ప్రభుత్వం ముందే హెచ్చరించింది. ముంబయి నగర పాలక సంస్థ వర్షాల గురించి ఎలాంటి హెచ్చరికలూ జారీ చేయలేదు కదా, వరదలతో ఇబ్బందులు పడుతున్న వారికి సహాయక చర్యలు కూడా చేయడం లేదు. అనవసరంగా ప్రభుత్వాన్ని వెనకేసుకు రాకండి' అని మరో నెటిజన్ ఘాటుగా స్పందించాడు.

డోక్లామ్‌పై భారత్ డేగ కన్ను

చైనా తెలివి తేటలు ప్రదర్శిస్తే ముందుకే



న్యూఢిల్లీ : డోక్లామ్‌పై ప్రతిష్టంభన వీడింది. ద్వైపాక్షిక చర్చలతో సమస్య పరిష్కారమైంది. డోక్లామ్ సరిహద్దుల్లో చైనా రోడ్డు నిర్మాణం విరమించుకుని వెనుదిరగగా, భారత్ తన సైన్యాన్ని తగ్గించింది. అయితే, తమ సైన్యం గస్తీ కొనసాగుతుందని చైనా ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్ ఎలాంటి ప్రకటనా చేయకుండా సిక్కిం సరిహద్దుల్లోని డోక్లామ్ ఔట్ పోస్టుల వద్ద భారత జవాన్లను కాపలా ఉంచింది. చైనా సైన్యం కదలికలపై డేగ కన్ను వేసేందుకు అనువుగా ఎత్తయిన ప్రాంతంలో భారత సైనికులు గస్తీ కాస్తున్నారు. ఇది సిక్కిం–భూటాన్–టిబెట్ ట్రై జంక్షన్‌లోని డోక్లామ్‌కు 500 మీటర్ల దూరంలో ఉండడం విశేషం. చైనా నుంచి ఎలాంటి కదలికలు కనిపించినా రంగంలోకి దిగేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉంది. డోక్లాంలో యథాతథ స్థితి కాపాడడమే మన లక్ష్యమని రక్షణ శాఖ వర్గాలు స్పష్టం చేశాయి. ఈ వివాదం పరిష్కారం కావడంపై గతంలో చైనా, అమెరికాలో భారత రాయబారిగా పని చేసిన నిరుపమారావు హర్షం వ్యక్తం చేశారు.

దినకరన్‌కు షాకిచ్చిన తమిళనాడు గవర్నర్



చెన్నై : అన్నా డీఎంకే తిరుగుబాటు నేత టిటివి దినకరన్ కు తమిళనాడు తాత్కాలిక గవర్నర్ విద్యాసాగర్ రావు షాకిచ్చారు. 19 మంది ఎమ్మెల్యేలను తన వైపు తిప్పుకోవడం ద్వారా పళనిస్వామి, పన్నీర్‌సెల్వంల ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు దినకరన్ యత్నిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో, అసెంబ్లీలో బల నిరూపణకు ఆదేశించాలని గవర్నర్‌ను ఆయన కోరారు. అయితే, దినకరన్ విజ్ఞప్తిని గవర్నర్ సున్నితంగా తిరస్కరించినట్టు సమాచారం. ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్న ఎమ్మెల్యేలంతా ఇంకా అన్నా డీఎంకే పార్టీలోనే కొనసాగుతున్నారని, ఈ తరుణంలో బల నిరూపణకు తాను ఆదేశించలేనంటూ విద్యాసాగర్ రావు స్పష్టం చేసినట్టు 'విదుదలై చిరుతైగళ్ కట్చి' నేత తురుమవాలవన్ తెలిపారు.

నేను కూడా ఆయనతో పాటు జైలులోనే ఉంటా



రోహ్‌తక్ : అత్యాచారం కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష పడిన బాబా గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ తనకు జైలులో తోడుగా ఉండేందుకు తన దత్త కూతురు హనీప్రీత్ ఇన్సాన్‌ను కూడా జైలులో ఉంచాలని సీబీఐ కోర్టులో పిటిషన్ వేయగా ఆయన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. తాజాగా హనీప్రీత్ కూడా కోర్టులో ఇటువంటి పిటిషనే వేసింది. గుర్మీత్ సింగ్‌కు హెల్పర్‌గా ఉండేందుకు అనుమతి ఇవ్వాలని ఆమె కోరిందని హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మీడియాకు తెలిపారు. ఆమె పిటిషన్‌ను కూడా కోర్టు కొట్టివేసిందని ఆయన తెలిపారు. అలాగే డేరా స్వచ్ఛా సౌదా మద్దతుతోనే తాము గత ఎన్నికల్లో గెలిచి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని ఆ సంస్థ చేసిన ప్రకటనను ఖట్టర్ కొట్టిపారేశారు.

ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల సందర్భంగా అన్ని సంఘాల నుంచి తాము మద్దతు అడగవచ్చని చెప్పారు. తాను రాజీనామా చేయాలని అంటున్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ఆయన తోసిపుచ్చారు. తాము శాంతియుత వాతావరణాన్ని కొనసాగించడానికి అన్ని చర్యలు తీసుకున్నామని, ఇప్పుడు హర్యానాలో శాంతి నెలకొందని చెప్పారు. **గుర్మీత్ అనుచరుల అల్లర్ల కారణంగా ఒంటరైన హర్మన్ ప్రీత్ కౌర్** పంజాబ్‌లోని మోగా ప్రాంతంలో గుర్మీత్ అనుచరుల అల్లర్లను కట్టడి చేయడానికి విధించిన కర్ఫ్యూ కారణంగా క్రికెటర్ హర్మన్ ప్రీత్ కౌర్ అర్జున అవార్డు వేడుకకు ఒంటరిగా వెళ్లాల్సి వచ్చింది. ఈ వేడుక కోసం బయలుదేరిన ఆమె తల్లిదండ్రులు కర్ఫ్యూ కారణంగా పంజాబ్ నుంచి ఢిల్లీ రాలేకపోయారు. 'మోగాలో కర్ఫ్యూ కారణంగా నా తల్లిదండ్రులు వేడుకకు రాలేకపోతున్నారు. ఈ వేడుక కోసం వారు కొత్త వస్త్రాలు కూడా కుట్టించుకున్నారు. కచ్చితంగా వేడుకలో వాళ్ల లోటు కనిపిస్తుంది' అని హర్మన్ తెలియజేసింది.

తల్లి సత్వీందర్ కౌర్ తనతో లేని కారణంగా మరో సమస్య కూడా వచ్చిందని హర్మన్ పేర్కొంది. వేడుకకు చీరలో హాజరు కావలసి ఉండగా తనకు కట్టుకోవడం రాదని, తల్లి తనతో ఉంటే బాగుండునని అనిపించిందని హర్మన్ తెలిపింది. తనకు చీర కట్టుకోవడంలో బాస్కెట్‌బాల్‌లో అర్జున అవార్డుకు ఎంపికైన ప్రశాంతి సింగ్ తల్లి సహాయం చేసిందని హర్మన్ చెప్పింది. తను మినహా మిగతా ఆటగాళ్లందరూ తమ తల్లిదండ్రులతో హాజరు కావడం చూసి చాలా బాధ కలిగిందని హర్మన్ తెలియజేసింది.

మలయాళ నటిపై వేధింపులు

షాకింగ్ నిజాలు



తిరువనంతపురం : మలయాళ నటి అపహరణ, లైంగిక వేధింపుల కేసుకు సంబంధించి షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. నటిపై ఈ అఘాయిత్యానికి పాల్పడవలసిందని మలయాళ నటుడు దిలీప్ భార్య, నటి కావ్య తమకు సూచనలు ఇచ్చారని ప్రధాన నిందితుడు పల్సర్ సుని బయటపెట్టాడు. ముందు నుంచి తను చెబుతున్న మేడమ్ ఆమేనని పోలీసులతో పేర్కొన్నాడు. దీంతో అందరూ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. బుధవారం పల్సర్ సునిని పోలీసులు ఎర్నాకుళం సెషన్స్ కోర్టుకు తీసుకువెళ్లారు. విచారణలో భాగంగా పల్సర్ మాట్లాడుతూ, 'కావ్య. ఈ పేరు నేను ఇప్పటికీ చాలా సార్లు చెప్పాను. నేనొక దొంగ అని' అన్నాడు. ఇది వరకు జరిపిన విచారణలో పల్సర్ సుని చాలా సార్లు కావ్య పేరును ప్రస్తావించాడు. ఈ నేపథ్యంలోనే నటిపై చిత్రీకరించిన ఫోటోలు, వీడియోలకు సంబంధించిన మెమొరీ కార్డు ఆమె వద్ద ఉందని పోలీసులు అనుమానించారు. జూలైలో ఆమె కార్యాలయంపై దాడులు జరిపారు. మంగళవారం కేరళ హైకోర్టు దిలీప్ బెయిల్ దరఖాస్తును తిరస్కరించింది. ఆధారాలు ఆయనకు వ్యతిరేకంగా ఉండడంతో బెయిల్ మంజూరుకు నిరాకరించింది. ఫిబ్రవరిలో కొచ్చిలో నటి కారును పల్సర్ సుని, అతడి అనుచరులు అడ్డగించి, ఆమెను అపహరించారు. ఆమెపై లైంగిక దాడికి పాల్పడి, సెల్ ఫోన్‌లో చిత్రీకరించారు. నటి ఫిర్యాదు మేరకు పోలీసులు పల్సర్ సునితో పాటు ఆరుగురిని అరెస్టు చేశారు. దీని వెనుక నటుడు దిలీప్ ఉన్నాడని పల్సర్ సుని విచారణలో చెప్పాడు. ఈ మేరకు పోలీసులు దిలీప్‌ను అరెస్టు చేసి, విచారణ జరుపుతున్నారు. దిలీప్ మాజీ భార్య మంజూ వారియర్, బాధిత నటి మంచి స్నేహితులు. పాత గొడవల నేపథ్యంలో దిలీప్ ఈ పని చేయించారని ముందు నుంచి ఆరోపణలు ఉన్నాయి.

మరో నెలలో భూమి అంతం

కోరికలు ఉంటే తీర్చుకోవాలని సలహా ఇస్తున్న కాన్‌స్పిరసీ థియరిస్టులు



న్యూయార్క్ : వచ్చే నెల 20 నుంచి 23 తేదీల మధ్య భూమి అంతమై పోతుందని సరికొత్త ప్రచారం జోరుగా సాగుతోంది. ఆ మూడు రోజుల వ్యవధి లో నిబిరు అనే గ్రహం భూమిని ఢీకొట్టనుందని, దీనిపై భూమి ముక్కలైపోయి సమస్త జీవాలూ అంతమై పోతాయని కాన్‌స్పిరసీ థియరిస్ట్ డేవిడ్ మీడ్ వెల్లడిం చారు. ఇంకా 24 రోజులు మాత్రమే మానవాళి మనుగడని, దీనిపై బైబిల్‌తో పాటు గిజా పిరమిడ్‌లోనూ స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని అన్నారు. తీర్చుకోవాల న్న కోరికలు ఏమైనా మిగిలి ఉంటే, ఈ లోగానే వాటిని తీర్చుకోవాలని సలహా కూడా ఇస్తున్నారు. కాగా, ఈ సంవత్సరంలోనే భూమి అంతం కానుందని గతంలో చెప్పిన మీడ్ ఇప్పుడు ఆ తేదీలను కూడా చెప్పడం గమనార్హం. సెప్టెం బర్ రెండో వారం నుంచి నిబిరు గ్రహాన్ని ప్రజలందరూ స్పష్టంగా చూడవచ్చని అన్నారు. ఇది ఇలా ఉండగా, నిబిరు గ్రహం ప్రస్తావన జనవరి 2016లో తొలిసారిగా వచ్చింది. ప్రస్తుతం ఇది సౌర కుటుంబానికి అంచున ఉండగా, దీనిని ప్లానెట్ ఎక్స్‌గా పిలుస్తున్నారు. వాస్తవానికి ఇది ఓ ఊహాజనిత గ్రహం. కొన్ని వందల ఏళ్ల క్రితం భూ కక్ష్యలోకి ప్రవేశించిందని విశ్వసిస్తున్న కాన్‌స్పిరసీ థియరిస్టులు ఇప్పుడు కూడా మరోసారి అదే జరగనుందని నమ్ముతున్న పరిస్థితి నెలకొంది.

ఎమ్మెల్సీగా పోటీ చేయనున్న యోగి ఆదిత్య నాథ్



లక్నో: ఈ ఏడాది మార్చి 19న ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా యోగి ఆదిత్యనాథ్ ప్రమాణం చేసిన విషయం విదితమే. అప్పటికే ఎంపీగా ఉన్న యోగి ఇటీవల తన ఎంపీ పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో ఆరు నెలల్లోగా యూపీ అసెంబ్లీకి ఆయన ఎన్నిక కావాల్సి ఉంది. అయితే, అసెంబ్లీకి కాకుండా కౌన్సిల్‌కు ఆయన పోటీ చేయనున్నారు. సెప్టెంబర్ 18న ఈ ఎన్నికలు జరగనున్నాయి. యోగితో పాటు ఇద్దరు డిప్యూటీ సీఎంలు కేశవ్ ప్రసాద్ మౌర్య, దినేష్ శర్మ, మరో ఇద్దరు మంత్రులు స్వతంత్ర దేవ్, మోహసిన్ రజా కూడా కౌన్సిల్‌కే పోటీ చేయనున్నారు. దీంతో, యూపీలోని ఏ బీజేపీ ఎమ్మెల్యే కూడా రాజీనామా చేయాల్సిన అవసరం లేకుండా పోయింది. కాగా, సమాజ్‌వాది పార్టీ నుంచి నలుగురు ఎమ్మెల్సీలు, బీఎస్పీ నుంచి ఒక ఎమ్మెల్సీ తమ పదవులకు ఇటీవల రాజీనామా చేశారు.

వైవాహిక అత్యాచారం నేరమైతే భర్తలంతా జైలుకే పరిమితం

సుష్మా స్వరాజ్ భర్త సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : వైవాహిక అత్యాచారంపై మాజీ గవర్నర్, సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది, కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ భర్త స్వరాజ్ కౌశల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైవాహిక అత్యాచారంపై ఢిల్లీ హైకోర్టులో కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిన నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, దేశంలో వైవాహిక అత్యాచారం ఎక్కడ ఉంది అని ప్రశ్నించారు. వైవాహిక అత్యాచారం వంటిదేమీ లేదని ఆయన చెప్పారు. ప్రతి పౌరుడి నివాసం జైలు కాకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక వేళ వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించడం మొదలు పెడితే భర్తలు ఇళ్లలో ఉండరని, జైళ్లలోనే ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. కాగా, భార్య అంగీకారం లేకుండా భర్త శృంగారంలో పాల్గొనడాన్ని వైవాహిక అత్యాచారం అంటారు.

భార్య అంగీకారం లేకుండా శృంగారంలో పాల్గొనడాన్ని నేరంగా చూడవద్దు: హైకోర్టుకు కేంద్రం వినతి

భార్య అంగీకారం లేకుండా భర్త ఆమెతో శృంగారంలో పాల్గొనడాన్ని నేరంగా ఎందుకు పరిగణించకూడదన్న ఢిల్లీ హైకోర్టుకు కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ సమర్పించింది. దీనిపై కేంద్రం తన వాదన వినిపించింది. భార్య అంగీకారం లేకుండా భర్త ఆమెతో శృంగారంలో పాల్గొనడాన్ని నేరంగా పరిగణించలేమని కేంద్రం స్పష్టం చేసింది. ఒకవేళ దానిని నేరంగా పరిగణిస్తే వివాహ వ్యవస్థ అస్థిరమవుతుందని కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ హైకోర్టుకు సూచించింది. దీనిని నేరంగా పరిగణిస్తే భార్యలు భర్తలపై కక్ష సాధింపులు, వేధింపులకు ఆయుధంగా మార్చుకునే ప్రమాదం ఉందని కేంద్రం సూచించింది. ఇందుకు ఐపీసీ సెక్షన్ 498(ఏ)ను ఉదాహరణగా చూపింది. ఈ విషయంలో ఎలాంటి సంక్లిష్టతకూ తావివ్వకుండా రాష్ట్ర ప్రభుత్వాలను కూడా ప్రతివాదులుగా చేర్చాలని కోరింది. రాష్ట్రాల అభిప్రాయాలు కూడా తీసుకుని, ఆ తరువాత దీనిపై స్పష్టతకు రావాలని సూచించింది. వైవాహిక రేప్‌ను చట్టంలో నిర్వచించలేదని, దీనిని నిర్వచించేందుకు సమాజంలో విస్తృత ఏకాభిప్రాయం అవసరమని స్పష్టం చేసింది.

దురంతో రైలు ప్రమాదం: 1200 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన డ్రైవర్ సమయస్ఫూర్తి



ముంబయి : మంగళవారం ఉదయం నాగ్‌పూర్–ముంబయి దురంతో ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. ముంబయికి 70 కిలో మీటర్ల దూరంలో ఈ ఘటన జరిగింది. గత పది రోజుల్లో దేశంలో జరిగిన రైలు ప్రమాదాల్లో ఇది నాలుగోది. కసరా ఘాట్స్ పరిధిలో భారీ వర్షాల కారణంగా మట్టిపెళ్లలు విరిగిపడడం వల్ల ట్రాక్ దెబ్బ తినడమే రైలు పట్టాలు తప్పడానికి కారణమని రైల్వే అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో రైలులో 1200 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే, ప్రమాదం నుంచి వీరు సురక్షితంగా బయటపడడం వెనుక రైలు డ్రైవర్ రవీంద్ర సింగ్ సమయస్ఫూర్తి ఉందని రైల్వే అధికారులు తెలిపారు. అసాన్‌గావ్, వసింద్ మధ్య ఉదయం 6.36 గంటల సమయంలో ప్రమాదం చోటు చేసుకుంది. రైల్వే ట్రాక్‌లో ఏదో తేడా గమనించిన డ్రైవర్ రవీంద్ర సింగ్ ఎమర్జెన్సీ బ్రేక్ వేశాడు. ఆయన కానీ ఆ పని చేయకపోతే పెను ప్రమాదం జరిగి ఉండేదని దక్షిణ మధ్య రైల్వే ముఖ్య అధికార ప్రతినిధి సునీల్ ఉదాసి తెలిపారు. ఆయన చాలా మంచి పని చేశారని ప్రశంసించారు. రైలు కోచ్‌లు లింకె హోఫ్‌మాన్ బుష్ (ఎల్‌హెచ్‌బీ) అనే అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో తయారవడం వల్ల ఎమర్జెన్సీ బ్రేక్ వేసినా ఒకదాని మీద ఒకటి ఎక్కే పరిస్థితి ఉండదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని గ్రహించే డ్రైవర్ ఎమర్జెన్సీ బ్రేక్ వేసి 1200 మంది ప్రాణాలను కాపాడారని అభినందించారు. 9 కోచ్‌లు పట్టాలు తప్పినా ప్రాణ నష్టం లేకపోవడానికి డ్రైవర్ సమయస్ఫూర్తే కారణమని కొనియాడారు.

అమెరికా బేస్‌ను లక్ష్యం చేసుకునే క్షిపణి పరీక్ష నిర్వహించాం: ఉత్తర కొరియా అధికారిక ప్రకటన



ప్యాంగ్‌యాంగ్ : క్షిపణి పరీక్షపై ఉత్తర కొరియా స్పందిస్తూ అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనలో గ్వామ్ ద్వీపాన్ని లక్ష్యం చేసుకుని క్షిపణి పరీక్ష నిర్వహించాలని కిమ్ ఆదేశించారని తెలిపింది. తాము పరీక్షించిన క్షిపణి మధ్య శ్రేణి క్షిపణి అని, దాని పేరు హస్వాంగ్–12 అని ప్రకటించింది. కిమ్ ఆదేశించినట్టే ప్యాంగ్‌యాంగ్ నుంచి జపాన్ ఉత్తర భూభాగం మీదుగా ఉత్తర పసిఫిక్ మహా సముద్రంలోకి ఈ క్షిపణిని ప్రయోగించామని స్పష్టం చేసింది. ఈ దిశగా ఇదే తొలి క్షిపణి అని, ఇలాగే మరిన్ని క్షిపణి పరీక్షలు నిర్వహిస్తామని ఉత్తర కొరియా తెలిపింది. 1.60 లక్షల జనాభా గల గ్వామ్ ద్వీపాన్ని సర్వనాశనం చేసేందుకు హస్వాంగ్–12 రకానికి చెందిన నాలుగు క్షిపణులను ప్రయోగిస్తామని ఈ ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, గ్వామ్ ద్వీపంలో అమెరికా నేవీ, ఎయిర్ ఫోర్స్ బేస్‌లు ఉన్నాయి.

సిమ్లా గ్యాంగ్ రేప్ కేసు: ఐజీ, డీఎస్పీ సహా 8 మంది పోలీసులు కటకటాల్లోకి



సిమ్లా : జూలై 4న హిమాచల్ ప్రదేశ్ సిమ్లా జిల్లాలోని కోట్‌ఖైలో స్కూలు విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్య కేసులో సీబీఐ అధికారులు 8 మంది పోలీసులను అరెస్ట్ చేశారు. వీరిలో ఐజీ, డీఎస్పీ కూడా ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు కస్టడీలో ఉండగానే మరణించడం (కస్టోడియల్ డెత్)తో వీరిని అరెస్ట్ చేసినట్టు అధికారులు తెలిపారు. సీనియర్ ఐపీఎస్ అధికారి జహూర్ జైదీ, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మనోజ్ జోషీలను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. రేప్ కేసులో ప్రధాన నిందితుడైన నేపాల్ కార్మికుడు సూరజ్ సింగ్ కోట్‌ఖై పోలీస్ స్టేషన్ లాకప్‌లో జూలై 18న మృతి చెందాడు. మరో నిందితుడు రాజేందర్ సింగ్‌ను తీవ్రంగా కొట్టి హత్య చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. బాలికపై సామూహిక అత్యాచారం, హత్య కేసులో పోలీసులు ఆరుగురిని అదుపులోకి తీసుకోగా వారిలో రాజేందర్ సింగ్, సూరజ్ సింగ్ కూడా ఉన్నారు. జూలై 4న బాలికపై అత్యాచారం జరగగా 6న తీవ్ర గాయాలతో అడవిలో పడి ఉన్న బాలికను గుర్తించారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో సిమ్లా వ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తాయి. దీంతో కేసు విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించిన ప్రభుత్వం జైదీకి సారథ్య బాధ్యతలు అప్పగించింది. ఈ కేసును సిట్‌కు బదిలీ చేయడానికి ముందు జోషి విచారించారు. కాగా, కస్టడీలో ఉన్న నిందితుడు చనిపోవడంతో సీబీఐ జైదీ, జోషీ సహా ఎనిమిది మందిని పోలీసులను మంగళవారం అరెస్ట్ చేసింది.

'మా శరీరాలపై మీ పెత్తనం ఏమిటీ?'



న్యూఢిల్లీ : మారిటల్ రేప్, అంటే భార్య అనుమతి లేకుండా ఆమెపై భర్త లైంగిక దాడి జరపడం. దీనిని భారత్‌లో కూడా నేరంగా పరిగణించాలని పలు మహిళా సంఘాలు, జాతీయ, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నాయి. అయితే, దీన్ని నేరంగా పరిగణించాల్సిన అవసరం లేదని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మంగళవారం ఢిల్లీ హైకోర్టుకు తేల్చి చెప్పింది. భారత్‌కు ఉన్న విభిన్న సంస్కతి, సంప్రదాయాలను, సామాజిక దక్పథాన్ని, ముఖ్యంగా పెళ్లనే పవిత్ర బంధాన్ని సాకులుగా చూపించింది. అలాగే విద్యాపరంగా, ఆర్థికంగా మహిళలు వెనుకబడి పోవడం వల్ల మారిటల్ రేప్‌ను వారు ఎక్కువగా దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించింది. వరకట్నం కేసులను అరికట్టేందుకు తీసుకువచ్చిన భారతీయ శిక్షా స్మృతిలోని 498 ఏ సెక్షన్‌ను మహిళలు దుర్వినియోగం చేయడం లేదా? మరి ఆ సెక్షన్‌ను ఎత్తివేసేందుకు ప్రభుత్వం ఎందుకు ప్రయత్నించడం లేదు. నా శరీరంపై సర్వ హక్కులు నావే అనే నారీ నినాదం ప్రపంచవ్యాప్తంగా మారుమ్రోగుతున్న నేటి ఆధునిక యుగంలో మారిటల్ రేప్‌ను శిక్షార్హమైన నేరంగా పరిగణించడం తప్పా? మహిళలపై జరిపే హింసల్లో మారిటల్ రేప్‌ను కూడా చేరుస్తూ 1993లో ఐక్యరాజ్య సమితి ఎలిమినేషన్ ఆఫ్ వాయలెన్స్ అగనెస్ట్ విమెన్ డిక్లరేషన్ తీసుకొచ్చింది. ఆ తరువాత ఐరోపా మానవ హక్కుల సంఘం కూడా మారిటల్ రేప్‌ను హింసగా పరిగణించాలని ప్రపంచ దేశాలకు పిలుపు ఇచ్చింది. దీంతో పలు పాశ్చాత్య దేశాలు మారిటల్ రేప్‌ను నేరంగా పరిగణిస్తూ చట్టాలు తీసుకువచ్చాయి. భారత్‌లో కూడా దీన్ని నేరంగా పరిగణించాలని పలు మహిళా సంఘాలు డిమాండ్ చేస్తూ వచ్చాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో మారిటల్ రేప్‌ను నేరంగా పరిగణించాలని జస్టిస్ జెఎస్ వర్మ కమిటీ 2013 జనవరి నెలలో సిఫార్సు చేసింది. దీనిని అప్పటి యూపీఏ ప్రభుత్వం కూడా అంత సీరియస్‌గా తీసుకోలేదు. ఆ తరువాత కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక 2015 ఏప్రిల్ నెలలో ఈ అంశం పార్లమెంట్‌లో ప్రస్తావనకు వచ్చింది. అప్పుడు పెళ్లి ఒక పవిత్ర బంధంగా గుర్తిస్తున్న భారత్ వంటి సమాజంలో, బలమైన సామాజిక కట్టుబాట్లు, దారిద్ర్యం, నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్న మన దేశంలో మారిటల్ రేప్‌ను నేరంగా పరిగణించడం సాధ్యం కాదని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి హరిభాయ్ చౌధరి స్పష్టం చేశారు. కొన్ని మాటలు అటు, ఇటుగా ఇప్పుడు కేంద్రం ప్రభుత్వం కూడా అదే చెప్పింది. 2015 జూన్ నెలలో ఐఏఎన్ఎస్‌కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి మేనకా గాంధీ, చౌధరి అభిప్రాయంతో విభేదించారు. మగవాడి ఆధిపత్యానికి, అహంకారానికి, మహిళల అణచివేతకు మారిటల్ రేప్ ఓ చిహ్నంగా మారిందని, దానిని నేరంగా పరిగణించాల్సిందేనని ఆ ఇంటర్వ్యూలో మేనకా గాంధీ మాట్లాడారు. ఇప్పుడు మాట మార్చి ప్రభుత్వ వైఖరికి వంత పాడారు. మారిటల్ రేప్‌ను నేరంగా పరిగణించడం పాశ్చాత్య దేశాల్లో చెల్లుబాటు అవుతుంది గానీ, భారత్ వంటి దేశాల్లో కాదని అన్నారు.

ఎందుకు కాదు?

సాధారణ రేప్ కేసుల్లో వలెనే మారిటల్ రేప్‌లను పరిగణించి భర్తలను కఠినంగా శిక్షించాలని ఏ భార్య, ఏ మహిళా సంఘం కోరుకోవడం లేదు. సెక్స్ అనేది పరస్పర అంగీకారంతో కొనసాగాలి గానీ, ఇంటి పనులు, బయటి పనులతో అలసి సొలసి వచ్చే భార్యల శారీరక, మానసిక పరిస్థితులను పట్టించుకోకుండా తప్పతాగో లేదా మగవాడి హక్కనో దౌర్జన్యం చేయడాన్ని అడ్డుకునేందుకే నేరంగా పరిగణించాలని వారు కోరుతున్నారు. ముందుగా చిన్న శిక్షలతో మొదలు పెట్టి, పదే పదే నేరం చేసినట్లయితేనే కఠిన శిక్షలు వేయాలని కోరుతున్నారు. ముఖ్యంగా తమ శరీరాలపై మగవాడి పెత్తనం ఏమిటీ అని వారు ప్రశ్నిస్తున్నారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
31 ఆగస్టు 2017

సూర్య స్పోర్ట్స్

పాక్ క్రికెటర్‌పై ఐదేళ్ల నిషేధం

కరాచీ : స్పాట్ ఫిక్సింగ్ కేసులో పాకిస్థాన్ క్రికెటర్ షర్జీల్ ఖాన్‌పై వేటు పడింది. క్రికెట్ ఆడకుండా అతడిపై ఐదేళ్లు నిషేధం విధించారు. ఈ ఏడాది నిర్వహించిన పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్‌ఎల్)లో షర్జీల్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డాడని ఆ దేశ క్రికెట్ బోర్డు అవినీతి నిరోధక ట్రిబ్యునల్ ధ్రువీకరించి శిక్ష విధించింది. రెండున్నరేళ్ల చొప్పున రెండు దఫాలుగా అతడిపై నిషేధం కొనసాగుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 10 నుంచే నిషేధ కాలం మొదలైనట్టు ట్రిబ్యునల్ పేర్కొంది. ఫిక్సింగ్‌కు పాల్పడ్డ మరో క్రికెటర్ ఖలిద్ లతీఫ్‌పై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సంవత్సరం నిర్వహించిన పీఎస్‌ఎల్‌లో షర్జీల్ బుకీలను కలిశాడు. వారి సూచనల ప్రకారం రెండు బంతుల్ని డాట్ చేశాడు. విచారణలో నేరం ఒప్పుకున్నాడు. పాక్ క్రికెటర్లకు ఫిక్సింగ్ కొత్తేమీ కాదు. గతంలో సల్మాన్ భట్, మహ్మద్ ఆమిర్, మహ్మద్ ఆసిఫ్ వంటివారు ఫిక్సింగ్ చేశారు.



సింధూకు చీర, సారె

ప్రపంచ చాంపియన్‌షిప్‌లో రజతం సాధించిన తెలుగు తేజాన్ని ఘనంగా సన్మానించిన రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు



సింధూను శాలువాతో సన్మానించి సంప్రదాయ పద్ధతిలో చీరను అందజేస్తున్న తెలంగాణ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్,

హైదరాబాద్, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించి చరిత్ర సృష్టించిన భారత (తెలుగు తేజం) ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధూను తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఘనంగా సన్మానించాయి. కోచ్ గోపీచంద్‌తో కలిసి బుధవారం మధ్యాహ్నం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును కలిసిన సింధూకు ఆత్మీయ సన్మానం జరిగిది. సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రి కేటీఆర్ కూడా అక్కడే ఉండి సింధూ, గోపీచంద్‌లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగానే కేటీఆర్ సింధూకు ప్రత్యేకంగా చీరా సారే కానుకగా అందజేసి ప్రశంసించారు. ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌లో తృటిలో ఓటమిపాలైన సింధూ ఆఖరు వరకు పోరాట పటిమను కొనసాగించిందని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కొనియాడారు. భవిష్యత్తులో సింధూ మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, తద్వారా దేశానికి మంచి పేరు తీసుకురావడంతో పాటు యువతకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని వారు ఆకాంక్షించారు.

ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన పీవీ సింధు

అమరావతి : అనంతరం ఏపీ సీఎం చంద్రబాబునాయుడును మర్యాద పూర్వకంగా కలిసిన సంధూ, గోపీచంద్‌లను ఆయన అభినందించారు. భవిష్యత్తులో సింధు మరిన్ని పతకాలు సాధించి ఆంధ్రప్రదేశ్, భారతదేశ పేరుప్రఖ్యాతలు నిలపాలని ఆకాంక్షించారు. సింధూ పోటీపడే ప్రతీ పోటీకి కావల్సిన సదుపాయాలను సమకూర్చడంతో పాటు అన్ని విధాలా రాష్ట్ర ప్రభుత్వం సహకాకం పంపూర్ణంగా ఉంటాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. క్రమశిక్షణ కలిగిన క్రీడాకారిణి అయిన సింధు డిప్యూటీ కలెక్టర్ బాధ్యతలను సైతం సమర్థవంతంగా నిర్వహించగలిగే సత్తా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. అమరావతి బాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు ఎంతవరకు వచ్చిందో కోచ్ గోపీచంద్‌ను అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. ఏడాదిలోగా అకాడమీ ఏర్పాటు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.



ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన ప్రపంచ చాంపియన్ రన్నరప్ సింధూ, కోచ్ గోపీచంద్

జిమ్నాస్టిక్ మేఘనకు ప్రభుత్వ సహాయం

తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ హామీ



హైదరాబాద్, సూర్య ప్రధాన ప్రతినిధి : జిమ్నాస్టిక్స్ జాతీయ ఛాంపియన్ అయిన మేఘన రెడ్డి ఈరోజు మంత్రి కేటీ రామారావును కలిశారు. జాతీయ క్రీడల్లో మేఘనా రెడ్డి రిథమిక్ జిమ్నాస్టిక్స్లో బంగారు పతకం సాధించారు. తన తదుపరి లక్ష్యం కామన్వెల్త్ గేమ్స్లొ భారతదేశం తరపున బంగారు పతకం సాధించడమేనని ఆమె ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఇందుకోసం తాను దేశవిదేశాల్లో ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలకు హజరవుతున్నారని తెలిపారు. తాను పాల్గొంటున్న జిమ్నాస్టిక్స్ లో శిక్షణ చాలా ఖరీదుతో కూడుకున్నవి అంశమని ఈ మేరకు ప్రభుత్వం తరపున కొంత ఆర్థిక సాయం అందిస్తే కచ్చితంగా తన భవిష్యత్తుకు లాభం చేకూరుతుందని మంత్రికి తెలిపారు. మేఘన రెడ్డి తదుపరి శిక్షణ కోసం ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి కెటి రామారావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మేఘనా రెడ్డి కి ఒక జ్ఞాపికను అందజేశారు. మేఘన రెడ్డి తర్ఫీదు కోసం ఆమె తల్లిదండ్రులు చేస్తున్న కృషిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

ఒక్క సీరీస్‌కు ముగ్గురు కెప్టెన్లు

- సొంతగడ్డపై శ్రీలంక దీనస్థితి
- భారత్‌ను నిలువరించేందుకు నానా తంటాలు
- నేడు జరగనున్న నాల్గో వన్డేకు కెప్టెన్‌గా మలింగా

కొలంబో : సొంతగడ్డపై భారత్ తో వన్డే సీరీస్ ఆడుతున్న శ్రీలంక పరిస్థితి దీనంగా వారింది. ఒక్కరికి గాయం, మరొకరిపై నిషేదం కారణంగా ఇప్పటికే ఇద్దరు కెప్టెన్లను దూరం చేసుకున్న శ్రీలంక ఇప్పుడు మరో మ్యాచ్ కోసం మలింగాను కెప్టెన్‌గా ఎంపిక చేసుకొని బరిలోకి దిగనుంది. ఇప్పటికే దిగ్గజ ఆటగాళ్లు సంగక్కర, జయవర్ధనే, సనత్ జయసూర్య, మురళీధరన్‌ల రిటైర్మెంట్ తర్వాత శ్రీలంక జట్టు పరిస్థితి దారుణంగా ఉంది. ఓ వైపు వరుస ఓటములకు తోడు మరోవైపు ఆటగాళ్లకు గాయాలు.. ఈ రెండింటితో లంక జట్టు ప్రతి సీరీస్ లోనూ ఓటములను చవిచూడాల్సి వస్తోంది. భారత్‌తో 3–0తో టెస్టు సీరీస్‌ను చేజార్చుకున్న శ్రీలంక, ఐదే మ్యాచ్‌ల వన్డే సీరీస్‌లో మరో రెండు వన్డేలు మిగిలి ఉండగానే 3–0తో వన్డే సీరీస్‌నూ భారత్‌కు సమర్పించుకుంది. సీరీస్‌లో భాగంగా నేడు నాల్గో వన్డే జరుగనుంది. అయితే ఈ మ్యాచ్‌కి బౌలర్ లసిత్ మలింగా శ్రీలంక జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇదివరకే వన్డే సీరీస్‌లో జరిగిన మూడు వన్డేలకు ఇద్దరు కెప్టెన్సీ బాధ్యతలను నిర్వహించగా... నాలుగో వన్డేకు మలింగా సారథిగా ఉంటాడు. రెండో వన్డేలో స్లో ఓవర్ రేట్ కారణంగా ఉపుల్ తరంగపై ఐసీసీ రెండు మ్యాచ్‌ల నిషేధం విధించగా... మూడో వన్డేకి కెప్టెన్‌గా వ్యవహరించిన కపుగెదెర గాయంతో సీరీస్ నుంచి తప్పుకున్నాడు. దీంతో నాలుగో వన్డేకు కొత్త కెప్టెన్ వచ్చాడు. 202 వన్డేలాడిన మలింగా 196 ఇన్నింగ్స్‌ల్లో 299 వికెట్లు తీశాడు. తాను కెప్టెన్‌గా వ్యవహరించే గురువారం నాటి వన్డేలో ఒక్క వికెట్ తీస్తే వన్డేల్లో 300 వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో మలింగ చేరతాడు. వరుస పరాజయాలతో ఉన్న శ్రీలంక తదుపరి రెండు వన్డేల్లోనైనా గెలిచి పరువు దక్కించుకోవాలని భావిస్తోంది. ఆ రెండు వన్డేలు నెగ్గితేనే లంక జట్టు 2019 ప్రపంచకప్‌నకు నేరుగా అర్హత సాధిస్తోంది. లేనిపక్షంలో క్వాలిఫైయింగ్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. సెప్టెంబరు 30 నాటికి ఐసీసీ ప్రకటించే ర్యాంకింగ్స్‌లో టాప్–8 జట్లే వరల్డ్ కప్‌నకు నేరుగా అర్హత సాధిస్తాయి. దీంతో వెస్టిండీస్–లంక జట్లు నేరుగా క్వాలిఫై కావడానికి యత్నిస్తున్నాయి.



మా రాష్ట్రంలో కర్ఫ్యూ ఉంది...

అందుకే అమ్మా, నాన్న రాలేరు

- ఇలాంటివి ఎన్నో మధుర స్మృతులను కోల్పోయా
- ఆటనే ప్రాణంగా భావించి ఆడుతున్నా...
- అర్జున అవార్డు అందుకున్న క్రమంలో మీడియాతో హర్మన్ ప్రీత్ కౌర్ వ్యాఖ్య



న్యూఢిల్లీ : మహిళల వన్డే ప్రపంచకప్‌కి ముందు ఆమె పేరు ఎవ్వరికీ తెలియలేదు. టోర్నీలో భాగంగా డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్లో విజయం తర్వాత ఆ క్రీడాకారిణి ఎందరికో రోల్‌మోడల్‌గా మారిపోయింది. ఇంతకీ అమె ఎవరో గుర్తుకొచ్చిందా... హర్మన్‌ప్రీత్ కౌర్. ఫైనల్ చేరాలంటే ఆస్ట్రేలియాతో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో 171 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది. ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను సంపాదించుకుంది.

క్రికెట్‌లో ఆమె సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం తాజాగా హర్మన్‌కి అర్జున అవార్డు ప్రకటించింది. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశ ప్రథమ పౌరుడు రామ్‌నాథ్ కోవింద్ చేతులమీదుగా హర్మన్‌ప్రీత్ అర్జున అవార్డు అందుకుంది. కుటుంబసభ్యులతో సహా ఈ కార్యక్రమానికి హాజరవ్వాలనుకున్న హర్మన్‌కు తీవ్ర అసంతృప్తి మిగిలింది. ఎందుకంటే పంజాబ్‌లో ప్రస్తుతం కర్ఫ్యూ కొనసాగుతోంది. ఇద్దరు మహిళలపై అత్యాచారం కేసులో డేరా అధినేత గుర్మీత్ సింగ్‌కి సీబీఐ కోర్టు 20ఏళ్ల జైలు శిక్ష విధించిన సంగతి తెలిసిందే. పంజాబ్, హరియాణా రాష్ట్రాల్లో గుర్మీత్‌కి పెద్ద సంఖ్యలో అభిమానులు ఉన్నారు. దీంతో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని ఈ రెండు రాష్ట్రాల్లో అధికారులు కర్ఫ్యూ విధించారు. ఈ నేపథ్యంలోనే హర్మన్ తల్లిదండ్రులు అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరుకాలేకపోయారు. “మా రాష్ట్రంలోని మెగాలో కర్ఫ్యూ విధించారు. అందుకే మా అమ్మా, నాన్నలు ఈ కార్యక్రమానికి రాలేకపోయారు. ఇలాంటి సమయంలో వారిని రమ్మని కోరి కష్టపెట్టదలచుకోలేదు. నేను అవార్డు అందుకునే క్షణాలను స్వయంగా వీక్షించాలని వారు ఎంతో ఆత్రుతతో ఉన్నారు. ఈ కార్యక్రమానికి నేను ప్రత్యేక దుస్తులు కుట్టించుకున్నాను. వారు రాకపోవడంతో అవి నాకు అందలేదు. అని అర్జున అవార్డు స్వీకరించిన అనంతరం హర్మన్ మీడియాకి తెలిపింది. ఈ ఒక్క సందర్భంలోనే కాదు... ఇలాంటి ఎన్నో మధుర స్మృతులను తాను ఇప్పటికే కోల్పోయానని, ఎన్ని కష్టాలు ఎదురయినా... ఆటకు మాత్రం ఎలాంటి అంతరాయం కలుగకుండా కొనసాగిస్తున్నానని కౌర్ పేర్కొన్నది. అయితే తాను సాధించిన ఈ అర్జున అవార్డు అందుకోవడాన్ని టీవీలో వీక్షించామని... ఆ క్షణాలను చూస్తుంటే... ఎంతో సంతోషంగా ఉందని ఆమె తల్లి సత్వీందర్ కౌర్ తెలిపారు.

ఎప్పుడూ జీన్సులు ధరించి కనిపించే హర్మన్... అర్జున అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో చీరలో తళుక్కుమన్నది. ఈ కార్యక్రమానికి అవార్డు గ్రహీతలు మెరూన్ రంగు చీర ధరించడం ఆనవాయితీ. చీర కట్టుకోవడంలో ఇబ్బంది ఎదుర్కొన్న హర్మన్‌కు సహచర క్రీడాకారిణి ప్రశాంతి సింగ్ (ఫుట్‌బాల్ క్రీడాకారిణి) తల్లి సాయం చేసింది.



యూ ముంబ విజయం

ముంబై : ప్రొ కబడ్డీ ఐదో సీజన్‌లో భాగంగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో యూ ముంబ ఘన విజయం సాధించింది. హోరా హోరీగా జరిగిన పోరులో హరియాణా స్టీలర్స్‌ను 38–32 తేడాతో ఓడించింది. ప్రథమార్ధంలో ఐదు పాయింట్లతో వెనకబడ్డ స్టీలర్స్ రెండో అర్ధభాగంలో ముంబైకి గట్టి పోటీనిచ్చింది. ఐతే చివర్లో ముంబయి తెలివిగా ఆడి ఆధిక్యం సంపాదించింది. ముంబయి సారథి అనూప్ కుమార్ 8, హరియాణా రైడర్ వికాస్ 9 రైడ్ పాయింట్లు సాధించారు.

వర్షాల కారణంగా ఆటగాళ్ల కష్టాలు

ముంబైని ముంచెత్తుతున్న భారీ వరదలతో నగరంలోని ప్రధాన రహదారులు జలమయం అయ్యాయి. ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్తంభించుకుపోయింది. ప్రొ కబడ్డీ–5వ సీజన్ మ్యాచ్‌లు ప్రస్తుతం ముంబైలో జరుగుతున్న నేపథ్యంలో... మంగళవారం జరుగాల్సిన పోటీలను రద్దు చేసిన విషయం తెలిసిందే... అయితే... ఆ రోజు సాయంత్రం హోటల్ నుంచి ప్రత్యేక బస్సుల్లో స్టేడియానికి బయలుదేరిన ఆటగాళ్లు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు. సకాలంలో ఆటగాళ్లు స్టేడియానికి చేరుకోలేకపోవడంతో బెంగళూరు బుల్స్–యూపీ యోధా, యూ ముంబా–గుజరాత్ ఫార్చ్యూన్ జెయింట్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్‌లను నిర్వాహకులు నిలిపివేసి బుధవారం నాడు నిర్వహించారు. దీంతో మంగళవారం నాడు మ్యాచ్‌ల రద్దు విషయాన్ని తెలుసుకొని తిరిగి హోటల్‌కు చేరుకునే క్రమంలోనూ ఆటగాళ్లకు ట్రాఫిక్ కష్టాలు తప్పలేవు. దాదాపు రాత్రి అంతా బస్సులోనే గడిపిన బెంగళూరు బుల్స్ ఆటగాళ్లు బుధవారం ఉదయం 2 గంటలకు తాము బస చేసిన హోటల్‌కి చేరుకున్నారట. ఈ సంఘటనకు సంబందించిన ఫొటోలను బెంగళూరు బుల్స్ జట్టు నిర్వాహకులు ట్విటర్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. “వరద నీటితో నిండిపోయిన వీధుల్లో సుమారు మూడు గంటల పాటు నడుచుకుంటూ రెండింటికి హోటల్‌కు చేరుకున్నాం. అప్పుడే డిన్నర్ చేశాం” అని పేర్కొన్నారు. ఎంతసేపటికీ ట్రాఫిక్ నుంచి బయటపడకపోవడంతో ఆటగాళ్లు వరద నీటిలోనే నడుచుకుంటూ హోటల్‌కి చేరుకున్నారని మేనేజ్‌మెంట్ సిబ్బంది తెలిపారు. బెంగళూరు బుల్స్ తన తదుపరి మ్యాచ్‌లో యూ ముంబాను సెప్టెంబరు 6న ఢీకొననుంది. కోల్‌కతా వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఆగస్టు 31తో ఈ సీజన్‌లో ముంబయిలో నిర్వహించే మ్యాచ్‌లు ముగియనున్నాయి.

దూసుకుపోతున్న స్టార్స్

ప్రొ కబడ్డీ సీజన్–5లో ఇప్పటి వరకు 50 మ్యాచ్‌లు ముగిశాయి. మ్యాచ్‌లన్నీ హోరాహోరీగా సాగుతున్నాయి. స్టార్ రైడర్లతో పాటు డిఫెండర్లు తమ సత్తా చూపిస్తున్నారు. ప్రత్యర్థి రైడర్లను పట్టేస్తూ పాయింట్లు తెస్తున్నారు. టాప్‌లో నిలిచిన డిఫెండర్లు ఎవరంటే..

★ సురేందర్ నాడా (హరియాణా స్టీలర్స్) – 33
★ అబోజర్ మిఘాని (గుజరాత్ ఫార్చ్యూన్ జెయింట్స్) – 30
★ విశాల్ భరద్వాజ్ (తెలుగు టైటాన్స్) – 29
★ అమిత్ హుడా (తమిళ్ తలైవాస్) – 27
★ ఫజల్ అత్రాచలీ (గుజరాత్ ఫార్చ్యూన్ జెయింట్స్) – 26
★ జీవ కుమార్ (యూపీ యోధా) – 25
★ రణ్ సింగ్ (బెంగాల్ వారియర్స్)– 24
★ సుర్జీత్ సింగ్ (బెంగాల్ వారియర్స్)– 24
★ సురిందర్ సింగ్ (యూ ముంబా) – 24
★ మహేందర్ సింగ్ (బెంగళూరు బుల్స్)– 22



కంగారూలకు బంగ్లా షాక్

- ఒకరోజు ముందే ఆస్ట్రేలియాకు బ్రేక్
- టెస్టు క్రికెట్‌లో సంచలన విజయం
- సొంతగడ్డపై జరుగుతున్న టెస్టు సీరీస్

ఢాకా : టెస్టు క్రికెట్‌లో పసికూనగా పిలువబడుతున్న బంగ్లా ఉన్నట్టుండి... సంచలనం నమోదు చేసింది. అది కూడా ఆషామాషీ జట్టుపై కాదు ప్రత్యర్థులు ఎంతటివారైనా... బెంబేలెత్తించే కంగారూలపై ఏకంగా మరోరోజు ఆట ముగిసి ఉండగానే... విజయం సొంతం చేసుకొని చరిత్రలో ఓ మధుర ఘట్టాన్ని తన ఖాతాలో వేసుకుంది. మరో ఆసక్తికర అంశమేమిటంటే... టెస్టుల్లో బంగ్లాదేశ్‌కి ఇదే తొలి విజయం కావడం. మూడు మ్యాచ్‌ల టెస్టు సీరీస్‌లో భాగంగా బంగ్లాదేశ్–ఆస్ట్రేలియా జట్ల మధ్య తొలి టెస్టు ఈ నెల 27న ప్రారంభమైంది. అయితే టాస్ గెలిచిన బంగ్లాదేశ్ బ్యాటింగ్ ఎంచుకుంది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 260 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన ఆసీస్ జట్టు షకీబ్ ఆల్ హాసన్ ధాటికి 217 పరుగులకే కుప్పకూలిం ది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్‌కి 43 పరుగు ల ఆధిక్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాను నాథన్ లియాన్ తన బౌలింగ్‌తో కట్టడి చేశాడు. అతని ధాటికి బంగ్లాదేశ్ 221 పరుగులు మాత్రమే చేయగలిగింది. 265 పరుగుల విజయ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ 244 పరుగులకే చేతులెత్తేసింది. దీంతో బంగ్లాదేశ్.. ఆస్ట్రేలియాపై 20 పరుగుల తేడాతో అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుంది.

షకీబ్ ఆల్‌రౌండ్ ప్రదర్శన

బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ షకీబ్ ఆల్ హాసన్ బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుతంగా రాణించాడు. ఈ టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లు తీసిన హాసన్ తొలి ఇన్నింగ్స్‌లో 84 పరుగులు చేశాడు. ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరిచిన హాసన్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. హసన్ తన టెస్టు కెరీర్‌లో ఒకే మ్యాచ్‌లో 10 వికెట్లు తీయడం ఇది రెండోసారి.

★ ఆసీతో 2003 నుంచి ఆడిన 4 టెస్టుల్లో బంగ్లాదేశ్‌కు ఇదే తొలి విజయం.
★ 2004–05మధ్య జింబాబ్వేతో టెస్టు సీరీస్‌లో బంగ్లాదేశ్ తొలి విజయాన్ని నమోదు చేసుకుంది.
★ ఇప్పటి వరకు 101 టెస్టులాడిన బంగ్లా టెస్టుకు ఇది పదో విజయం.
★ 2017లో ఇప్పటి వరకు 6 టెస్టులాడిన బంగ్లా రెండు మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. **PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044.**